అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :04 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ శనివారం- 06 - సెప్టెంబర్- 2025

## రాష్ట్రపతికి జిన్‌పింగ్ లేఖపై ఎంఈఏ స్పందనిదే..




- అమెరికాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో ఇండియాతో సంబంధాల పునరుద్ధరణకు ఆసక్తి కనబరుస్తూ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ గత మార్చిలో
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రహస్య లేఖ రాసినట్లు 'బ్లూమ్‌బెర్గ్' ఒక కథనం ప్రచురించింది.

# తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి

- ప్రతిగ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే
- విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాలి
- మాదాపూర్ శిల్పకళావేదికలో గురుపూజోత్సవం కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి




హైదరాబాద్: తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలిపారు. హైదరాబాద్?లోని మాదాపూర్ శిల్పకళావేదికలో గురుపూజోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారని, ప్రతిగ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులేనని చెప్పారు. ఆనాడు జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారని, తెలంగామ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు తమ సమస్యలు ఏ విధంగా పరిష్కరించుకున్నారో ఆలోచించుకోవాలని ప్రశ్నించారు? ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నామని, ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లకంటే నాణ్యమైన విద్య అందిస్తామని ప్రతిజ్ఞ చేద్దామని సీఎం రేవంత్? రెడ్డి చెప్పారు. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి

## ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు




హైదరాబాద్ : ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు అనే విషయం.. అదే రాజ్యాంగంపై ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డికి తెలియదా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. అబద్ధపు హామీలు, గారడీ గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన పాపానికి తమ చెప్పుతో తామే కొట్టుకునే దుస్థితి వచ్చిందని ఎల్లారెడ్డిపేట మండలకేంద్రానికి చెందిన రైతు లక్ష్మణ్ యాదవ్ తన గోసను వెల్లగక్కితే అక్రమ కేసుల పేరిట వేధిస్తారా..? అని ప్రశ్నించారు. యూరియా దొరకక కళ్లముందే పంట ఎండిపోవడంతో ఆక్రోశంలో మాట్లాడిన రైతుపై కక్షగట్టి అర్ధరాత్రి నుంచి పోలీసులను అతని ఇంటిపైకి పంపించి రైతు లక్ష్మణ్‌ను అతని కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తారా..? దేశానికే అన్నం పెట్టే రైతుపై ఈ రకంగా అక్రమంగా కేసు బనాయించడం దుర్మార్గమైన చర్యే కాదు.. సీఎం దిగజారుడుతనానికి కూడా నిదర్శనం. మిగతా..2లో

# భారత్, రష్యాలను చైనాకు కోల్పోయాం

### ట్రూత్ సోషల్ లో ట్రంప్ ఆసక్తికర పోస్ట్
### ఇండియా, రష్యా, చైనాలు సుదీర్ఘకాలం వర్ధిల్లాలని వ్యంగ్యం
### మూడు దేశాల అధినేతల ఫొటోను షేర్ చేసిన ట్రంప్



ఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్, రష్యాలను అమెరికా పూర్తిగా కోల్పోయిందని, ఆ దేశాలు ఇప్పుడు 'చీకటి చైనా'కు దగ్గరయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు. "మనం భారత్, రష్యాలను చీకటి చైనాకు కోల్పోయినట్టు కనిపిస్తోంది. ఆ మూడు దేశాలు కలిసికట్టుగా సుదీర్ఘకాలం వర్ధిల్లాలని కోరుకుంటున్నా" అంటూ ట్రంప్ తన పోస్ట్‌లో వ్యంగ్యంగా రాసుకొచ్చారు. ఈ వారం ప్రారంభంలో చైనాలోని టియాంజిన్‌లో మిగతా..2లో

# భారత్, రష్యాకు దూరమయ్యాం

### పుతిన్, జిన్‌పింగ్, మోదీ ఫొటోను పోస్టు చేసిన ట్రంప్



ఢిల్లీ : భారత్, రష్యాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. దిల్లీకి దూరమయ్యామంటూ తన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. భారత్‌తోపాటు రష్యాకు కూడా దూరమైనట్లు తెలిపారు. ఆ దేశాలు చీకటి చైనా చేతిలో పడ్డట్లు కనిపిస్తోందని తెలిపారు. ఈ మేరకు పుతిన్, జిన్‌పింగ్, మోదీ ఫొటోను పోస్టు చేశారు.

సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నా!

షాంఘై సహకార సంస్థ సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌లు కలిసి ఉన్న ఫొటోను షేర్ చేసిన ట్రంప్, వ్యంగ్యంగా పోస్ట్ పెట్టారు. మిగతా..2లో

## కుటుంబ వివాదానికి కార్పొరేట్ ముసుగు అనవసరంగా వివాదంలోకి లాగుతున్నారు'



- మాజీ సీఎం జగన్, భారతిరెడ్డిలపై చెన్నై ఎన్‌సీఎల్ఏటీకి నివేదించిన సరస్వతి పవర్ లిమిటెడ్
- హైదరాబాద్ ట్రైబ్యునల్ తీర్పును నిలిపివేయాలని అప్పీలు

అమరావతి : వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబంలోని వివాదాలకు మాజీ సీఎం జగన్, భారతిరెడ్డిలు కార్పొరేట్ ముసుగు వేస్తున్నారని చెన్నై జాతీయ కంపెనీ లా అప్పీలేట్ ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్ఏటీ)కి సరస్వతి పవర్ లిమిటెడ్ నివేదించింది. జగన్, భారతిరెడ్డి, క్లాసిక్ రియాల్టీల వాటాలను వైఎస్ విజయమ్మ, చాగరి జనార్దన్‌రెడ్డిల పేరుతో బదలాయింపు చట్టబద్ధంగా జరిగినా, వారి కుటుంబ వివాదాల్లోకి కంపెనీని లాగుతున్నారని, దీనివల్ల కంపెనీకి నష్టం వాటిల్లుతుందని పేర్కొంది. మిగతా..2లో

## పెట్టుబడుల సాధనకు
# సహకారమివ్వండి
### ప్రధాని మోదీని కోరిన మంత్రి లోకేశ్

- ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన మంత్రి నారా లోకేశ్
- రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని విజ్ఞప్తి
- రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.




ఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీతో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. కేంద్ర సాయం, పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్ర పథకాల అమలు, తాజా రాజకీయ పరిస్థితులపై ప్రధానితో లోకేశ్ చర్చించారు. సుమారు 45 నిమిషాల పాటు ఈ భేటీ సాగింది. ఈ క్రమంలో రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం అందించాలని ప్రధానిని కోరారు. రాష్ట్రంలో సెమీ కండక్టర్ యూనిట్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## 2309 విలేజ్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం ఆమోదం..
### గ్రామీణ ఆరోగ్యానికి పెద్దపీట


- ప్రతి హెల్త్ క్లినిక్ కు రూ. 55 లక్షలు ఖర్చు
- భవన నిర్మాణానికి రూ. 42 లక్షల కేటాయింపు
- ప్రహరీ గోడ, నీటి సరఫరా, విద్యుత్ తదితరాలకు రూ. 13 లక్షలు




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ వైద్య సేవలను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2,309 విలేజ్ హెల్త్ క్లినిక్‌ల (ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు) నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఈ మేరకు, జాతీయ ఆరోగ్య మిషన్ కింద రూ.217.10 కోట్ల నిధులను విడుదల చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. వీటికి అదనంగా, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకం కింద మరో 696 కొత్త భవనాల నిర్మాణానికి కూడా అనుమతి లభించింది. మిగతా..2లో

## దేశవ్యాప్తంగా ఒకే జీఎస్టీ రేటు
# ఇప్పట్లో అసాధ్యం

- స్పష్టం చేసిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- అభివృద్ధిలో అసమానతలే ప్రధాన కారణమని వెల్లడి
- బెంజ్ కారు, హవాయి చెప్పులపై ఒకే పన్ను అన్యాయమన్న మంత్రి
- పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తెచ్చే ఆలోచన లేదని స్పష్టం



ఢిల్లీ : దేశవ్యాప్తంగా 'ఒకే దేశం-ఒకే పన్ను' విధానాన్ని అమలు చేయడం ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యం కాదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. విలాసవంతమైన బెంజ్ కారుపై, సామాన్యుడు వాడే హవాయి చెప్పులపై ఒకే రకమైన పన్ను విధించడం ఎంతమాత్రం సమంజసం కాదని ఆమె తేల్చి చెప్పారు. మిగతా..2లో

## దర్భంగ' దంగల్- మోదీ ఎమోషనల్ వ్యాఖ్యలతో
# బిహార్ రాజకీయం కొత్త మలుపు

- మహిళా ఓటర్లు ఏం చేయబోతున్నారు?
- దర్భంగ ఘటనపై ప్రధాని మోదీ ఎమోషనల్ వ్యాఖ్యలు
- మహిళా ఓటర్లు లక్ష్యంగా ఎన్‌డీఏ కూటమి ప్రచార కార్యాచరణ




ఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బిహార్ రాజకీయాలు కొత్త మలుపు తీసుకున్నాయి. మొన్నటి వరకు ఓటర్ల జాబితా సమగ్ర సవరణ పై విపక్షాలు చేసిన ఆరోపణల గురించి వాడివేడి చర్చ జరగగా, ఇప్పుడు మహిళా లోకం ఆత్మగౌరవ అంశం తెరపైకి వచ్చింది. తన మాతృమూర్తిపై బిహార్‌లోని దర్భంగలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన అసభ్య వ్యాఖ్యలపై ఇటీవలే ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉద్వేగంతో స్పందించారు. మహిళల ఉనికికి సంబంధించిన ఈ అంశంపై కాంగ్రెస్, ఆర్‌జేడీ పార్టీలను నిలదీయాలని మహిళా ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈనేపథ్యంలో బిహార్ ఎన్నికల్లో ఏం జరగబోతోంది ? మహిళా ఓటర్లు ఎటువంటి తీర్పు ఇవ్వబోతున్నారు ? ఈ అంశం బీజేపీ సారథ్యంలోని ఎన్‌డీఏ కూటమికి కలిసొస్తుందా ? గత అనుభవాలు ఏం చెబుతున్నాయి ? ఈ కథనంలో చూద్దాం.

### ప్రధాని మోదీ ఎమోషనల్ వ్యాఖ్యల ఎఫెక్ట్

ఆగస్టు 27న జరిగిన దర్భంగ ఘటనపై సెప్టెంబరు 2న (మంగళవారం) ప్రధాని మోదీ ఎమోషనల్ అయ్యారు. దీన్ని బిహార్ ఎన్నికల సంగ్రామంలో కీలక ఘట్టంగా రాజకీయ పరిశీలకులు అభివర్ణిస్తున్నారు. ఉద్వేగంతో మోదీ చేసిన వ్యాఖ్యల ప్రభావం బిహార్‌లోని

మొదటి పేజి తరువాయి

## 2309 విలేజ్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం ఆమోదం.. గ్రామీణ ఆరోగ్యానికి పెద్దపీట

ప్రతి హెల్త్ క్లినిక్ యూనిట్ నిర్మాణానికి మొత్తం రూ.55 లక్షలు ఖర్చు చేయనున్నారు. ఇందులో భవన నిర్మాణం కోసం రూ.42 లక్షలు కేటాయించగా, ప్రహరీ గోడ, నీటి సరఫరా, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కోసం మరో రూ.13 లక్షలు వినియోగించనున్నారు. గ్రామీణ, ఏజెన్సీ, గిరిజన ప్రాంతాల్లో నివసించే నిరుపేద ప్రజలకు మెరుగైన, సులభతరమైన వైద్య సేవలను అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ క్లినిక్‌ల ద్వారా ప్రజలకు ఆరోగ్య సమస్యలు రాకుండా నివారించవచ్చని, అదే సమయంలో ఆరోగ్య సంబంధిత అంశాలపై ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలు కలుగుతుందని వారు భావిస్తున్నారు.

## పెట్టుబడుల సాధనకు సహకారమివ్వండి

అలానే రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక రకాల సంస్కరణలు అమలు చేస్తున్నామని, ఉన్నత విద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు తగిన సహకారం అందించాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15 నెలలుగా కేంద్రం సహకారంతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నామని తెలిపారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను మోదీకి లోకేశ్ వివరించారు. దీనికి ప్రధాని స్పందిస్తూ రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. అలానే యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఈ సందర్భంగా మోదీకి లోకేశ్ బహూకరించారు. మే 17న తన సతీమణి నారా బ్రాహ్మణి, కుమారుడు దేవాంశ్‌లతో మోదీని కలిసిన లోకేశ్ 4 నెలల వ్యవధిలో మళ్లీ ప్రధానిని కలవడం విశేషం. మంత్రి లోకేశ్? ఒకరోజు దిల్లీ పర్యటన ముగించుకుని అమరావతి బయల్దేరారు. ఆ పార్టీకి బుద్ధి చెప్పాలి: టీచర్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న వైఎస్సార్సీపీ చర్యల్ని మంత్రి నారా లోకేశ్ ఖండించారు. ఫేక్ హ్యాండిల్స్ ద్వారా అబద్ధాలను ప్రచారం చేస్తున్న ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు. వైఎస్సార్సీపీ తన ఫేక్ హ్యాండిల్‌లో ఒక ఫొటోను షేర్ చేసిందని పేర్కొన్నారు. వేరే రాష్ట్రంలో ఆ ఘటన జరిగితే ఏపీలో పని చేస్తున్న టీచర్లు మద్యం తాగి బెంచీల కింద పడుకుంటున్నారన్న రీతిలో అతి జుగుప్సాకరంగా అందులో వ్యాఖ్యానం ఉందని ఇది చాలా బాధాకరమని మంత్రి లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడో వేరే రాష్ట్రంలో వచ్చిన ఫొటోను ఏపీలో జరిగినట్లు చెప్పడం క్షమించరాని నేరమని గురువుల పట్ల కూడా నీతిబాహ్యమైన చర్యలతో వైఎస్సార్సీపీ మరింత దిగజారిందని అన్నారు. ఇలాంటి నేరాలను ఇప్పటికే వాళ్లు చాలా చేశారని ఇంక ఆ పార్టీ చర్యల్ని అర్థం చేసుకుని తగిన రీతిలో స్పందించాల్సిందిగా టీచర్లను కోరుతున్నానని మంత్రి లోకేశ్ అన్నారు.

## దేశవ్యాప్తంగా ఒకే జీఎస్టీ రేటు ఇప్పట్లో అసాధ్యం

దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ఆర్థిక అభివృద్ధిలో తీవ్ర అసమానతలు ఉన్నాయని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను రేటును అమలు చేయడం ఆచరణ సాధ్యం కాదని ఆమె పేర్కొన్నారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీని ప్రవేశపెట్టిన దివంగత నేత అరుణ్ జైట్లీతో తనకు జరిగిన సంభాషణను ఈ సందర్భంగా ఆమె గుర్తుచేసుకున్నారు. "బెంజ్ కారును, హవాయి చెప్పులను ఒకే గాటన కట్టి ఒకే పన్ను విధించగలమా? అని జైట్లీ గారు అనేవారు. బెంజ్ కారు కొనే వ్యక్తి ఎక్కువ పన్ను చెల్లించగలడు. కానీ, హవాయి చెప్పులు కొనే సామాన్యుడు అంత భారం మోయలేడు. అందుకే ప్రస్తుతానికి దేశంలో ఒకే జీఎస్టీ రేటు లేదు. అలా చేయడం అన్యాయం అవుతుంది" అని నిర్మల వివరించారు. దేశంలోని అన్ని ప్రాంతాలు సమానంగా ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడు మాత్రమే ఒకే పన్ను విధానం గురించి ఆలోచించగలమని ఆమె తెలిపారు. ప్రభుత్వం తగ్గించిన పన్నుల ప్రయోజనాలు పూర్తిగా వినియోగదారులకు చేరేలా కఠినమైన పర్యవేక్షణ ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. ఇదే సమయంలో, పరిశ్రమ వర్గాల నుంచి డిమాండ్లు వస్తున్నప్పటికీ పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకువచ్చే ఆలోచన ప్రస్తుతానికి లేదని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అలాగే, రియల్ ఎస్టేట్ డెవలపర్లకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) పునరుద్ధరించే ప్రణాళికలు కూడా లేవని ఆమె తేల్చి చెప్పారు.

## భారత్, రష్యాలను చైనాకు కోల్పోయాం

జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) సదస్సు నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆతిథ్యం ఇచ్చారు. ఈ ముగ్గురు నేతలు ఇంధనం, భద్రత వంటి పలు కీలక రంగాల్లో సహకారంపై చర్చించారు. ఉక్రెయిన్ యుద్ధం, అంతర్జాతీయ వాణిజ్యం వంటి అంశాల్లో ఈ మూడు దేశాలు అమెరికాతో విభేదిస్తున్న విషయం తెలిసిందే. ఢిల్లీ, మాస్కో, బీజింగ్‌ల మధ్య బలపడుతున్న బంధాన్ని ట్రంప్ ఇంత బహిరంగంగా అంగీకరించడం ఇదే తొలిసారి. దశాబ్దాలుగా చైనా ప్రభావాన్ని అడ్డుకోవడానికి భారత్‌ను ఒక వ్యూహాత్మక భాగస్వామిగా అమెరికా చూస్తోంది. రిపబ్లికన్లు, డెమొక్రాట్లు అనే తేడా లేకుండా అన్ని అమెరికా ప్రభుత్వాలు న్యూఢిల్లీతో సంబంధాలను బలోపేతం చేసుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చాయి. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడు అయిన తర్వాత ఆయన నిర్ణయాలతో పరిస్థితి సమూలంగా మారిపోయింది. సుంకాల మీద సుంకాలు విధిస్తుండడంతో ఇరుదేశాల మధ్య ఎడం పెరిగిపోయింది.

## రాష్ట్రపతికి జిన్‌పింగ్ లేఖపై ఎంఈఏ స్పందనిదే..

న్యూఢిల్లీ: న్యూఢిల్లీతో సంబంధాల పునరుద్ధరణ కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ రహస్య లేఖ పంపినట్టు మీడియాలో వచ్చిన ఒక కథనాన్ని కేంద్రం కొట్టివేసింది. వార్తను ప్రచురించే ముందు బాధ్యతతో వ్యవహరించాలని మీడియాను కోరింది. 'మీడియాలో వచ్చిన కథనం మా దృష్టికి వచ్చింది. లేఖ రాయడంలో ఎంతమాత్రం నిజం లేదు' అని ఎంఈఏ ప్రతినిధ రణ్‌ధీర్ జైశ్వాల్ శుక్రవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. వార్తను రిపోర్ట్ చేసేటప్పుడు మీడియా మిత్రులు తగిన బాధ్యతతో వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అమెరికాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో ఇండియాతో సంబంధాల పునరుద్ధణకు ఆసక్తి కనబరుస్తూ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ గత మార్చిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రహస్య లేఖ రాసినట్టు 'బ్లూమ్‌బెర్గ్' ఒక కథనం ప్రచురించింది. యూఎస్‌తో ఎలాంటి డీల్ కుదుర్చుకున్నా అది చైనా ప్రయోజనాలకు భంగకరమవుతుందని జిన్‌పింగ్ ఆందోళన వ్యక్తం చేసినట్టు ఒక భారత అధికారిని ఉటంకిస్తూ ఆ కథనం పేర్కొంది.

### జిన్‌పింగ్‌తో మోదీ కీలక భేటీ

2020 గల్వాన్ ఘర్షణల అనంతరం క్షీణించిన భారత్-చైనా సంబంధాలను తిరిగి మెరుగుపరుచుకునేందుకు భారత్-చైనా ఇటీవల ప్రయత్నాలు సాగిస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ఎస్‌సీఓ సదస్సులో పాల్గొనేందుకు చైనాలోని టియాంజిన్ వెళ్లారు. జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక భేటీ జరిపారు. పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వం ప్రాతిపదికగా చైనాతో సంబంధాలను ముందుకు తీసుకువెళ్లేందుకు భారత్ కృతనిశ్చయంతో ఉందని మోదీ ప్రకటించారు. ఇండియా-చైనా మిత్రులుగా ఉండాల్సిన అవసరాన్ని పునరుద్ఘాటించారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సైతం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 50 శాతం సుంకాన్ని భారత్ వ్యతిరేకించడాన్ని బహిరంగంగానే సమర్థించారు. ఈ క్రమంలోనే చైనాకు భారత్, రష్యా లొంగిపోయాయని ట్రంప్ శుక్రవారంనాడు సంచలన వ్యాఖ్యలు చేసారు.

## ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు

ఇందిరమ్మ రాజ్యంలో బస్తా యూరియాకు దిక్కులేక అల్లాడుతున్న అన్నదాతలకు కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదా%ౌ% రాజ్యాంగాన్ని పట్టుకుని ఫోజులు కొట్టే రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలె అని కేటీఆర్ డిమాండ్ చేశారు. పదేళ్లపాటు ఎన్నడూ లేని యూరియా సంక్షోభాన్ని తన చేతకానితనంతో సృష్టించిన రేవంత్‌పై కోపాగ్నితో రగిలిపోతున్న లక్షలాది రైతులపై కేసులు పెట్టే దమ్ము ఈ సర్కారుకు ఉందా..? పల్లెపల్లెనా ఈ సర్కారుపై దుమ్మెత్తిపోస్తున్న రైతులందరిని అరెస్టు చేయడానికి ఈ పోలీసులు సరిపోరు. ఈ రాష్ట్రంలో ఉన్న జైళ్లు కూడా సరిపోవు. కడుపుకాలిన తెలంగాణ రైతులతో పెట్టుకుంటే ఏం జరుగుతుందో రేవంత్ రెడ్డి, తన పాత గురువును అడిగి తెలుసుకుంటే మంచిది. ఇకనైనా ఈ అక్రమ కేసులు బనాయించి అమాయక రైతు లక్ష్మణ్‌ను వేధించడం మానుకోకపోతే, అతనికి రక్షణ కవచంగా బీఆర్ఎస్ ఉంటది. రాష్ట్రంలోని అన్నదాతలను బీఆర్ఎస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటది అని కేటీఆర్ తేల్చిచెప్పారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.

## హైదరాబాద్ మెట్రో గుడ్‌న్యూస్

గణేశ్? నిమజ్జన ఉత్సవాలకు హైదరాబాద్? సిద్ధమైంది. నిమజ్జన ఉత్సవాలను చూసేందుకు దూర ప్రాంతాల నుంచి భక్తులు లక్షల సంఖ్యలో తరలివస్తారు. వారంతా తిరుగు ప్రయాణంలో ఎన్నో ఇబ్బందులు పడుతుంటారు. అలాంటి ప్రయాణికుల కోసం హైదరాబాద్? మెట్రో శుభవార్త చెప్పింది. అన్ని మెట్రో స్టేషన్ల నుంచి రేపు (శనివారం) ఉదయం 6 గంటల నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు సర్వీసులు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. దీంతో నిమజ్జనాన్ని చూసేందుకు నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఇది ఊరటను కలిగిస్తుంది.మధ్యాహ్నం ఒంటి గంట లోపు ఖైరతాబాద్? వినాయకుడి నిమజ్జనం : గణేశ్? ఉత్సవాలకు సంబంధించి గత 20 రోజులుగా వివిధ ప్రభుత్వ శాఖలతో కలిసి సమావేశాలు ఏర్పాటు చేశామని హైదరాబాద్? నగర సీపీ సీవీ ఆనంద్? తెలిపారు. వినాయక నిమజ్జనాలకు సంబంధించి చెరువులను అన్నింటినీ పరిశీలించినట్లు వివరించారు. రేపటి నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన చెప్పారు. ట్యాంక్?బండ్?, హుస్సేన్? సాగర్?, ఎన్టీఆర్? ఘాట్? వద్ద 40 క్రేన్లు ఏర్పాటు చేశామని హైదరాబాద్? సీపీ సీవీ ఆనంద్? తెలిపారు. పోలీసుల సూచనల మేరకు మండపాల నుంచి వెళ్లాలని సూచించారు. వాహనాలు, విగ్రహాలు ఎత్తు ఎక్కువగా ఉంటే పోలీసుల అనుమతితో నిమజ్జనానికి తీసుకెళ్లాలని చెప్పారు. హైదరాబాద్?లో ప్రతి ఏరియాపై మ్యాప్? వేసుకొని రూట్స్? డిసైడ్? చేశామన్నారు. మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు అనుసరించాలని కోరారు. రోడ్లపై డైవర్షన్? ఉన్న చోట్ల బారికేడ్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. శనివారం మధ్యాహ్నం ఒంటి గంట లోపు ఖైరతాబాద్? వినాయకుడి నిమజ్జనం పూర్తి చేస్తామని సీవీ ఆనంద్? స్పష్టం చేశారు.

## దర్భంగ' దంగల్- మోదీ ఎమోషనల్ వ్యాఖ్యలతో బిహార్ రాజకీయం కొత్త మలుపు

మొదటి పేజి తరువాయి



మహిళా ఓటర్లతో పాటు పురుష ఓటర్లపైనా పడుతుందని అంటున్నారు. "ఒక తల్లిని అవమానించడాన్ని భారత భూమి ఎప్పుడూ సహించదు" అని మోదీ చెప్పారు. ఈ అంశం బిహార్‌లోని మహిళా ఓటర్లను ఆలోచింపజేసే అవకాశం ఉంది. బిహారీలు ఛఠీ మైయా దేవతకు ఎంతో భక్తితో పూజలు చేస్తుంటారు. సూర్య దేవుడి సోదరే ఛఠీ మైయా దేవత అని వారు నమ్ముతారు. ఛఠీ మైయా దేవతను పూజిస్తే సంతానం ప్రాప్తిస్తుందని విశ్వసిస్తారు. "మా అమ్మను అవమానించేలా మాట్లాడినందుకు ఛఠీ మైయాకు ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు క్షమాపణ చెప్పాలి" అని ప్రధాని మోదీ డిమాండ్ చేశారు. తద్వారా ఛఠీ మైయా దేవతను ఆరాధించే బిహారీలతోనూ ఆయన కనెక్ట్ అయ్యారు. "మా అమ్మను అవమానించేలా మాట్లాడిన వాళ్లను జవాబుదారీగా నిలపాల్సిన బాధ్యత బిహార్‌లోని ప్రతీ కొడుకుపై ఉంది" అని మోదీ చెప్పారు. తద్వారా బిహార్‌లోని పురుష ఓటర్లనూ మోదీ కనెక్ట్ అయ్యారు.

### ప్రధాని మోదీ ఏమన్నారు ?

"మహిళా శక్తిని గౌరవించే గొప్ప సంప్రదాయానికి నెలవు బిహార్. అటువంటి గొప్ప బిహార్ గడ్డపై మా అమ్మను అవమానించేలా మాట్లాడారంటే నమ్మలేకపోతున్నాను. ఆర్జేడీ-కాంగ్రెస్ స్టేజీపై నుంచే అలాంటి కూతలు కూశారు. మా అమ్మ ప్రస్తుతం భౌతికంగా ఈ లోకంలో లేదు. పైగా ఆమెకు రాజకీయాలతో సంబంధమే లేదు. అయినా తప్పుడు భాషతో మా అమ్మను అవమానించారు. దీనివల్ల ఏర్పడిన బాధను నేను బిహార్ తల్లులు, సోదరీమణులు, కుమార్తెల కన్నీళ్లలో స్పష్టంగా చూడగలిగాను. అమ్మపై అసభ్యంగా మాట్లాడినందుకు మోదీ మిమ్మల్ని క్షమిస్తాడు. కానీ ఒక తల్లికి జరిగిన అవమానాన్ని భారత భూమి ఎప్పుడూ సహించదు. అందుకే ఛఠీ మైయాకు ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు క్షమాపణలు చెప్పాలి. ఈ చేష్టకు పాల్పడిన వాళ్లను జవాబుదారీగా నిలపాల్సిన బాధ్యత బిహార్‌లోని ప్రతీ కొడుకుపై ఉంది. ఆ పార్టీల నాయకులు ఏ వీధికి, ఏ నగరానికి వచ్చినా ప్రతీ తల్లి, సోదరి నిలదీయాలి. వారి నుంచి సమాధానాలు అడగాలి" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్వేగంగా వ్యాఖ్యానించారు.

మహిళా ఓటర్లు లక్ష్యంగా ఎన్‌డీఏ కార్యక్రమాలు

ప్రధాని మోదీ వ్యాఖ్యల నేపథ్యంలో సెప్టెంబరు 4న బిహార్‌లో బీజేపీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. దర్భంగ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆర్‌జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్ క్షమాపణలు చెప్పాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. తదుపరిగా బిహార్ వ్యాప్తంగా పర్యటించేందుకు అధికార ఎన్‌డీఏ కూటమి మహిళా మోర్చా సిద్ధమవుతోంది. మహిళా మోర్చా కార్యకర్తలు నిర్వహించే ర్యాలీలలో ఎన్‌డీఏ కూటమికి చెందిన అగ్రనేతలు కూడా పాల్గొననున్నారు. బిహార్‌లోని మహిళా ఓటర్లు లక్ష్యంగా ఈ కార్యక్రమాలను ఎన్‌డీఏ కూటమి ముందుకు తీసుకెళ్లనుంది.

### మోదీ, నీతీశ్ కుమార్

దశలవారీగా ఉద్యమాన్ని నిర్వహించడానికి సిద్ధం

"విపక్ష ఇండియా కూటమిది ఇతరులను దూషించే సంస్కృతి. వారికి మహిళలను ఎలా గౌరవించాలో తెలియదు. దర్భంగ ఘటనపై బిహార్ మహిళలు ఆగ్రహంతో, బాధతో ఉన్నారు. దీనిపై మేం వీధుల్లోకి అడుగుపెట్టడానికి రెడీ అవుతున్నాం. ఇందులో భాగంగానే తొలుత బిహార్ బంద్‌కు పిలుపునిచ్చాం. ఆ తర్వాత దశలవారీగా ఉద్యమాన్ని నిర్వహించడానికి మేం సిద్ధమవుతున్నాం. రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్ క్షమాపణలు చెప్పే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని బిహార్ బీజేపీ అధికార ప్రతినిధి అనామిక పాశ్వాన్ వెల్లడించారు.

### మోదీ వ్యాఖ్యలకు విపక్షాల కౌంటర్ ఎటాక్

మరోవైపు, బీజేపీ చేస్తున్న విమర్శలకు మహాఘట్?బంధన్? కూటమిలోని పార్టీలు కూడా కౌంటర్ ఎటాక్ చేస్తున్నాయి. గతంలో మహిళలపై బీజేపీ నేతలు చేసిన కామెంట్స్?ను ఇప్పుడు తెరపైకి తెస్తున్నారు. ఇతరుల తల్లులను దుర్భాషలాడిన చరిత్ర వాళ్లదేనని రాష్ట్రీయ జనతా దళ్(ఆర్‌జేడీ) అగ్రనేత తేజస్వి యాదవ్ పేర్కొన్నారు. సోనియా గాంధీపై చేసిన చౌకబారు వ్యాఖ్యలు అందరికీ తెలుసని కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి రాజేశ్ రాథోడ్ చెప్పారు.

ఇతరుల తల్లులను దుర్భాషలాడిన చరిత్ర వాళ్లది : తేజస్వీ

"మహిళలు, మాతృమూర్తులను ఎవరైనా గౌరవించాల్సిందే. వారు పూజనీయులు. ప్రధాని మోదీ తల్లిని కొందరు దుర్భాషలాడిన సంఘటన ఖండించదగినది. కానీ బీజేపీ నాయకులు, నరేంద్ర మోదీకి ఇతరుల తల్లులను దుర్భాషలాడిన చరిత్ర ఉంది. వారు ఈ చౌకబారు సంస్కృతికి అతీతంగా ఎదగాలి. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోంది. రాహుల్ గాంధీ చేపట్టిన ఓటర్ల హక్కుల యాత్ర విజయం సాధిస్తుందనే భయంతోనే ఈ అంశాన్ని బీజేపీ పెద్దదిగా చేస్తోంది. బిహారీల నిజమైన సమస్యలపై చర్చించడానికి బీజేపీ సిద్ధంగా లేదు" అని రాష్ట్రీయ జనతా దళ్(ఆర్‌జేడీ) అగ్రనేత తేజస్వి యాదవ్ పేర్కొన్నారు.

సోనియా గాంధీపై చేసిన చౌకబారు వ్యాఖ్యలు అందరికీ తెలుసు : కాంగ్రెస్

"ప్రధాని మోదీ తల్లిపై రాహుల్ గాంధీ కానీ, తేజస్వి యాదవ్ కానీ వ్యాఖ్యలు చేయలేదు. అలాంటప్పుడు వాళ్లిద్దరు ఎందుకు క్షమాపణలు చెబుతారు. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపించినందు వల్లే ఈ అంశాన్ని పెద్దగా చేసి చూపిస్తున్నారు. వాస్తవం ఏమిటంటే బీజేపీకి చెందిన చాలామంది పెద్ద నాయకులు మా నాయకులపై గతంలో ఎన్నో అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. సోనియా గాంధీ, ఇతర ప్రతిపక్ష పార్టీల మహిళా నేతలపై బీజేపీ నాయకులు, ప్రధానమంత్రి మోదీ ఎలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేశారో అందరికీ తెలుసు. ఏ మహిళపై అసభ్య వ్యాఖ్యలు చేసినా మేం సమర్థించం. అలాంటి ఘటనలను మా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది" అని కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి రాజేశ్ రాథోడ్ చెప్పారు.

## కుటుంబ వివాదానికి కార్పొరేట్ ముసుగు - అనవసరంగా వివాదంలోకి లాగుతున్నారు'

మొదటి పేజి తరువాయి

విజయమ్మ, జనార్దన్‌రెడ్డిల పేరుతో వాటాలను బదలాయిస్తూ సరస్వతి పవర్ బోర్డు తీర్మానాన్ని, దీని ప్రకారం రిజిస్టర్‌లో సభ్యుల పేర్లను మార్చడాన్ని సవాలు చేస్తూ జగన్, భారతిరెడ్డి, క్లాసిక్ రియాల్టీలు హైదరాబాద్ ఎన్‌సీఎల్‌టీలో పిటిషన్ దాఖలు చేయగా వాటాల బదలాయింపును రద్దు చేస్తూ, జగన్ తదితరుల పేర్లను పునరుద్ధరించాలంటూ జులై 29న తీర్పు వెలువరించిన విషయం విదితమే. ఆ తీర్పు చట్టవిరుద్ధమని, దాని అమలును నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ చెన్నై ఎన్‌సీఎల్ఏటీలో సరస్వతి పవర్ లిమిటెడ్ అప్పీలు దాఖలు చేసింది. విజయమ్మకు సంపూర్ణ హక్కులు : 'మొదట సరస్వతి కంపెనీకి జగన్ డైరెక్టర్‌గా ఉండేవారు. వాటాలను తల్లికి గిఫ్ట్‌డీడ్ చేసి, డైరెక్టర్ పదవి నుంచి తప్పుకున్నారు. అంటే, కంపెనీతో సంబంధాలు వదులుకున్నారు. వివాదం తలెత్తకముందు కూడా విజయమ్మ 48.99%తో పెద్ద వాటాదారు. జగన్‌కు 29.88%, భారతిరెడ్డికి 16.30%, క్లాసిక్ రియాల్టీకి 4.83% వాటాలుండేవి. 2021 జులై 26లో జగన్, భారతీరెడ్డిలు గిఫ్ట్‌డీడ్ చేసి ఇచ్చారు. దాంతో విజయమ్మకు సంపూర్ణ హక్కులు లభించాయి. విజయమ్మ, జనార్దన్‌రెడ్డిలు కంపెనీకి లేఖలు రాస్తూ వాటాల బదలాయింపు పత్రాలు కనిపించలేదంటూ నోటరీ లేకుండా అఫిడవిట్‌లు సమర్పించగా, వాటిపై అభ్యంతరం వ్యక్తమైంది. నోటరీతో అఫిడవిట్ దాఖలు చేయడంతో 2024 జులై 2నాటి బోర్డు సమావేశంలో జగన్, భారతిరెడ్డిలు ఇచ్చిన గిఫ్ట్‌డీడ్, క్లాసిక్ రియాల్టీ విక్రయించిన వాటాలను విజయమ్మ, జనార్దన్‌రెడ్డిల పేర్లతో బదలాయించడానికి తీర్మానం జరిగింది. జులై 6న వాటాల బదలాయింపు జరగ్గా విజయమ్మకు 99.75%, చాగరి జనార్దన్‌రెడ్డికి 0.25% ఉన్నాయి. ఆ తర్వాత కుటుంబ వివాదం గురించి ఆర్వోసీకి సమాచారం ఇచ్చారు' అని అందులో తెలిపారు. జప్తు కంటే ముందే వాటాల బదలాయింపు : '2019 ఆగస్టు 31న విజయమ్మకు, జగన్‌కు మధ్య ఎంఓయూ కుదిరింది. దీని ప్రకారం జగన్, భారతిరెడ్డి, క్లాసిక్ రియాల్టీ, సండూర్ పవర్ కంపెనీలకు సరస్వతిలో ఉన్న వాటాలను విజయమ్మ పేరుతో బదలాయించేందుకు అంగీకారం కుదిరింది. సరస్వతి వాటాల తక్షణ బదలాయింపునకు అవకాశం ఉంది. ఎందుకంటే సీబీఐ, ఈడీ నమోదు చేసిన కేసుల్లో నిందితుల జాబితాలో సరస్వతి లేదు. వాటాల బదలాయింపు జరిగిన చాలాకాలం తర్వాత ఈ ఏడాది మార్చి 31న వాటాల జప్తు జరిగింది' అని ఎన్‌సీఎల్ఏటీ దృష్టికి సరస్వతి పవర్ తీసుకొచ్చింది. 'క్లాసిక్ రియాల్టీకి ఉన్న 71.50 లక్షల వాటాలను విజయమ్మ పేరుతో బదలాయించడాన్ని సవాలు చేయలేదు. 11,37,874 వాటాలను విజయమ్మ రూ.3.07 కోట్లకు కొనుగోలు చేయగా, జగన్ 74.26 లక్షలు, భారతి 40.50 లక్షల వాటాలను గిఫ్ట్‌గా ఇచ్చారు. వాటాల కొనుగోలుపై ఎక్కడా వివాదం లేదు' అని చెప్పింది. రద్దు చేస్తే పలు ఇబ్బందులు : జగన్ దాఖలు చేసిన పిటిషన్‌లో కౌంటర్లు, రాతపూర్వకంగా సమర్పించిన వాదనలను పరిగణనలోకి తీసుకోకుండా హైదరాబాద్ ట్రైబ్యునల్ తీర్పు వెలువరించిందని తెలిపింది. వాస్తవాలన్నీ కంపెనీకి అనుకూలంగా ఉన్నాయని, లావాదేవీలను విశ్వసించి చట్టప్రకారం వాటాలను విజయమ్మ, జనార్దన్‌రెడ్డిల పేర్లతో బదలాయించి రిజిస్టర్‌లో పేర్లను నమోదు చేసినట్లు తెలిపింది. దీన్ని రద్దు చేయడం వల్ల కంపెనీ నిర్వహణతో పాటు పలు ఇబ్బందులకు అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. సెక్షన్ 59 పరిధిని దాటి కుటుంబ వివాదాల్లో మౌఖిక అవగాహనలను ఆధారంగా తీసుకుని హైదరాబాద్ ట్రైబ్యునల్ వెలువరించిన తీర్పును రద్దు చేయాలని కోరింది. సరస్వతి కంపెనీ తరఫున న్యాయవాది ఎం. మహర్షి విశ్వరాజ్ ఈ అప్పీలు దాఖలు చేశారు. దీనిపై త్వరలో విచారణ జరగనుంది.

## తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి

మొదటి పేజి తరువాయి

అక్కడి విద్యావిధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తామని ప్రకటించారు. దిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణమన్న ఆయన తనకూ స్వార్థం ఉందని టీచర్లు బాగా పనిచేస్తే రెండోసారి సీఎం అవ్వాలనుకుంటున్నట్లు తెలిపారు. అందరం కలిసి కష్టపడదాం : టీచర్లే కష్టపడితే తాను సీఎం అవుతా అనట్లేదని, మీతో పాటే తాను కష్టపడతానని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి అన్నారు. తాను ఫామ్‌హౌస్‌లో పడుకుంటా మళ్లీ సీఎంను చేయండి అనట్లేదని పరోక్షంగా విమర్శలు చేశారు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తానని వెల్లడించారు. ఐటీఐలు అప్‌గ్రేడ్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చామని, ఏటీసీలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే తనకే మతిపోతుందని సీఎం అన్నారు. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్ ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

### తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి : సీఎం రేవంత్‌రెడ్డి

"తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి. దిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది. టీచర్లు బాగా పనిచేస్తే నేనూ రెండోసారి సీఎం అవ్వాలనుకుంటున్నా. టీచర్లే కష్టపడండి నేను సీఎం అవుతా అనట్లేదు మీతో పాటే నేనూ కష్టపడతా" - రేవంత్? రెడ్డి, ముఖ్యమంత్రి దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటీనే 16 స్వర్ణ పతకాలు సాధించిందని రేవంత్? రెడ్డి అన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండని వారికి ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. చదివితేనే



భవిష్యత్ కాదని క్రీడల్లో రాణించినా భవిష్యత్ ఉంటుందని అన్నారు. క్రీడల్లో రాణించిన క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ డీఎస్పీలుగా ప్రస్తుతం ఉన్నారని ప్రశంసించారు. ఇంజినీరింగ్ విద్యార్థులు గంజాయి పెడ్లర్‌గా మారుతున్నారని, డ్రగ్స్ వ్యసనాలు చిన్న మండలాలకు వ్యాపించిందని అన్నారు. పిల్లలను తల్లిదండ్రులు నిశితంగా పరిశీలించాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు ఈగల్ ఫోర్స్ తీసుకొచ్చినట్లు తెలిపారు. మూతపడే పరిస్థితికి ఓయూ : చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదని, విద్యార్థులకు గత ప్రభుత్వం సరైన ఆహారం అందించలేదని సీఎం రేవంత్?రెడ్డి ఆక్షేపించారు. విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని, కొత్త నియామకాలను గత ప్రభుత్వం నియమించలేదని, గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా వర్సిటీ మూతపడే పరిస్థితికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఈ స్థాయికి వచ్చానన్న సీఎం రేవంత్? గతంలో గురుపూజోత్సవం ఎప్పుడైనా జరిగిందా? అందులో ముఖ్యమంత్రి పాల్గొన్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పునర్నిర్మాణంలో టీచర్ల సహకారం కావాలని, పిల్లలు ఎక్కువ సమయం వారి వద్దే ఉంటారని అన్నారు. పిల్లలతో కలిసే టీచర్లు మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు. 3 లక్షల మంది విద్యార్థులు కొత్తగా : గత ప్రభుత్వానికి వర్సిటీలకు వీసీలను నియమించడానికి తీరిక కూడా లేదని, దానిలో కూడా రాజకీయాలు చేసిందని సీఎం రేవంత్? రెడ్డి ఆక్షేపించారు. ప్రభుత్వం, టీచర్ల చొరవతో కొత్తగా 3 లక్షల మంది విద్యార్థులు కొత్తగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని కొనియాడారు. ప్రైవేట్ స్కూళ్ల టీచర్ల కంటే ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. అత్యంత వివాదాస్పదమైన విద్యాశాఖను తీసుకోవద్దని తనకు కొందరు సూచించారన్న సీఎం అయినా సరే స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఖైరతాబాద్? గణపతిని దర్శించుకున్న సీఎం : అంతకు ముందు సీఎం ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రేవంత్?రెడ్డి తీర్థప్రసాదాలను స్వీకరించారు. 71 ఏళ్ల క్రితం గణేశ్ ఉత్సవ సమితి ఒకే ఒక్క అడుగు గణపతిని ప్రతిష్ఠించుకుని ఉత్సవాలను ప్రారంభించిందని, దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు హైదరాబాద్?లోని ఖైరతాబాద్ ప్రసిద్ధి చెందిందని సీఎం అన్నారు. ఒక్కసారి నిర్వహణే కష్టమైన ఈ రోజుల్లో ఎన్ని ఇబ్బందులు వచ్చినా వాటిని తట్టుకుంటూ ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి ఉత్సవాలను విజయవంతంగా కొనసాగిస్తోందని, గతంలో పీసీసీ అధ్యక్షుడిగా, ఇప్పుడు సీఎంగా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని రేవంత్? రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందించిందని, ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ఎక్కడా సమస్యలు లేకుండా ఉత్సవాలను పూర్తిచేసుకున్నామన్నారు. ఉత్సవాలను విజయవంతంగా ముగించిన గణేశ్ ఉత్సవ సమితి సభ్యులను అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున ఉత్సవ సమితికి అన్ని విధాలుగా సహకారం అందిస్తామని అని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## భారత్?, రష్యాకు దూరమయ్యాం

మొదటి పేజి తరువాయి

"భారత్, రష్యాలను చైనాకు కోల్పోయినట్లు కనిపిస్తోంది. ఆ మూడు దేశాలకు ఉజ్వల, సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నా" అంటూ సెటైరికల్?గా పోస్ట్ చేశారు. తియాన్‌జిన్ వేదికగా జరిగిన ఎస్‌సీవో సదస్సులో రష్యా, చైనా, భారత్ అధినేతలు ఒకే వేదికపై కనిపించారు.

### తామంతా ఒక్కటే అని సంకేతం!

ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై ట్రంప్ విరుచుకుపడుతున్న వేళ, తామంతా ఒకటే అన్నట్లు సంకేతాలిచ్చారు. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లపై చర్చించగా, వారి సమావేశంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగింది. ట్రంప్ తీరువల్లే ఆ మూడు దేశాలు ఒక్కటయ్యాయనే వాదన కూడా అమెరికాలో వినిపించింది. ఈ నేపథ్యంలో మిత్ర దేశంగా ఉన్న భారత్ దూరమైనట్లు తాజాగా ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

### ట్రంప్?- మోదీ అనుబంధం మాయమైంది!

మరోవైపు, మోదీతో ట్రంప్‌కు వ్యక్తిగతంగా మంచి అనుబంధం ఉండేదని ఆ దేశ మాజీ జాతీయ భద్రతా సలహాదారు జాన్ బోల్టన్ ఇటీవల తెలిపారు. అయితే ఇప్పుడది మాయమైందన్నారు. అమెరికా అధ్యక్షుడితో సత్సంబంధాలు ఉన్నంత మాత్రాన అవి అన్ని వేళలా



సమస్యల నుంచి గట్టెక్కించలేవని చెప్పారు. ఇది ప్రతి ఒక్కరికి పాఠం లాంటిదేనని ఆయన అన్నారు.

### వాస్తవానికి ఇది అసాధ్యం!

ట్రంప్ అంతర్జాతీయ సంబంధాలను ఆయా నేతలతో తనకున్న వ్యక్తిగత అనుబంధాల కోణంలో చూస్తారని జాన్ బోల్టన్ తెలిపారు. ఒకవేళ ఆయనకు పుతిన్‌తో సత్సంబంధాలు ఉంటే అమెరికా, రష్యాల మధ్య అనుబంధం ఉంటుందని పేర్కొన్నారు. అయితే వాస్తవానికి ఇది అసాధ్యమని వెల్లడించారు. ప్రధాని మోదీతో ట్రంప్‌నకు వ్యక్తిగతంగా మంచి అనుబంధం ఉండేదని అన్నారు.

### మోదీని రష్యా, చైనాకు చేరువ చేసింది!

ఇప్పుడది మాయమైందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది ప్రతి ఒక్కరికి పాఠం లాంటిదేనని అన్నారు. సత్సంబంధాలు కొన్నిసార్లు సాయపడొచ్చు కానీ, అన్ని వేళలా రక్షించవని అభిప్రాయపడ్డారు. అమెరికా- భారత్ సంబంధాలను వైట్ హౌస్ దశాబ్దాల వెనక్కి నెట్టిందని తెలిపారు. మోదీని రష్యా, చైనాకు చేరువ చేసిందని చెప్పారు. అమెరికా, ట్రంప్‌నకు ప్రత్యామ్నాయంగా బీజింగ్ తనను తాను ప్రదర్శించుకుందని బోల్టన్ అన్నారు.

### సొంత చట్టాలు ఉన్నాయ్?!

అదే సమయంలో భారత్, చైనాలపై ఒత్తిడి తెచ్చేలా డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నిస్తున్నారని పుతిన్ ఇటీవల విమర్శించారు. శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థలను నడిపే దేశాల నేతలపై వలసవాద కాలంనాటి వ్యూహాలను ప్రయోగించాలని చూడటం తగదని ట్రంప్?కు మందలించారు. భాగస్వాములతో వ్యవహరించాల్సిన తీరు అది కాదని స్పష్టం చేశారు. భారత్, చైనాలు రెండూ జనాభాపరంగా పెద్ద దేశాలని, వాటికి రాజకీయ వ్యవస్థలు, సొంత చట్టాలు ఉన్నాయని అన్నారు. ఇప్పుడు ట్రంప్, రష్యా, భారత్?తో సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.

# ఘనంగా ప్రొఫెసర్ కోదండరాం పుట్టినరోజు వేడుకలు




**అక్షర విజేత ఖమ్మం :-** తెలంగాణ జనసమితి వ్యస్థాపక అధ్యక్షుడు ప్రొఫాషర్ కోదండరాం పుట్టినరోజు వేడుకలను ఖమ్మం నగరంలో ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఫేక్ సర్దార్ హుస్సేన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిపల్లి రవి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ప్రొఫెసర్ కోదండరాం పుట్టినరోజు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. కోదండ రామ్ సార్ సారధ్యంలో అన్ని సంఘాలను కలుపుకుని ఉద్యమాన్ని ముందుండి నడిపించి ఘనత కోదండరాం కే దక్కుతుందని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తరువాత కూడా అనేక సమస్యలపై కోదండరాం సార్ తన బాణీని వినిపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఫేక్ సర్దార్ హుస్సేన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిపల్లి రవి, జి ఉపాధ్యక్షులు తిప్పర్తి రామాచారి, జే . మనోజ్, హరీష్, మధు, గోపి, సాయి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. ఆకట్టుకున్న కళాకారుల పాటలు.. కోదండరాం సార్ పుట్టినరోజును పురస్కరించుకుని పలువురు కళాకారుల బృందం ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో పాటలు పాడి అందరినీ ఆకట్టుకున్నారు.

# గణేశునికి వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు



**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండల కేంద్రంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగటి రమేష్ ఆధ్వర్యంలో గణేశుని మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, యూరియా కొరతతో అన్నదాతలు గత నెల రోజులుగా నిద్రహారాలు మాని, పండగ పూట కూడా క్యూలైన్ లలో నిలబడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రైతులు ఇంతలా ఇబ్బంది పడుతున్న స్థానిక శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ కనీసం ఇటు వైపు కూడా తొంగిచూడలేదు.ఎమ్మెల్యే రైతులకు యూరియా అందజేసే విధంగా కనువిప్పు కలిగించాలని గణనాథునికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఉపసర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు సాదుల్, మాజీ ఎంపీటీసీ సావనపల్లి వనజ-అనిల్, మాజీ ఉపసర్పంచ్ గుండేటి ప్రశాంత్, అనంతరం గ్రామశాఖ అధ్యక్షులు మల్యాల రాజశేఖర్, దయ్యాల మహేష్, సమీర్, గొర్రె విక్కీ,గుర్రం తిరుపతి రెడ్డి, పండగ వేణు,నందు,పండగ అర్జున్,లింగంపల్లి బాబు, చింటూ, దాసరి కిరణ్, నవీన్, సన్నీ, అఖిల్, ఇమ్రాన్, బైరి మహేష్, బండారి రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట మండల ప్రజలకు మీలాద్ ఉన్ నభితో పాటు గణేష్ నవరాత్రుల శుభాకాంక్షలు

## ఇల్లంతకుంట మండల నూర్ భాష సంఘం అధ్యక్షుడు మొహ్మద్ సలావుద్దీన్



**అక్షర విజేత ఇల్లంతకుంట:** ప్రేమ, సహనం, శాంతి, సామరస్యాలను బోధించిన మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ - ఉన్ - నబీ పర్వదినాన్ని జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులకు మిలాద్ - ఉన్ - నబీ శుభాకాంక్షలుతో పాటు భక్తి శ్రద్ధ లతో నవరాత్రులు గణేష్ మండపాల దగ్గర ఉంటూ భజనల చేస్తూ ప్రత్యేక పూజలు చేసి అన్నదానాలు నిర్వహించిన గణేష్ మండపాల నిర్వాకుల కు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపిన మండల నూర్ భాష సంఘం అధ్యక్షుడు మొహ్మద్ సలావుద్దీన్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా మనమంతా ఒక్కటే నని ఉదాహరణకు మనకు ఏ పండగ వచ్చిన కూడా ఒకేసారి రావడం జరుగుతుంది అని ఆరోజు కూడా అందరం కలిసి మెలసి జరుపుకోవడం జరుగుతుంది అని సోషల్ మీడియాలో కూడా ఓనమ్ గణేష్ నవరాత్రులు మిలాద్ ఓన్ నభి గురించి చాలా మంది శుభాకాంక్షలు తెలుపు కోవడం జరిగింది.మండలములోని పలు గ్రామాల్లో ఉన్న గణేష్ నిమర్జనలు చేయడం జరుగుతుంది కాబట్టి అందరూ జాగ్రత్తగా ఉండాలని ఆ దేవుని కృపకు పాత్రులు అయి గణనాథుని నిమర్జనం నిర్వాకులు,గ్రామాల ప్రజలు నాయకులు యువకులు జరుపుకోవాలని కోరడం జరుగుతుంది అని కావున అందరికీ మరొక్కసారి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలో శుక్రవారం బస్టాండ్ ఆవరణలో బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి, జిఎస్టి తగ్గించిన సందర్భంగా పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ జిఎస్టి సవరణకు సంబంధించి జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని అని అన్నారు. సెప్టెంబరు 22 నుండి కొత్త జీఎస్టీ స్లాబ్ రేట్లు అమలు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలియజేశారు . ఇకపై జీఎస్టీ లో 5% , 18% రెండు స్లాబ్లు మాత్రమే అమలు చేయాలని నిర్ణయానికి ప్రజలందరూ హర్షం వ్యక్తం చేశారని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 12%, 18% శాతం స్లాబులు తొలగించిన నిర్ణయాన్ని కూడా ప్రజలు స్వాగతించారని తెలియజేశారు. జిఎస్టి సంస్కరణలు నరేంద్ర మోడీ నెక్స్ట్ జనరేషన్ సంస్కరణాలుగా ఈ సందర్భంగా ప్రజలందరూ పేర్కొంటున్నారని అన్నారు. జీఎస్టీ సవరణ రైతులు, సామాన్య ప్రజలు, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని, వ్యవసాయ వైద్య రంగానికి అనేక రకమైన మినహాయింపులు చేయడం, దేశ ప్రజలకు ఎంత మేలు చేస్తుందని తెలియజేశారు. పేదలు సామాన్యులు మధ్యతరగతి వారు వాడే అనేకమైన వస్తువులు 5% స్లాబ్ లోనే ఉన్నాయని తెలియజేశారు. అన్ని రకాల వ్యక్తిగత జీవిత బీమా ఇన్సూరెన్సను జీఎస్టీ నుంచి మినహాయించి జీరో టాక్స్ గా పేర్కొన్నారని తెలియజేశారు. అదేవిధంగా లైఫ్ హెల్త్ టర్మ్ బీమా పాలసీలపై జిఎస్టి తొలగించారని పేర్కొన్నారు. 33 రకాల ప్రాణదార ఔషధాలపై జీఎస్టీని జీరోగా చేశారని పేర్కొన్నారు. జీఎస్టీ సంస్కరణలు దేశ ప్రజలకు దేశ పౌరులకు మేలు చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు నాగ సముద్రాల సంతోష్, రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు కొలనూరు ముత్తవ్వ, నాయకులు అమ్ముల అశోక్ , పినికాసి అనిల్, బూత్ అధ్యక్షులు తుమ్మనపల్లి కమలాకర్ రావు, కాంపల్లి రాజు, ప్రజలు, పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో పేదలకు ఊరట

## మోదీ చిత్రపటానికి ఖమ్మంలో పాలాభిషేకం.
## 56వ మండలి సమావేశంలో చారిత్రాత్మక నిర్ణయాలు
## పండుగ బహుమతిగా జీఎస్టీ రాయితీలు.
## కాంగ్రెస్ వైఫల్యాలు.. మోదీ విజయం.
## బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు.




**అక్షర విజేత ఖమ్మం:** ప్రధాని నరేంద్ర మోదీ తీసుకొస్తున్న జీఎస్టీ సంస్కరణలు దేశ ప్రజలకు నిజమైన శ్రీరామరక్ష వంటివని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఖమ్మం జీఎస్టీ కార్యాలయం ఎదుట ఆయన నేతృత్వంలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిర్ణయాలు, రాష్ట్ర కాంగ్రెస్ వైఫల్యాలు చర్చనీయాంశమయ్యాయి. జీఎస్టీ చారిత్రాత్మక నిర్ణయాలు..ప్రజలకు మేలు. న్యూఢిల్లీలో జరిగిన 56వ వస్తుసేవల పన్ను మండలి సమావేశంలో ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా కోట్లాది మందికి ఊరటనిచ్చే చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని కోటేశ్వరరావు వివరించారు. ముఖ్యంగా 12% మరియు 28% పన్నుస్లాబ్‌లను పూర్తిగా రద్దు చేసి, నిత్యావసర వస్తువులను 5% లేదా జీరో శాతం కిందకు తీసుకురావడం సాధారణ ప్రజలకు భారీ ఉపశమనం కలిగించిందని అన్నారు. పాలు, పనీర్, హేర్ ఆయిల్, టూత్ బ్రష్‌లు, సబ్బులు, షాంపూలపై జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి ప్రజలకు నేరుగా లాభం చేకూరుతోందని వివరించారు. పండుగల వేళలో వస్తువులు అగ్గ ధరలకు లభించడం సాధారణ కుటుంబాలకు పెద్ద వరమని అభిప్రాయపడ్డారు. వన్ నేషన్ వన్ ట్యాక్స్ ..ఆర్థిక వ్యవస్థ బలోపేతం. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం ఆర్థికంగా బలోపేతం అవుతోందని కోటేశ్వరరావు గుర్తుచేశారు. వన్ నేషన్ %-% వన్ ట్యాక్స్, వన్ నేషన్ వన్ లా వంటి సంస్కరణలు దేశ ప్రజలకు సౌలభ్యాన్ని తెచ్చాయని అన్నారు. బ్రిటీష్ కాలం నుండి అమలులో ఉన్న భారమైన పన్ను వ్యవస్థను రద్దు చేసి, సులభమైన ట్యాక్స్ విధానం అమలు చేయడం వల్ల వ్యాపార వృద్ధికి దోహదమైందని చెప్పారు. ఈ సింప్లిఫైడ్ ట్యాక్స్ విధానం వల్లే భారత్ త్వరలో 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. మోదీ సంస్కరణలు .. పండుగ బహుమతి. "వినాయక చవితి, బతుకమ్మ, దసరా పండుగల ముందు మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నిర్ణయం ప్రజలకు బహుమతిగా నిలుస్తోంది. ఇది సాధారణ ట్యాక్స్ తగ్గింపు కాదు, కోట్లాది మందికి ఊరట కలిగించే చారిత్రాత్మక నిర్ణయం" అని కోటేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలు .. కాంగ్రెస్ పార్టీపై మండిపడుతూ %-% "ప్రజల కోసం ఏమీ చేయని కాంగ్రెస్, ప్రధాని మోదీపై నిరాధార విమర్శలు చేస్తోంది. ముఖ్యంగా మోదీ తల్లి పై దూషణలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధం. దీనిని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోంది" అని కోటేశ్వరరావు తెలిపారు. తెలంగాణలో యూరియా కొరతపై కూడా మండిపడుతూ "దేశవ్యాప్తంగా యూరియా సరఫరా చేస్తున్నా, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్‌లో కృత్రిమ కొరత సృష్టిస్తోంది. రైతులు ఇబ్బందులు పడుతుంటే, ప్రభుత్వం బ్లాక్ మార్కెట్‌ను అరికట్టలేకపోతోంది" అని ఆరోపించారు. కేంద్రం అభివృద్ధి దిశగా "మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియా కాన్సెప్ట్‌తో జీఎస్టీ సంస్కరణలు తీసుకురావడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు లాభం కలుగుతోంది. ప్రపంచంలోని ఇతర దేశాల్లో జీఎస్టీ అమలు చేసిన ప్రభుత్వాలు నిలవలేకపోయినా, భారత్‌లో మాత్రం మోదీ ప్రభుత్వం రెండుసార్లు విజయం సాధించింది. ఇది మోదీ నాయకత్వ సామర్థ్యానికి నిదర్శనం" అని కోటేశ్వరరావు వ్యాఖ్యానించారు. బీజేపీ జిల్లా వ్యాప్తంగా సంబరాలు. జీఎస్టీ తగ్గింపును ప్రజలకు చేరువ చేయడానికి బీజేపీ రాష్ట్రస్థాయి కార్యక్రమాలు చేపట్టనుంది. మహిళా మోర్చా, యువమోర్చా, కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో మోదీ చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేతలు గంటల విద్యాసాగర్, వక్కలంక సుబ్రమణ్యం, మందడపు సుబ్బారావు, జ్వాలా నరసింహారావు, యార్లగడ్డ రాఘవ, మేకల నాగేంద్ర, మంద సరస్వతి, రజినీ రెడ్డి, నాగమణి, రాజేష్, వీరు టేకుమట్ల, కుమిలీ శీను, ఆర్.వి.ఎస్. యాదవ్, యుగంధర్, బోయినపల్లి సురేష్, రీగన్ ప్రతాప్, తోడుపనూరి రవీందర్, మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 23వ డివిజన్ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న తుమ్మల యుగంధం






**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నగరం ఈరోజు 23 వ డివిజన్ విద్యానగర్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ గణపతి నవరాత్రి ఉత్సవాలకు తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు డా . తుమ్మల యుగంధర్ విచ్చేసిన సందర్భంగా ఉత్సవ కమిటి ఘనంగా స్వాగతం పలకటం జరిగింది . ఈ సందర్భంగా పంతులు వారి గోత్ర నామాలతో పూజలు చేయడం జరిగింది . తదుపరి కమిటీ సభ్యులు వారిని శాలువా తో ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమం లో 23 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్ డి . మహమూద్ , డివిజన్ నాయకులు జి వి ఎల్ నరసింహారావు , దొడ్డా రామారావు , తిరుమలశెట్టి జయప్రకాష్ , ఎస్ కె. ఖాదర్ బాబా , . మెహరాజుద్దీన్ , దాసరి శివ , జ్యోతి శేఖర్ , కోలా సైదులు , కోనేటి నారాయణ మహిళా నాయకురాలు చల్లా ప్రతిభా రెడ్డి , ఉత్సవ కమిటీ సభ్యులు రామిరెడ్డి , సత్యనారాయణ రెడ్డి , మధుసూధన్ రెడ్డి, నర్సింహారావు , శ్రీనివాసరెడ్డి , ఫణిరాజ్ కుమార్ , మురళీధర్ రెడ్డి , పాపారావు , వెంకట్ రెడ్డి , మల్లారెడ్డి , గోపాల్ రెడ్డి , అభిమన్యురెడ్డి ఉత్సవ కమిటీ మహిళలు తదితరులు పాల్గొన్నారు . జై బోలో గణేష్ మహారాజ్ కి జై.

# పువ్వాడ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు





**అక్షర విజేత ఖమ్మం:-** మమతా విద్యా సంస్థల జనరల్ సెక్రటరీ పువ్వాడ జయశ్రీ వారి తండ్రి బొందలపాటి కృష్ణయ్య అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ %ఢ% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య. ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరావు దంపతులను కలసి వారి ఆరోగ్య పరిస్థితి నీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పువ్వాడ జయశ్రీ ని కలసి వారి కుటుంబ సభ్యులకు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కమిటీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మమతా విద్యా సంస్థల డైరెక్టర్ పువ్వాడ నరేన్ చౌదరి, బి ఆర్ ఎస్ నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయకులు వల్లభనేని రామారావు, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల్లో వాహన పూజల మండపాన్ని ప్రారంభించిన దాత జొన్న లోకేశ్వర శ్రీనివాస్ రెడ్డి



## బంగారు గొలుసు బహుకరణ




**అక్షరవిజేత, పాపన్నపేట :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గా భవాని మాత అమ్మవారి ఆలయంలో దాత జొన్న లోకేశ్వర శ్రీనివాస్ రెడ్డి వాహన పూజల మండపాన్ని షెడ్డును నిర్మించారు. వనదుర్గాదేవి అమ్మవారికి బంగారు గొలుసు బహుకరించారు. శుక్రవారం రాజగోపురంలో వనదుర్గాదేవి అమ్మవారిని కుటుంబ సభ్యులతో దర్శించుకొని, కుంకుమార్చన,విశేష పూజలు నిర్వహించి అనంతరం వాహన పూజల షెడ్డును దాత జొన్న లోకేశ్వర శ్రీనివాసురెడ్డి గుమ్మడికాయ, కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఆలయ ఈవో చంద్రశేఖర్ విజ్ఞప్తి మేరకు దాత గొల్లపల్లి జొన్న లోకేశ్వర శ్రీనివాస్ రెడ్డి వారి మాతృమూర్తి జొన్న యశోద జ్ఞాపకం రూ. 2.60 లక్షల వ్యయంతో వాహన పూజల షెడ్డు ను నిర్మించారు.బంగారు చైన్ ను అమ్మవారికి బహుకరించి ఆలయ అధికారులకు అప్పగించారు. ఆలయ అర్చకులు దాత లోకేశ్వర శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబసభ్యులకు అమ్మవారి ఆశీర్వచనాలును అందజేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ అధికారులు సూర్య శ్రీనివాస్, శ్యామ్ తదితరులు దాత లోకేశ్వర శ్రీనివాస్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.

# సామాన్యులకు అండగా బిజెపి ప్రభుత్వం



**అక్షరవిజేత, రాయికల్:** సామాన్య ప్రజలపై వస్తుపన్నుల భారాన్ని తగ్గిస్తూ భారత కేంద్ర ప్రభుత్వం వస్తు సేవల పన్ను జిఎస్టిలో కీలక మార్పులు చేసి కొత్తగా 40 శాతం పన్ను స్లాబుల్లోకి కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ తీసుకురావడం జరిగిందని పట్టణ బిజెపి అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు ఆకుల మహేష్ లు అన్నారు. కేంద్ర ప్రభుత్వం వస్తుపన్నుల జిఎస్టి తగ్గించడంతో భాజాప శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ రాయికల్ పట్టణ కేంద్రంలోని స్థానిక గాంధీచౌక్ లో భారతీయ జనతాపార్టీ మండల, పట్టణ శాఖ ఆధ్వర్యంలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఇందూరు పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వస్తువుల పన్ను భారాన్ని తగ్గించడంతో సామాన్య మానవులకు ఊరట కలిగించే విధంగా నిత్యవసర వస్తువులు ధరలు తగ్గడంతోపాటు, రైతులకు ఎరువులు,వ్యవసాయ యంత్రాలు ధరలు తగ్గి వ్యవసాయానికి రంగానికి తోడ్పడుతుందన్నారు. మండల అధ్యక్షుడు ఆకులమహేష్ మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వం గత పదేళ్లలో భారతదేశంలో అతిపెద్ద మార్పులు చేస్తుందని, దేశంలోని సామాన్య మానవుడికి నిత్యవసర వస్తువులను చౌకగా అందించడం, స్వదేశీ అమ్మకాలను పెంచడం బిజెపి ప్రభుత్వ లక్ష్యమని, బీమా పాలసీలపై జి.ఎస్.టి ఎత్తివేస్తూ తీసుకున్న నిర్ణయాల పట్ల సామాన్య ప్రజలు హర్షిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు తొగిటి లక్ష్మీనారాయణ,కుర్మ నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి భూమేష్, మండల ఉపాధ్యక్షులు మోత్కూరు శ్రీనివాస్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు కదర్ల శ్రీనివాస్, బిజెపి నాయకులు ఉడత రవీందర్, సంకోజ్ మహేష్, అల్లె నరసయ్య, మల్లేష్, సతీష్ సుడిగీకార్ రాము, గంగరాజం,కట్కము, షడ్కర్ విట్టల్, సింగనిసతీష్, గంగాధర్ నాయక్ సామల్లరాజేశం ఎస్.టి.మోర్చా అధ్యక్షులు తిరుపతినాయక్, రైతు నాయకులు మహేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి,రాజలింగం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# వికలాంగుల, వృద్ధుల, వితంతువుల, ఒంటరి మహిళల,పెన్షన్లు వెంటనే పెంచాలి

## సిఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు,చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీనీ నెరవేర్చాలి

## ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు చేయూత పింఛన్దారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గట్ట గళ్ళ ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ అన్నారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి, వికలాంగుల హక్కుల పోరాట సమితి,వికారాబాద్ జిల్లా సమావేశం జిల్లా కేంద్రంలోనీ క్లబ్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు .ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి వికారాబాద్ జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ,ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్ మాదిగ,ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ, మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎలక్షన్ టైమ్ లో ఇచ్చిన హామీ వికలాంగులకు 6వేలు, వృద్ధులకు, వితంతువులకు, చేయూత పెన్షన్ దారులకు 4వేలు పెన్షన్ వెంటనే పెంచాలనీ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20నెలలు గడిచిన పెన్షన్ హామీ ఇంకా నెరవేర్చలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంచడంలో నిర్లక్ష్యం వాయిస్తే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో బారి మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పెన్షన్లు పెంపు పై నిర్లక్ష్యం వాయిస్తే భవిష్యత్తులో బారి ఉద్యమాలకు పిలుపునిస్తామని ఎమ్మార్పీఎస్ ప్రభుత్వన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రకాష్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ఉప అధ్యక్షుడు జింగుర్తి నర్సింలు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, జిల్లా కార్యదర్శి దప్పు మహేందర్ మాదిగ, పరిగి నియోజకవర్గం ఇంచార్జి గుట్టకింది రవి కుమార్ మాదిగ, వి ఎచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు వెంకటయ్య,ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ, జిల్లా మహిళా నాయకులరాలు పుష్పరాణి మాదిగ, సునీత, వికారాబాద్ మండల ఇంచార్జి చిడిగిద్ద కిష్టన్న మాదిగ,కో ఇంచార్జి శ్రీనివాస్



మాదిగ,చేయుత పెన్షన్ దారుల జిల్లా ఉప అధ్యక్షురాలు సుశీల, వికారాబాద్ మండల మహిళా ఇంచార్జి పద్మమ్మ, ఎమ్మార్పీఎస్ పెద్దేముల్ మండల అధ్యక్షుడు ఉమ శంకర్ మాదిగ,కోటపల్లి మండల ఇంచార్జి భరత్ మాదిగ, బంటారం మండల అధ్యక్షుడు శ్రీశైలం మాదిగ, యాలాల్ మండల అధ్యక్షుడు సూర్య ప్రకాష్ మాదిగ, పూడూరు మండల అధ్యక్షుడు యేసు మాదిగ, సీనియర్ నాయకుడు లాజర్ మాదిగ, అనంతయ్య మాదిగ, రత్నం మాదిగ, రాజేందర్, ఒంటరి మహిళలు మణెమ్మ, సావిత్ర, నిర్మల, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగ్రహణం సందర్భంగా ఏడుపాయల ఆలయం మూసివేత



**అక్షరవిజేత, పాపన్నపేట :** ఈనెల 7న చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుండి ఏడుపాయల ఆలయాన్ని మూసివేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం ఉదయం నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే ఆలయ రాజగోపురంలో వనదుర్గాదేవి అమ్మవారిని దర్శనాలను కల్పిస్తామన్నారు. అనంతరం చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాన్ని మూసివేసి దర్శనాలను నిలిపివేయడం జరుగుతుందన్నారు. తిరిగి 8న సోమవారం ఉదయం 5.30 గంటలకు ఆలయాన్ని తెరిచి సంప్రోక్షణ, అభిషేకం, ప్రత్యేక పూజల అనంతరం ఆలయ రాజగోపురం లో భక్తులకు వన దుర్గాదేవి అమ్మవారి దర్శనాలను కల్పిస్తామని ఈవో చంద్రశేఖర్ వివరించారు.

# 46 వ డివిజన్ లో మహా అన్న ప్రసాద వితరణ

## అన్నం పరః బ్రహ్మా స్వరూపం....బాణాల





**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నగరంలోని 3 టౌన్ ప్రాంతం లో 46 వ డివిజన్ నందు నెలకొల్పిన శ్రీ లక్ష్మీ గణేష్ ఉత్సవ కమిటీ వారి వినాయక మండపం వద్ద సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల అనిత లక్ష్మణ్ దంపతుల చేతుల మీదుగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి వారు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ గణేష్ మండపం వద్ద నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. అత్యంత సంప్రదాయబద్ధంగా, కఠోర నిష్టతో ప్రతి రోజు ఒక ప్రత్యేక పూజ కార్యక్రమం చేసి అందులో ఈ ప్రాంత ప్రజలను మమేకం చేయడం ఇక్కడ ప్రత్యేకత అని, ఇక్కడున్న ప్రతి కుటుంబం తమ స్వంత ఇంట్లో పూజ చేసుకున్నట్లుగానే భావించి మండపం వద్ద పూజా కార్యక్రమం లో పాల్గొనడం పరిపాటిగా నడుస్తుందని, ఇక ఈ రోజు నిర్వహిస్తున్న మహా అన్న ప్రసాద వితరణ ఈ డివిజన్ లోనే అతి పెద్దదిగా భావించాలని, ఇందుకు కమిటీ సభ్యులు పడుతున్న కష్టానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చుంచు వెంకన్న బైరోజు సంతోష్ మారుతి ఉదయ్ కుక్కల పవన్ మాచర్ల రాజేష్ సతీష్ నాగ వంశీ, అంజద్, యాకుబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# గణపసముద్రంలోగణపతి నిమజ్జనానికి ఏర్పాట్లు







## సీఐ సిహెచ్ కరుణాకర్ రావు

**అక్షర విజేత,గణపురం:** గణపురం మండల కేంద్రంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కర్ణాకర్ రావు, ఎస్సై రేఖ అశోక్ ఆధ్వర్యంలో గణపతి విగ్రహాల నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షిస్తూ నిమజ్జనాన్ని కొనసాగిస్తున్నారు.గణేష్ ని నిమజ్జనాల కోసం సుమారు 100కు పైగా గణేష్ విగ్రహాలు వస్తాయని చెప్పారు.గణపసముద్రంలో గణేష్ నిమజ్జన ప్రదేశంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లైటింగ్, సహాయక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ, రెవిన్యూ శాఖ,ఆర్ ఐ దేవేందర్ సింగరేణి సెక్యూరిటీ,జెన్కో సెక్యూరిటీ,రిస్క్ టీం సహాయంతో గణేశుని నిమజ్జనం చేయడం జరుగుతుందని తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిది

## పేదలను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది

## శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ మండలం లోని లబ్ధిదారులకు మంజూరైన 16 కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కు లను, 40 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలోని లబ్ధిదారులకు మంజూరైన 38 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని అన్నారు. ఆపద కాలంలో నిరుపేదలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ రాజేందర్ రెడ్డి, ఆర్టిఏ నెంబర్ జాఫర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బక్క యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, మంగలి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉందిడాక్టర్ల చేతుల్లో అన్నివేళలా పెట్టకండి

## మందులే ఆహారం కాకూడదు. ఆహారమే మందులవ్వాలి.

## ఇది హాస్యం కాదు.

## అల్ట్రా-మాడరన్ మెడికల్ సైన్స్!

**అక్షర విజేత ఖమ్మం:-** మీకు రెండు లేదా మూడు రోజుల పాటు జ్వరం వచ్చింది. మందులు తీసుకోకపోయినా, మీ శరీరం కొన్ని రోజుల్లోనే స్వయంగా తగ్గించుకోగలుగుతుంది. కానీ మీరు డాక్టర్‌ను సంప్రదించారు. డాక్టర్ మొదటినుంచే పలు టెస్టులు రాసేశారు. పరీక్షల్లో జ్వరానికి స్పష్టమైన కారణం కనపడలేదు. కానీ కొద్దిగా కొలెస్ట్రాల్ మరియు షుగర్ లెవల్స్ పెరిగినట్టు చూపించాయి ు ఇవి చాలా మందిలో సాధారణంగా ఉండే విషయాలే! జ్వరం తగ్గిపోయింది. కానీ ఇప్పుడు మీరు కేవలం జ్వరంతో ఉన్న వ్యక్తి కాదు. డాక్టర్ మీకు చెప్పారు: "మీకు కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంది. షుగర్ కూడా కొంచెం ఎక్కువగా ఉంది. అంటే మీరు ప్రీ-డయాబెటిక్! మీరు కొలెస్ట్రాల్ మరియు షుగర్ కంట్రోల్ చేసే మందులు వాడటం మొదలుపెట్టాలి." దీనితో పాటు అనేక ఆహార నియమాలు విధించబడ్డాయి. మీరు ఆహార నియమాలను కచ్చితంగా పాటించకపోయినా ు మందులు తీసుకోవడం మాత్రం మరిచిపోలేదు. మూడు నెలలు గడిచాయి. టెస్టులు మళ్లీ జరిగాయి. కొలెస్ట్రాల్ కొద్దిగా తగ్గింది. కానీ ఇప్పుడు మీ బిబీపీ కొంచెం పెరిగిపోయింది. ఇంకో మందు వచ్చేసింది ఇప్పుడు మీరు మూడు మందులు' వాడుతున్నారు. ఇవన్నీ విని మీకు 'ఆందోళన' పెరిగింది. "ఇంకా ఏమి జరుగుతుంది?" ఈ టెన్షన్ వల్ల మీరు లి'నిద్రలేమి'తో బాధపడడం మొదలుపెట్టారు. డాక్టర్ 'నిద్ర మాత్రలు' రాసేశారు ు ఇప్పుడు మందుల సంఖ్య నాలుగైంది. ఈ మందుల వలన మీకు అమ్లత (ఆసిడిటీ) మరియు జ్వాల (హార్ట్‌బర్న్) మొదలయ్యాయి.

**డాక్టర్ చెప్పారు:**

"ఆహారానికి ముందు ఖాళీ కడుపుతో గ్యాస్ టాబ్లెట్ తీసుకోండి." ఇప్పుడు మీ మందుల సంఖ్య ఐదు.ఆరు నెలల తర్వాత ఒకరోజు మీకు ఛాతీలో నొప్పి వచ్చి ఎమర్జెన్సీకి వెళ్లారు. పూర్తి చెకప్ చేసిన తర్వాత డాక్టర్ చెప్పారు: "మీరు సమయానికి వచ్చారు, లేకపోతే పరిస్థితి తీవ్రమయ్యేది." మరిన్ని టెస్టులు అవసరమయ్యాయి వెరిఫై చేసిన తర్వాత డాక్టర్ చెప్పారు: "ప్రస్తుతం ఉన్న మందులు కొనసాగించండి. కానీ గుండె కోసం ఇంకో రెండు మందులు వేసుకోవాలి. అలాగే ఎండోక్రినాలజిస్ట్‌ను కలవండి." ఇప్పుడు మీరు ఏడు మందులు వాడుతున్నారు. కార్డియాలజిస్ట్ సలహాతో, మీరు ఎండోక్రినాలజిస్ట్‌ను కలిశారు. ఆయన ఇంకో షుగర్ మందు మరియు థైరాయిడ్ టాబ్లెట్ చేర్చారు ు ఎందుకంటే థైరాయిడ్ లెవల్స్ కొద్దిగా ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. ఇప్పుడు మొత్తం తొమ్మిది




మందులు. ఇలా నెమ్మదినెమ్మదిగా మీరు అనారోగ్యంతో ఉన్నవారని నమ్మడం ప్రారంభించారు: గుండె రో దయాబెటిక్ నిద్రలేమి బాధితుడు గ్యాస్ సమస్యలు థైరాయిడ్ కిడ్నీ సమస్యలు ... ఇంకా చాలానేఎవ్వరూ మీకు చెప్పలేదు ు మీరు మెరుగైన మనోబలం, ఆత్మవిశ్వాసం మరియు జీవనశైలితో ఆరోగ్యంగా ఉండవచ్చని! దాని బదులుగా, మీకు పదే పదే చెప్పబడింది ు మీరు తీవ్రమైన రోగి, బలహీనుడు, విఫలమైన వ్యక్తి అని. ఆరు నెలల తర్వాత ఈ మందుల దుష్ఫలితాల వలన మీకు మూత్ర సంబంధిత సమస్యలు మొదలయ్యాయి.అదనంగా టెస్టులు చేశారు కిడ్నీ సమస్యలు ఉన్నట్టు అనుమానం వ్యక్తమైంది. డాక్టర్ మరిన్ని టెస్టులు చేశారు.

**రిపోర్ట్ చూసిన తర్వాత చెప్పారు:**

"క్రియాటినిన్ లెవల్స్ కొద్దిగా పెరిగాయి. కానీ ఆందోళన అవసరం లేదు ు మీరు మందులు క్రమంగా తీసుకుంటే సరిపోతుంది." ఇప్పుడు ఇంకో రెండు మందులు చేర్చారు. ఇప్పుడు మీరు పదకొండు మందులు తీసుకుంటున్నారు. మీరు ఇప్పుడు ఆహారంకంటే ఎక్కువ మందులు తీసుకుంటున్నారు, మరియు ఆ మందుల దుష్ప్రభావాల వలన మీరు మెల్లగా మరణం వైపు నడుస్తున్నారు. ప్రారంభంలో, మీరు జ్వరంతో డాక్టర్‌ను కలిసినప్పుడు, ఆయన ఇలా.. చెప్పి ఉంటే ఎలా ఉండేది? "ఎటువంటి భయం అవసరం లేదు. ఇది తేలికపాటి జ్వరమే. మందుల అవసరం లేదు. విశ్రాంతి తీసుకోండి, ఎక్కువగా నీళ్లు తాగండి, తాజా పండ్లు మరియు కూరగాయలు తినండి, ఉదయం వాకింగ్‌కి వెళ్లండి ు అంతే! మందులేమీ అవసరం లేదు!" కానీ అలా అయితే డాక్టర్లకు మరియు ఫార్మా కంపెనీలకు ఆదాయం ఎలా వస్తుంది?

**ముఖ్యమైన ప్రశ్న:**

డాక్టర్లు హై కొలెస్ట్రాల్, బీపీ, షుగర్, గుండె సమస్యలు, కిడ్నీ సమస్యలు అని ఎలా నిర్ణయిస్తారు? ఈ ప్రమాణాలను ఎవరు నిర్ణయిస్తారు?

**ఈ విషయాన్ని కొంచెం లోతుగా చూద్దాం:**

1979లో, దయాబెటిస్ గా పరిగణించే బ్లడ్ షుగర్ లెవల్ 200 మి గ్రామ/డిఎల్ అప్పట్లో ప్రపంచ జనాభాలో కేవలం 3.5%లి మాత్రమే టైప్-2 దయాబెటిక్‌గా గుర్తించబడ్డారు. 1997లో, ఇన్సులిన్ తయారీ సంస్థల ఒత్తిడితో, ఈ పరిమితి 126 మి గ్రా కి తగ్గించబడింది. దీంతో దయాబెటిక్ జనాభా 3.5% నుండి 8%కి పెరిగింది ు అంటే 4.5% మంది అసలైన లక్షణాలు లేకుండానే రోగులుగా మారిపోయారు. 1999లో, డబ్లు ఎచ్ వో దీనిని అధికారికంగా ఆమోదించింది. ఇన్సులిన్ కంపెనీలు భారీ లాభాలు ఆర్జించాయి. మరిన్ని ఫ్యాక్టరీలు నెలకొల్పాయి.2003లో, అమెరికన్ దయాబెటిస్ అసోసియేషన్ (అడా) ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ లెవల్‌ను 100 మి.గ్రా.గా పేర్కొంది ు దీన్ని ప్రీ-దయాబెటిక్‌గా తీసుకున్నారు. దాంతో 27% జనాభా దయాబెటిక్‌గా మారిపోయారు ఎటువంటి అసలు కారణం లేకుండానే. ప్రస్తుతం ada ప్రకారం, భోజనం తర్వాత బ్లడ్ షుగర్ 140 మి గ్రా అయినా దయాబెటిస్ గా పరిగణిస్తున్నారు. దీని వల్ల ప్రపంచ జనాభాలో సుమారు 50% మంది దయాబెటిక్ లు అయిపోయారు ు కానీ వారిలో చాలామంది వాస్తవానికి ఆరోగ్యంగా ఉన్నవారే! భారత ఫార్మా కంపెనీలు దీన్ని ఇంకా తగ్గించే ప్రయత్నంలో ఉన్నాయి ు అంటే ఎచ్ బి ఏ 1సి 5.5% అని స్టాండర్డ్ పెట్టాలని చూస్తున్నారు, తద్వారా మరింత మందిని రోగులుగా మలచి మందుల అమ్మకాలు పెంచడం. చాలా నిపుణుల అభిప్రాయం ప్రకారం ఎచ్ బి ఏ 1సి 11% వరకు కూడా దయాబెటిస్‌గా పరిగణించాల్సిన అవసరం లేదంటారు.

**మరో ఉదాహరణ:**

2012లో, ఒక పెద్ద ఫార్మా కంపెనీకి %వి%3 బిలియన్ జరిమానా వేసింది యూఎస్ సుప్రీం కోర్టు. 2007-2012 మధ్యకాలంలో వారి దయాబెటిస్ మందు గుండెపోటు వచ్చే అవకాశాన్ని 43% పెంచింది అనే ఆరోపణ. ఆ కంపెనీ ఇది ముందుగానే తెలుసుకుని కూడా దాచేసింది ు లాభాల కోసమే. ఆ సమయంలో వారు %వి%300 బిలియన్.లాభం పొందారు. ఇదే ఈరోజు "అధునాతన వైద్య విధానం"! ఆలోచించండి%ొ% ఆలోచించడం మొదలుపెట్టండి. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది. డాక్టర్ల చేతుల్లో అన్నివేళలా పెట్టకండి. మందులే ఆహారం కాకూడదు. ఆహారమే మందులవ్వాలి.

# గణపురం మండలంలో మున్నూరు కాపు సంఘం సభ్యత్వాలు నమోదు

**అక్షర విజేత ,గణపురం :** గణపురం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్ పిలుపుమేరకు మున్నూరుకాపు రాష్ట్ర కార్యదర్శి జంగిలి శ్రీనివాసరావు పటేల్, గణపురం మండల కేంద్రం లో బోట్ల శ్రీనివాస్ పటేల్ అధ్యక్షతన రామాలయం లో సమావేశం ఏర్పాటు చేసారు. ఇట్టి సమావేశంలో జంగిలి శ్రీనివాసరావు పటేల్ పాల్గొని సభ్యత్వ నమోదును ప్రారంభించారు. రాష్ట్రము లో మున్నూరు కాపులందరూ సభ్యత్వంతీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుప్పాల దీపక్ పటేల్, బోట్ల శ్రీనివాస్ పటేల్ ,చాతారాజు భాస్కర్ పటేల్ ,బోట్ల గణేష్ పటేల్ ,పత్యం ప్రభాకర్ పటేల్, రవిపటేల్, దేవ గణేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# ఏకదంతుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి శంభీపూర్ క్రిష్ణ



**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గాగిల్లాపూర్ తాండాలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం బంజారా యూత్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రజలందరిపై విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి. యువత భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనాలు నిర్వహించాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ కొర్ర శంకర్ నాయక్, 27వ వార్డు ప్రెసిడెంట్ కొర్ర అమర్ సింగ్ నాయక్, సీనియర్ నాయకులు భిక్షపతి నాయక్, మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ, స్థానిక నాయకులు ప్రవీణ్ నాయక్, ప్రసాద్, యాదగిరి, విజయ్, మోహన్, నర్సింగ్, శంకర్,కుమార్, భాను, మహేందర్, వంశీ, జగదీష్ తో పాటు అసోసియేషన్ సభ్యులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాజులు స్త్రీకి సౌభాగ్యానికి సాంప్రదాయాలకు ప్రతీక

## గ్రామాల్లో గాజుల సందడి

**అక్షరవిజేత,రాయికల్:** మహిళలు గాజులు ధరించడం అనేది భారతీయ సంస్కృతిలో సౌభాగ్యం ఆరోగ్యం సాంప్రదాయాలకు ప్రతీక అని మహిళమణులు అన్నారు. గ్రామాల్లో పల్లెసంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా గాజుల పండుగ సందడి ఇప్పుడు కొత్త ఉత్సహాన్ని సంతరించుకుంది. రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో చిన్నా- పెద్ద అనే తేడా లేకుండా మహిళలు,చిన్నారులు ఒక చోట చేరి వేడుకలను పండగ వాతావరణంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు ఒకరికొకరు రంగురంగుల గాజులు వేసుకొని సంస్కృతి ప్రతిబింబించేలా పసుపు, కుంకుమలు అందించుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం మహిళలు మాట్లాడుతూగాజులు స్త్రీకి సౌభాగ్యానికి శక్తికి శారీరక ఆరోగ్యానికి సౌందర్యాన్ని పెంచే ఆభరణం పురాతన భారతీయ సంస్కృతి సాంప్రదాయంలో గాజులు, కంకణాలు ధరించడం పై మతపరమైన ఆచార సాంప్రదాయం ముడిపడి ఉందని, ఆడవారిని లక్ష్మీదేవి స్వరూపంగా భావించడం వల్లే స్త్రీ చేతులకు నిండు గాజులు వేసుకోవడం వల్ల ఇంట్లో శ్రేయస్సు కలుగుతుందని తెలుపుతూ ముత్తైదువతనానికి సంకేతంగా భావిస్తామని,జీవితంలో ఆనందం సుఖం కలగాలని మహిళ భక్తులం అమ్మవార్లకు(దేవతలకు)గాజులు సమర్పిస్తామన్నారు. చిన్నారుల నుండి మొదలుకొని పెద్దల వరకు ఒకరికొకరు గాజులు వేసుకొని పల్లె సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా వేడుకలు నిర్వహించారు.



# హరీరామకృష్ణ ఆధ్వర్యంలో యూనియన్ కొమురయ్య 29వ వర్ధంతి



**అక్షర విజేత రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ సిహెచ్ పి లో పిట్ సెక్రటరీ హరీరామకృష్ణ ఆధ్వర్యంలో యూనియన్ కొమురయ్య 29వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎఐటియుసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ లింగయ్య సెంట్రల్ సెక్రటరీ అక్బర్ ఆలీ హాజరై మనుబోతుల కొమురయ్య సహించిన హక్కులను కార్మికులకు వివరించారు కార్మికులకు పెన్షన్ ప్రదాత మహిళా కార్మికులను అండర్ గ్రౌండ్ దింపకుండా చట్ట ప్రకారం సర్ఫేస్ లో ఉండాలని అందరికీ పెట్టించారు కోల్ ఇండియా లో లేనివిధంగా సింగరేణిలో అందరికి ఒక ఇంక్రిమెంట్ ఎక్కువ వచ్చేలా చేశారు క్యాడర్ స్కీమ్ ఇప్పించారు సింగరేణిలో ఇంకా అనేక హక్కులు సాధించారు చెప్పుకుంటూపోతే చాలా ఉన్నాయి అని అన్నారు కంపెనీ నష్టాల బారిన పది బిఫర్ లోకి పోయినప్పుడు కార్మికులను అందరినీ ఏకం చేసి కంపెనీని లాభాల బాటలో కి తెచ్చారు అని కొనియాడారు యూనియన్ కొమురయ్య గా కార్మికుల మదిలో కొలువై ఎప్పటికీ కొలువై ఉంటారు అన్నారు ఈ కార్యక్రమం లో సిహెచ్ పి పిట్ కమిటీ సభ్యులు సిరాజ్ ,శ్రీధర్,కృష్ణ స్వామి,నరేంద్ర,శ్రీనివాస్,చంద్రు,కిషోర్ కుమార్, కోటేశ్ , జె శ్రీనివాస్,మల్లమ్మ,చిలకమ్మా,రక్షిత, పద్మ,కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నెంటూర్ గ్రామ భక్తులను సన్మానించిన రామకోటి రామరాజు

మట్టి గణపతిలో నెంటూర్ గ్రామం ఆదర్శం

గణపతి నిమజ్జనంలో పల్లకి సేవా వీరి ప్రత్యేకత

రామకోటి రామరాజును సన్మానించిన భక్త బృందం



**అక్షర విజేత గజ్వేల్ :** మట్టి గణపతిని ప్రతిష్టించడంలో ఎన్నో గ్రామాలను నేడు నెంటూర్ గ్రామం ఆదర్శనంగా నిలుస్తుందని శుక్రవారం రోజు వర్గల్ మండలంలోని నెంటూర్ హనుమాన్ భక్త బృందం వారిని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న కళారత్న సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెంటూర్ గ్రామానికి ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. గత కొన్ని సంవత్సరాలనుండి ప్రతి సంవత్సరం మట్టి గణపతిని ప్రతిష్టించడమే కాకుండా నిమజ్జన సమయంలో గ్రామ భక్తులందరు కలిసి పల్లకిలో గణపతిని ఊరేగిస్తూ భగవన్నామ స్మరణతో భజన చేస్తూ గ్రామ పురవీదుల గుండా మంగళహారతులతో గణపతిని నిమజ్జనం చేయడం అన్నది వీరి ప్రత్యేకత అన్నారు. అందరు కలిసి చేసే గొప్ప పండుగ గణపతి పండుగా అని నేడు యావత్ భక్త బృందానికి తెలియజేశారన్నారు. హనుమాన్ భక్త బృందం వారు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికంగా మమ్మల్ని గుర్తించి ప్రోత్సాహించడం రామకోటి రామరాజు నిర్విరామ రామభక్తి అమోఘం అని కోనియాడారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్త బృందం ప్రతినిధులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనోత్సవ మార్గ పరిశీలన

బాసర, ఉమ్మడి బ్రిడ్జి, బోధన్, బోర్గాం ప్రదేశాలను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలో గణేష్ నిమజ్జనం శోభయాత్ర సురక్షితంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగా జిల్లా అధికారులు, పోలీసులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. నిజామాబాద్ నగరంలోని వినాయక విగ్రహాలను మండపాల నిర్వాహకులు ప్రధానంగా బాసర గోదావరికి తీసుకెళ్లి నిమజ్జనం చేయడంతో ఆవైపు ఎక్కువగా ట్రాఫిక్ ను నియంత్రించేందుకు పోలీసు యంత్రాంగం పకడ్బందీఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా శు క్రవారం ఉమ్మడి బ్రిడ్జి, బోధన్, బోర్గాం తదితర ప్రదేశాలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జరిగేందుకు పోలీస్ శాఖ విస్తృతమైన బందోబస్తు ఏర్పాట్లు చేసింది. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గణేష్ విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా పరంగా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని పౌరులందరినీ వినమ్రంగా కోరుతున్నాము. ప్రజలందరూ పోలీసులకు సహకారాన్ని అందించాలని, ఏవైనా అత్యవసర పరిస్థితుల్లో 100 డయల్ నంబర్‌కు కాల్ చేయాలని, లేదా సమీప పోలీసులను సంప్రదించాలని సిపి సూచించారు. ఈ పవిత్ర వేడుకను సురక్షితంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏసీపీలు, సిఐలు, ఎస్సైలు బందోబస్తు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# డీజీలపై ఇబ్రహీంపట్నం పోలీస్ ఉక్కు పాదం

డీజే ఆపరేటర్, ప్రోగ్రాం ఆర్గనైజర్ పై కేసు నమోదు.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో త్రిశక్తి నగర్ లో గురువారం రాత్రి అందాజు 11 గంటలకు ఏకదంతా యూత్ అసోసియేషన్ పై నిబంధనలకు విరుద్ధంగా డీజే ని వినాయక నిమజ్జనానికి ఉపయోగించడంతో డీజే ఆపరేటర్ అయినా ఆరుట్లకు చెందిన శ్రీనివాస్ తో పాటు ప్రోగ్రాం ఆర్గనైజర్ పై పోలీస్ విధులకు అడ్డుకున్నందుకు, డీజే వినియోగించడం పై ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి, స్పీకర్లను, ఆమ్లిఫైర్లను స్వాధీనపరుచుకున్నారు. ఈ సందర్భంగా సీఐ ఇబ్రహీంపట్నం మాట్లాడుతూ డీజే వినియోగించడం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు చాలా రకాల అనారోగ్య సమస్యలు వస్తున్నాయని వీటిని వినియోగించడం పై నిషేధం ఉంది. కావున కావున వినాయక నిమజ్జనంలో డీజే వినియోగిస్తే ఆర్గనైజర్ తో పాటు డీజే ఆపరేటర్ పై కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు. డీజే వద్దు గణేష్ ముద్దు అనే నినాదంతో మన సాంప్రదాయాలను గౌరవిస్తూ నిమజ్జనం చేసుకోవాలని సూచించారు.

# వైభవంగా వినాయక నిమజ్జనం..

ఒక లక్ష 36,666 రూపాయలు పలికిన గణేష్ లడ్డు.



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్.. తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు అందుకున్న వినాయకులను తిరుమలాపూర్ చెరువులో వైభవంగా నిమజ్జనం చేశారు.. మాధవ నగర్ కాలనీలో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద గణేష్ లడ్డూను వేలం పాట వేయగా మేడ్చల్ కు చెందిన గజం సాయికిరణ్ వేలం పాటలో ఒక లక్ష 36, 666 రూపాయలకు లడ్డూ తీసుకున్నాడు. ఆయా కుల సంఘాలు.. యువజన సంఘాలు. దేవాలయాలలో తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న వినాయకులను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై ఉంచి భక్తులు పట్టణ పురవీధుల గుండా భజనలు కీర్తనలు చేస్తూ.. భాజా భజంత్రీల మధ్య యువకులు నృత్యాలు చేస్తూ తిరుమలాపూర్ చెరువులో నిమజ్జనం చేశారు.. నిమజ్జనం కోసం అధికారులు పోలీసు బృందం తిరుమలాపూర్ చెరువు వద్ద ప్రత్యేకంగా క్రేన్ ఏర్పాటు చేశారు.

# మండల స్థాయి పోటీలో ప్రతిభ చాటిన శివార్ వెంకటాపూర్ విద్యార్థులు




**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించినటువంటి ఎస్జీఎఫ్ గేమ్స్ లో భాగంగా ఎంపియుపిఎస్ శివార్ వెంకటాపూర్ విద్యార్థులు అండర్ 14 బాలుర మరియు బాలికల విభాగంలో ద్వితీయ బహుమతి రావడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూచి రెడ్డి పాఠశాలకు రెండు ద్వితీయ బహుమతులు రావడం చాలా ఆనందంగా ఉందని మరింత కష్టపడి విద్యార్థులు వచ్చే ఎస్జీఎఫ్ గేమ్స్ వరకు మండలంలో ప్రథమ స్థాయిలో నిలిచే విధంగా కృషి చేయాలని తెలపడం జరిగింది.మండల పిఆర్ టీయు ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడాలతో పాటు విద్యలోనూ రాణించాలని క్రీడలు విద్యార్థులలో,క్రమశిక్షణను,మానసిక దృఢత్వాన్ని పెంచుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కొత్త నరేందర్ రెడ్డి, ముత్తయ్య, సృజన,పద్మజా, మధు,విద్యార్థులకు అభినందనలు తెలియజేయడం జరిగింది.

# బొబ్బిలి వీధి గల్లీ గణేష్ మండలిలో ఆకట్టుకున్న మహిళల వేడుక







మహిళలు కబడ్డీ, ఖో ఖో, దాండియా, డాన్స్ లతో సందడి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** స్నేహితుల గాజులు అనేది స్త్రీలు తమ స్నేహితులతో కలిసి గాజులను మార్చుకుంటూ, గోరింటాకు పెట్టుకుని, కలిసి భోజనాలు చేసుకుంటూ జరుపుకునే ఒక సాంఘిక సంబరాన్ని సూచిస్తుంది. ఈ సంబరాలు స్నేహబంధాలను పదిలం చేసుకుని, వాటిని ఒక దృఢమైన బంధంగా మార్చుకోవడం ఈ సంబరం ముఖ్య ఉద్దేశ్యం. ఇది స్నేహం ఎప్పుడూ విడిపోని బంధం అని గుర్తు చేస్తుంది. నిజామాబాద్‌లోని బొబ్బిలి వీధి లో గల్లీ గణేష్ మండలి ప్రాంగణంలో ఈ సంబరాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం ఆటపాటలతో కోలాహలంగా గాజుల సంబరాన్ని చేసుకొని మురిసిపోయారు. మహిళలు కబడ్డీ, ఖో ఖో, దాండియా, డాన్స్ లలో



ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాధిక, సాధన, హర్షిత,రంజిత, లత, స్వప్న, స్రవంతి, వెన్నెల, నవనీత, శ్రావ్య, కాజోల్, అక్షర, లావణ్య, అరుణ, కవిత, కమల గల్లీ వాసులు పాల్గొన్నారు.

# మంచిర్యాల ఆధ్యాత్మిక కేంద్రం గా విలసిల్లాలి....

డీ సీ పీ భాస్కర్..

కన్నుల పండువ గా అంజనీ పుత్ర గణ నాథుని నవరాత్రుల వేడుకలు....

**అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:** మంచిర్యాల జిల్లా వినాయక చవితి వేడుకల సందర్భంగా ఆధ్యాత్మిక కేంద్రం గా, శాంతి యుతంగా నిమజ్జన వేడుకలు నిర్వహించుకోవాలని డీసీపీ భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని వంద ఫీట్ల రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వినాకయ కుని మండపం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డీసీపీ నీ అంజనీ పుత్ర ఎస్టేట్స్ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా ఆధ్యాత్మిక కేంద్రం గా విలసిల్లి శాంతి, ఐక్యత తో పండుగ లో నిర్వహించుకోవాలన్నారు. తెలంగాణ పండుగలు మన సంస్కృతికి అద్దం పడతాయని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గా ప్రతి పండుగ ను వేడుక గా నిర్వహించుకుని మధుర జ్ఞాపకాలుగా మలచుకోవాలన్నారు. అనంతరం అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ వంద ఫీట్ల రోడ్డు వద్ద వినాయకుని ఏర్పాటు చేసిన నాటి నుంచి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని, వారి సహకారం, ఆశీర్వాద బలం తో సేవాకార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తు వినూత్న కార్యక్రమాలు చేపడుతూ విజయవంతంగా దూసుకు వెళు_న్నామన్నారు. అనంతరం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులను శాలువాతో సత్కరించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమం లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం, డైరెక్టర్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హిందూ పండుగలపై ఆంక్షలు ఎత్తివేయాలి



అర్బన్ ఎమ్మెల్యే





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రుద్రుర్ లోని సర్వజనిక్ గణేష్ మండలి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన హెూమం, పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా హిందువుల ఐక్యతకు చిహ్నంగా నిలుస్తున్న రుద్రూర్ సర్వజనిక్ గణేష్ మండలిని వారిని అభినందించారు. కుల, జాతీ వైషమ్యాలు లేకుండా హిందువులు ఏకం అవ్వాలని ఆశించిన బలగంగాధర్ తిలక్, ఛత్రపతి శివాజీల కల సాకారం చేయాల్సిన బాధ్యత యువతపై ఉందని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హిందువుల పట్ల చిన్నచూపు చూస్తుందని ధ్వజమెత్తారు, హిందూ పండుగలు వస్తే రాష్ట్రంలో ఆంక్షలు పెట్టడం సరైన పద్ధతి కాదని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు ఎత్తివేసి పరిమితికి లోబడిన సౌండ్ సిస్టంకు అనుమతి ఇవ్వాలని అలాగే ప్రశాంత వాతావరణంలో జరిగే శోభయాత్రలకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. హిందువుల ఐక్యత ఈ తొమ్మిది రోజులే కాకుండా భవిష్యత్ లో హిందూ సమాజానికి, హిందూ ధర్మానికి ఎటువంటి ఆపద వచ్చిన హిందువులంత ఐక్యతతో జాయించాలి అన్నారు. అనంతరం పలు మండపాలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆగమయ్య గురుస్వామి, ధన్ పాల్ శ్రీనివాస్, పార్షి రాజు, ఎంసాని రవి, చెన్న గంగరత్నం, లభిశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జనరల్ ఆసుపత్రిలో రోగులకు సదుపాయాలు కల్పించాలి

ఆసుపత్రి సూపరిండెంట్ తో కాంగ్రెస్ మైనారిటీ నాయకులు







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా జనరల్ ఆసుపత్రిలో రోగులకు సదుపాయాలు కల్పించాలని ముఖ్యంగా రోగులకు అత్యవసరమైన లిఫ్ట్ సౌకర్యం మెరుగుపరచాలని అలాగే పారిశధ్యపనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరిండెంట్ తో మాట్లాడి సమస్యలు వివరించినట్లు కాంగ్రెస్ పార్టీ మైనారీటీ నాయకులు షేక్ జాఫర్, ఎం.ఏ. ఖయ్యూమ్ తదితరులు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ ను కలసి వివరించినట్లు వారు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేయని లిఫ్ట్‌ల సమస్యపై వివరించామని, ఈ సమస్య కారణంగా రోగులు, వృద్ధులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని వారు తెలిపారు. అదేవిధంగా ఆసుపత్రిలోని ప్రసాధాల గదులు (టాయిలెట్లు) శుభ్రంగా లేకపోవడం కూడా రోగులు వారి సహాయకులకు ఇబ్బందులు కలిగిస్తున్న విషయం ప్రస్తావించబడింది. చర్చ సమయంలో మొహమ్మద్ అలీ షబ్బీర్ వెంటనే ఆసుపత్రి సూపరింటెండెంట్ కు ఫోన్ చేసి, ఈ విషయాలపై తాము వ్యక్తిగతంగా ఆయనను కలిసి మాట్లాడాలని ఆదేశించారు. ఆయన సూచన మేరకు తాము షేక్ జాఫర్, ఎం.ఏ. ఖయ్యూమ్, షేక్ అన్వర్, సయ్యద్ షకీల్ తో కలిసి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కలిసి సమస్యలపై వివరంగా చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఆసుపత్రిలో లిఫ్ట్‌లు త్వరగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి పరిశుభ్రత, ముఖ్యంగా టాయిలెట్లు శుభ్రంగా ఉండేలా సరైన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు.

# అన్నిధానాల కన్న అన్నదానం గొప్పది

బార్ అసోసియేషన్ కౌన్సిల్ సభ్యులు రాజేందర్ రెడ్డి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అన్నిధానాల కన్న అన్నదానం చేయడం చాలా సంతోషం కలిగిస్తుందని, నగరమంతా ప్రజలు ఎంతో ఆనందోత్సహాల మధ్య భక్తిశద్దలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు సంప్రదాయబద్దంగా జరుపుకుంటున్నారని బార్ అసోసియేషన్ కౌన్సిల్ సభ్యులు రాజేందర్ రెడ్డి అన్నారు. స్థానిక గుమస్తా కాలనీ శ్రీ శ్రీ శ్రీ దుర్గాదేవి ఆలయం నందు గణేష్ నవరాత్రుల సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఆలయం వద్ద ఉదయం నుంచి ఆలయ అర్చకులు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో హెూమం, అమ్మవారి అభిషేకం, గణపతి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బార్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నిధానాల కన్న అన్నదానం చేయడం చాలా సంతోషం అన్నారు నగరం లో ఎక్కడ చుసిన గణేష్ ఉత్సవాలు ఘమండంగా జరుగుతున్నాయి అన్నారు ప్రజలంతా సంతోషంగా ఉంటూ సనాతన ధర్మాన్ని కాపాడాలని అన్నారు అమ్మవారి ఆలయానికి రాగానే ఒక మధుర అనుభూతి లభిస్తుంది అన్నారు దుర్గాదేవి ఆలయానికి అన్ని విధాలా సహకరిస్తా అని వారు తెలిపారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రాజేందర్ రెడ్డి ని సన్మానించారు ఈ కార్యక్రమం లో ఆలయ అధ్యక్షులు ఆమందు విజయ్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి బోడికే బాబురావు కోశాధికారి ధాత్రిక వేణుగోపాల్, లవంగ సదశివా, గౌరవ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులు గంగోనె అనిల్, కిషన్, కార్యదర్శి అమందు రాజేష్, అమందు వెంకటేష్, ధాత్రిక రాజేందర్,గంగోనె శ్రీనివాస్, ధాత్రిక ప్రవీణ్,గణేష్ కమిటీ ప్రధాన కార్యదర్శి అఖిల్ రాజ్, హరీష్, శివ కుమార్,కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# వేలంపాటలో గణనాథుని లడ్డు దక్కించుకున్న బూడిద వెంకటేష్

వరుసగా మూడోసారి లడ్డు దక్కినందుకు ఆనందంలో బూడిద వెంకటేష్ వారి కుటుంబ సభ్యులు..



**అక్షర విజేత, కాప్రా జవహర్ నగర్ :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, 28 వ డివిజన్ మదర్ థెరిస్సా కాలనీలో నిర్వహించిన 9 రోజులు భక్తి శ్రద్ధ లతో నిత్య పూజాలందున్న గణపతి వద్ద లడ్డు వేలం పాట నిర్వహించడం జరిగింది. ఈ వేలంపాటలో అనేకమంది పాల్గొనడం జరిగింది. అంతమంది పాల్గొన్నా గాని ఆ దేవుడి కృపతో బూడిద వెంకటేష్కి ఆ గణనాథుని లడ్డు దక్కింది. ఇందులో బూడిద వెంకటేష్ పాట 57.116. యాభై ఏడువేల నూట పదహారు రూపాయలు పాట పాడి వెంకటేష్ %ఽ% ఫ్యామిలీ గణపతి 11.కేజీల లడ్డు దక్కించు కున్నారు. బూడిద వెంకటేష్ మాట్లాడుతూ మూడవ సారి గణనాధుని లడ్డు దక్కడం ఆనందంగా ఉందన్నారు జవహర్ ప్రజలు బస్తీ వాసులందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని గణపతి నీ ప్రార్థించారు.

# తెలంగాణ జల స్ఫూర్తికి కాంగ్రెస్ అపకీర్తి

కేసీఆర్ పై విచారణ రాష్ట్ర ఆత్మగౌరవానికే తలవంపు

కాళేశ్వరం జల సింగారం తెలంగాణ కొంగు బంగారం

రేవంత్, మోడీ, చంద్రబాబు కుయుక్తులను ఎండగడతం

బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి ప్రపంచమే అబ్బురపడేలా లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చిన తెలంగాణ జల స్ఫూర్తికి కాంగ్రెస్ ప్రభుత్వం అపకీర్తి తెస్తోందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. తెలంగాణ సజీవ జల దృశ్యాన్ని అదృశ్యం చేసేలా కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని, లక్షల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని నీలాపనిందలు వేసి కేసీఆర్ పై సీబీఐ విచారణ కోరడం రాష్ట్ర ఆత్మగౌరవానికే తలవంపు అని ఆయన శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరం జల సింగారం తెలంగాణ కొంగుబంగారమని ఆయన అభివర్ణించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ లు సృష్టించిన అపోహలను అనేక వేదికల ద్వారా తొలగించినా అదేపనిగా విషం కక్కుతున్నారని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేదని అర్థమై తాజాగా సీబీఐ విచారణ అంటూ సరికొత్త మోసానికి తెరదీశారని ఆయన ఎద్దేవా చేశారు. ఆది నుంచి తెలంగాణ విలన్ పాత్ర పోషించిన కాంగ్రెస్ నేతలు కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పాలన చూసి కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. తడారి ఎడారిగా మారిన తెలంగాణ భూములు పచ్చ బారెలా చేసిన కాళేశ్వరం జలధారలు చూసి కాంగ్రెస్ నాయకుల కళ్లు ఎర్రబారుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం బాగుపడటం ఓర్వలేని ద్రోహులంతా ఒక్కటై కేసీఆర్పై కక్ష గట్టారని జీవన్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చి దశాబ్దాల కల నెరవేర్చడమే కాక అద్భుతమైన పాలనతో అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్పై కక్ష సాధింపులకు పాల్పడటం సిగ్గుచేటని అయన ధ్వజమెత్తారు. పచ్చని తెలంగాణను మళ్లీ ఎండబెట్టే కుట్రలు చేస్తున్నారని, తెలంగాణ కు దక్కాల్సిన నీటిని ఆంధ్రప్రదేశ్ కు తరలించే ఎజెండా తో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. రేవంత్, మోడీ, చంద్రబాబు కుయుక్తులను ఎండగడతం, కేసీఆర్ జోలికొస్తే తెలంగాణ ప్రజలు తిరగబడుతారు అని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ కుట్ర రాజకీయాలను ఎదుర్కోవడానికి ప్రజలతో కలిసి మహాయుద్ధం చేయడానికి గులాబీ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని జీవన్రెడ్డి పేర్కొన్నారు.

## కాప్రా లో ఎన్ ఎన్ బి సి అసోసియేషన్ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాధ వితరణ





ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్గిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్ తదితరులు..

**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్-మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ మరియు నాయక్ నగర్ బంజారా కాలనీ అధ్యక్షురాలు పార్వతి నాయక్ ఈరోజు కాప్రా డివిజన్ లోని నాయక్ నగర్ బంజారా కాలనీ నగర్ లో ఎన్ఎన్బిసి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నిర్వాహకులు అతిథులకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ- నాయక్ నగర్ బంజారా కాలనీ ఎన్ ఎన్ బి సి యూత్ అసోసియేషన్ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారని, ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానిక ప్రజలు భారీగా విచ్చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారన్నారు. ఎన్ ఎన్ బి సి యూత్ అసోసియేషన్ సభ్యుల సామజిక కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భక్తి శ్రద్ధలతో డివిజన్ ప్రజలు వినాయక పండుగ జరుపుకోవాలని తెలిపారు. ఈ సంధర్భాంగా- వినాయక చవితి పర్వదినములలో భక్తులకు అన్న ప్రసాద వితరణ పుణ్య కార్యక్రమంలో సేవ చేసే అవకాశం కల్పించిన నాయక్ నగర్ బంజారా కాలనీ ఎన్ ఎన్ బి సి యూత్ అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. కుల మతాలకతీతంగా ఐకమత్యంగా సామజిక సేవా కార్యక్రమాలలలో యూత్ అసోసియేషన్ సభ్యులు చురుకుగా పాల్గొంటారని, వారి సేవలు మరింత విస్తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా నాయక్ నగర్ బంజారా కాలనీ అధ్యక్షురాలు పార్వతి నాయక్, కాలనీ సభ్యులు:-వాణి, కోమ, బుజ్జి, బీన,సతీష్,సుమన్, బాలాజీ, నర్శిమా తదితరులు పాల్గొన్నారు.

## తెల్లం వెంకట్రావు స్వయం బాబు రావులపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర సేవాలాల్ సేన ప్రధాన కార్యదర్శి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్రనాయక్ చౌహాన్

**అక్షర విజేత, దుండిగల్ :-** బంజారాలను లంబాడాలను ఎస్టీ రిజర్వేషన్ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్న భద్రాచలం ఎమ్మెల్యే తెలివి లేని తెల్లం వెంకట్రావు సోయలేని స్వయం బాబురావు వారి పై వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రామచంద్రనాయక్ డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ లేని అంశంపై తీసుకువచ్చి కులాల మధ్య జాతుల మధ్య ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి ప్రయత్నం చేస్తున్న మాజీ ఎంపీ సోయం బాబూరావు భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావుపై పలికి పనికిమాలిన ప్రయత్నం వెంటనే మానుకోవాలని లంబాడ, బంజారా, సుగాలి ప్రజల జాతి మనోభావాలు దెబ్బతిస్తే తీవ్రమైన పరిమాణాలను ఎదురుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎస్టీ జాబితాల నుండి తొలగించలన డిమాండ్ ను సుప్రీంకోర్టులో చేసిన పిటిషన్ను వెంటనే వెనక్కి తీసుకొని బంజారాలకు క్షమాపణ చెప్పాలని ఆయన కోరారు. వీరి వల్ల కాంగ్రెస్ పార్టీకి నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, మరియు టీపిసిసి ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కోరారు. వీరిద్దరి వల్ల కాంగ్రెస్ పార్టీ కి చెడ్డ పేరు వస్తుందని తక్షణమే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరారు. బంజారా, లంబాడి, సుగాలి జాతుల్ని ఒకటే ఇలాంటి కుట్రను తిప్పికొట్టాలని రామచంద్రనాయక్ అన్నారు రాజ్యాంగబద్ధంగా చట్ట సవరణ చేసి రాష్ట్రపతి ,గవర్నర్ ఆముదం పొంది 1956 నుండి 1976 మధ్య అప్పటి మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ ఆర్టికల్ 342ను సవరించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చింది. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని చట్టసవరణను అగౌరపరుస్తూ బంజారా మనోభావాలను దెబ్బతీస్తూ చేసినటువంటి పనికిమాలినమైన చర్యను తక్షణమే మానుకోవాలని బంజారా ప్రజలను వెంటనే క్షమాపణ కోరాలని రామచంద్రనాయక్ డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో గిరి సింగ్ నాయక్, రాజు నాయక్, రమేష్ నాయక్, బాల్ సింగ్ నాయక్, వినోద్ నాయక్, శ్రీకాంత్ నాయక్, అశోక్ నాయక్, మధు నాయక్, శౌర్య నాయక్ ప్రేమ్ సింగ్ నాయక్ మరియు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు



## శ్రీ భవానీ సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక



**రాయికల్ సెప్టెంబర్:** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ శ్రీ భవానీ సేవా సమితి నూతన కార్యవర్గాన్ని శుక్రవారం రోజున సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షుడుగా రాయిల్ల జనార్ధన్,ముఖ్య సలహాదారుడుగా గంగాధరి సురేష్, నూతన అధ్యక్షుడుగా శ్రీగద్దె సుమన్ ,ఉపాధ్యక్షులుగా కొయల్ కర్ వినోద్,తొగిటి రవితేజ, ప్రధాన కార్యదర్శి మోర శశికాంత్,కోశాధికారిగా గట్టు నవీన్ కుమార్ , సంయుక్త కార్యదర్శిలుగా దువ్వాక కృష్ణ చైతన్య,శ్రీ గద్దె శ్రావణ్ కుమార్,కార్యవర్గ సభ్యులు పారిపెల్లి శివ ప్రసాద్,కటుకం శివ కుమార్,గట్ల తరుణ్,కొరల్ కర్ ప్రవన్,కుంబలకర్ వెంకటేష్,కట్టెకొల అకిలేష్ లను ఏకగ్రీవంగా శ్రీ భవానీ సేవా సమితి సభ్యులు అందరు ఎన్నుకున్నారు.

## ఉపాధ్యాయులు-జాతి నిర్మాతలు

టీచర్ వైద్య శ్రీనివాస్ శర్మను సన్మానించిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



**అక్షరవిజేత,పాపన్నపేట :** ప్రముఖ వ్యాఖ్యాత-ఉపాధ్యాయులు వైద్య శ్రీనివాస్ శర్మను సన్మానించిన హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు లు సన్మానించారు. రామరావు దేశ్ పాండే సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వైద్య శ్రీనివాస్ శర్మను సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ ఉపాధ్యాయులే జాతి నిర్మాతలని, ఉపాధ్యాయుల ద్వారానే జాతి నిర్మాణం జరుగుతుందని అభివర్ణించారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ భావి భారత పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు.

## నియోజకవర్గం ఏంఎస్

పి ఇంచార్జీ గా గడ్డం వెంకటేష్లి



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలో పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జగదేవపూర్ మండలం లోని చాట్ల పల్లి గ్రామానికి చెందిన గడ్డం వెంకటేష్ ను గజ్వేల్ నియోజకవర్గం ఎమ్ఎస్ పి ఇంచార్జీగా గడ్డం వెంకటేష్ మాదిగని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ మంద కుమార్, జిల్లా అధ్యక్షులు ముక్క పల్లి కనకరాజు , రాష్ట్ర ఎం ఎస్ పి కార్యదర్శి సామ్రాట్ ప్రకాష్ సిద్దిపేట జిల్లా కో ఇన్చార్జ్ మల్లి గారి యాదగిరి, ఎంఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి సుంచు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## తరగతి గదిలోని దేశ భవిష్యత్

ఘనంగా శ్రీవిద్య పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు




**అక్షరవిజేత,పాపన్నపేట :** తరగతి గదిలో దేశ భవితను తీర్చిదిద్దే మార్గదర్శకులు, సమాజానికి జ్ఞానాన్ని పంచుతున్న గురువులని శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రామారపు రవీందర్ అన్నారు. శుక్రవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ భవిష్యత్ గురువు చేతిలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నిట్టూరి నిటలాక్షప్ప, పి సుమన్ తో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయండి

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి



**అక్షర విజేత, చేవెళ్ల :** ఈనెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని ఈరోజు సిపిఐ మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన చేవెళ్ల సిపిఐ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి హాజరై మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం అనేది 1946 నుండి 1951 వరకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఏడవ నిజాం మీరు ఉస్మాన్ ఆలీ కానుక వ్యతిరేకంగా జరిగిన సాయిధ తిరుగుబాటు అని ఈ పోరాటంలో దాదాపు 4500 మంది తెలంగాణ రైతులు, ప్రజలు ప్రాణాలు కోల్పోయారని ఈ పోరాటం ప్రధానంగా హైదరాబాద్ రాష్ట్రంలోని భూస్వామ్య వ్యవస్థకు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిందని తెలిపారు నిజాం పాలనను అంతం చేసి హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనం కావడానికి ఈ పోరాటం దారితీసిందని భూస్వాముల దోపిడీని నిలిపి రైతుల హక్కులను కొంతమేరకైనా పరిరక్షించారని ఈ పోరాట స్ఫూర్తితోనే ఈనెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు సెప్టెంబర్ 17వ తేదీన హైదరాబాదులోని రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో ముగింపు సభ ఉంటుందని ఈ సభకు పార్టీ శ్రేణులు గ్రామ కార్యదర్శులు ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ వారోత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

## పంచముఖి ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికై ఎం.పీ. నిధులు మంజూరు



**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్ పట్టణ కేంద్రంలోని 3వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న శ్రీపంచముఖ ఆంజనేయస్వామి నూతన ఆలయ నిర్మాణానికై నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ తన ఎం.పీ. నిధుల నుండి 3 లక్షల రూ:ల నిధులు మంజూరు చేయగా ఆ మంజూరు పత్రాన్ని (ప్రొసీడింగ్ కాఫీ) ఆలయ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు రాజలింగంకు నిర్మిస్తున్న ఆలయ మంటపంలో భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖ అధ్యక్షులు కురుమల్లారెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. మల్లారెడ్డి మాట్లాడుతూ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కొరకు స్థానికులతో కలిసి భాజాప శ్రేణులు ఎం.పీ. ధర్మపురి అరవింద్ కలసి నిధుల మంజూరు కొరకై విన్నవించగా ఆయన వెంటనే స్పందించి ఆలయ నిర్మాణం కొరకు నిధులను మంజూరు చేశారు భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖ పక్షాన మరియు 3వ వార్డు ప్రజలు తమ ఎంపీ ధర్మపురి అరవింద్ కు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కూనారపు భూమేష్ బన్న సంజీవ్ బూత్ శక్తి కేంద్రం ఇంచార్జి సుండిగీకర్ రాము, షెట్కర్ విఠల్ సుండిగీకార్ బసవరాజు, మధు గణేష్, మహేష్,కలమడుగు రమేష్, సొరపాక మహేష్ నేరెళ్ల విజయ్,పాలెపు గంగరాజు, మారంపల్లి సాయిలు, ములుగు వెంకటేష్, హనుమంతరావు, నరేష్ స్థానిక యువకులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ వినాయక మండపం వద్ద అన్న ప్రసాద వితరణ

సేవా కార్యక్రమాలు మనిషి జీవితంలో ఎంతో సంతృప్తినిస్తాయి.

అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఇబ్రహీంపట్నం కెపివి రాజు.






**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో వినాయక మండపం వద్ద సీఐ ఎం.మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఇబ్రహీంపట్నం కె పి వి రాజు ప్రారంభించారు. ఇబ్రహీంపట్నం జర్నలిస్టులతో పాటు, ఎస్సైలు నాగరాజు, చందర్ సింగ్ తోపాటు కానిస్టేబుల్ హోంగార్డ్ లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఏసీపీ కేపీ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైనందిక, ఆధ్యాత్మిక చింతన ద్వారా మానసిక ప్రశాంతత పొందుతారని, అలాగే యువత కూడా చెడు అలవాట్లకు పోకుండా, భక్తి మార్గంతో పాటు జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలంటే చెడు అలవాట్లు విడనాడి మంచి మార్గంలో వెళ్లాలని ఏదో ఒక లక్ష్యాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఇలాంటి అన్నదాన వితరణ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు మనిషి జీవితంలో ఎంతో తృప్తినిస్తాయని కొనియాడారు. అనంతరం వినాయకుడు నిమర్జనం కోలాటం, సంస్కృత కార్యక్రమాలతో నిర్వహించడం జరిగింది.

## గొట్టిముక్ల గ్రామానికి చెందిన ముగ్గురు ఉత్తమ ఉపాధ్యాయులే

స్పీకర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న ఉత్తమ ఉపాధ్యాయులు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా గొట్టిముక్కల గ్రామానికి చెందిన 3గురు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయ్యారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా మెమోంటో,ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పని చేసే పలువురు ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రభుత్వం గుర్తించింది. గొట్టిముక్కల గ్రామానికి చెందిన సంగమేశ్వర్ వికారాబాద్ మండలం పిరంపల్లిలోఉపాధ్యాయులుగా,శ్రీనివాస్ స్వంత గ్రామమైన గొట్టిముక్కల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. అలాగే వెంకటేష్ పుడూర్ మండలం మన్నెగూడ పాఠశాలలో విద్య బోధన చేస్తున్నారు. వీరికి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడంతో వారు సంతోషం వ్యక్తం చేస్తూ తమను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం సంతోషంగా ఉందని,అలాగే విద్యార్థులకు మరింత ఉత్సాహంతో విద్యాబోధన అందిస్తామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. గ్రామం నుంచి 3గురు ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడంతో గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉప్పల్ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి





**అక్షర విజేత, ఉప్పల్ :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం ఉప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పల్ బుర్జ్ వద్ద గణేష్ నవ రాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసినా గణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విఘ్నాలను తొలగించే ఆ విగ్నేశ్వరుడీ ఆశీస్సులతో ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. మిత్ర ఫ్రెండ్స్ రెడ్డి, దేవేందర్ రెడ్డి అధ్వర్యం లో పవన పుత్ర ఫ్రెండ్స్ ఆధ్వర్యం లో ఉప్పల్ బుర్జు వద్ద ఏర్పాటు చేసిన మండపాని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నా రజిత పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వినాయక మండప సభ్యులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువులు వాడిన తరువాత ఆ డబ్బాలను పూడ్చివేయాలి

బీసీఐ క్షేత్ర సహాయకులు కంచం అనిల్



అక్షర విజేత,కమలాపూర్: గులాబీ రంగు పురుగు నివారణకు ఎకరాకు ఆరు నుంచి ఎనిమిది లింగాకార్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ బీసీఐ క్షేత్ర సహాయకులు కంచం అనిల్ తెలిపారు. కమలాపూర్ మండల పరిధిలోని శ్రీరాములపల్లి గ్రామంలో నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో పత్తి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కంచం అనిల్ మాట్లాడుతూ రైతులు పత్తిపంట లో వచ్చే తెల్లదోమ, పచ్చదోమ నివారణకు విషపూరితమైన క్రిమిసంహారక మందులు, వినియోగిస్తున్నారని, వీటి ద్వారా పర్యావరణం నీరు, భూమి, నేల కాలుష్యమవు తున్నాయని ఆయన అన్నారు. రసాయనిక ఎరువులు విని యోగించిన తర్వాత మందు డబ్బాలను పూడ్చివేయడం లేదా సేఫ్ డిస్పోసల్ చేయడం,పాత సామాన్ వారికి ఇవ్వాలని సూచించారు. రసం పీల్చు పురుగుల నివారణకు పంట చేనులో పసుపురంగు జిగురు అట్టలు ఎకరాకు 10 నుంచి 12 ఏర్పాటు చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. వేపగింజల కషాయాన్ని పిచికారీ చేసుకోవాలని, పోటాష్ ఎరువులు వినియోగిం చాలని, పూత, కాత రాలిపోకుండ బోరాన్ లాంటి సూక్ష్మదాతు పోషకాలు పిచికారీ చేయాలని అధిక వర్షాల ద్వారా నిలిచిన నీటిని కాలువల ద్వారా బయటికి తీసివేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు ఈరబోయిన, సతీష్,మరియు రైతులు కంచనకుంట్ల సమ్మిరెడ్డి, గంట రాజిరెడ్డి , దామోదర్, లింగయ్య, ఆసిప్, తదితర రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవనా నిర్మాణానికి భూమి పూజ





అక్షర విజేత, కమలాపూర్ : కమలాపూర్ మండలంలోని వంగపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన అంగన్వాడి భవనానికి ఈరోజు భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగింది వంగ పల్లి గ్రామంలో అంగన్వాడి లో ఉన్న చిన్నపిల్లలకు అనేక సమస్యలు ఉండటం ఇండ్లు ఎవరూ కూడా అంగన్వాడి పాఠశాలకు కిరాయికి ఇవ్వని పరిస్థితుల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు పోడేటి బిక్షపతి తదితరులు అంగన్వాడి భవన సమస్యను స్థానిక హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఓ డితల ప్రణవ్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ప్రణవ్ బాబు సంబంధిత అధికారులతో మాట్లాడి వంగపల్లి అంగన్వాడి భవనానికి 12 లక్షల రూపాయల నిధులు మంజూరి చేయించినాడు ఆ భవన నిర్మాణాన్ని ఈరోజు ఎంపీడీవో గుండె బాబు స్థానిక నాయకులతో కలిసి భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లు తడక రాణి, శ్రీకాంత్, మాట్ల రమేష్, మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రాణి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పుల్లూరు శ్రీనివాసరావు, బొల్లం రాజు రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి, పోడేటి బిక్షపతి, మాజీ సర్పంచ్ పంజాల సారయ్య, మార్కెట్ డైరెక్టర్ ఓరుసు తిరుపతి, గూడెపు మొగిలి,చిలువేరు రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగపల్లి అంగన్వాడి భవనానికి నిధులు మంజూరు చేసిన హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు..

## పెద్ద వాగు వంతెన వద్ద ఐమాక్స్ లైట్ ప్రారంభం



అక్షరవిజేత,గాంధారి : గాంధారి మండల కేంద్రంలోని పెద్దవాగు పై గల వంతెన వద్ద ఐమాక్స్ లైట్ ను శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి తహసీల్దార్ రేణుకా చవాన్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్ద వాగు వంతెన వినాయక విగ్రహాల నిమజ్జనం,అలాగే బతుకమ్మ పండగ సందర్భంగా బతుకమ్మలు పెద్ద వాగులోనే వేస్తారని నూతన విద్యుద్దీపాలు ఏర్పాటు చేయడం వలన పండగలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టి నూతన ఐమాక్స్ లైట్ ను స్విచ్ ఆన్ చేసి ప్రారంబించారు ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, సొసైటీ చైర్మన్ సాయికుమార్, మాజీ ఎంపీపీ ఆకుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు తూర్పు రాజు, కామేల్లి బాలరాజ్, ఎస్ఐ ఆంజనేయులు, సీనియర్ నాయకులు సొసైటీ డైరెక్టర్ గాండ్ల లక్ష్మణ్, ఏఎంసి డైరెక్టర్ బొమ్మని బాలయ్య, ఏఎంసీ డైరెక్టర్ సంగాని బాబా,గడ శంకర్ , రమేష్ పటేల్, అహ్మద్, గంగి రామకృష్ణ , పంచాయతీ కార్యదర్శి నాగరాజు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మల్కాపూర్ మైనార్టీ బస్తీలో మంచినీటి సమస్య పరిష్కారం



అక్షర విజేత,చేవెళ్ల : చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ మైనార్టీ బస్తీలో కొద్ది రోజులుగా త్రాగునిరు సమస్య ఏర్పడింది విషయం తెలుసున్న చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర సమత వెంకటరెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచి శైలజ ఆగిరెడ్డి మంచినీటి సమస్య పరిష్కరించారు. కొన్ని రోజులుగా నీటి సమస్య నెలకొందని స్థానికులు వారి దృష్టికి తీసుకురాగా సొంత నిధులతో కొత్తగా బోరు వేయించి మోటారు బిగించారు. శుక్రవారం మిలాద్-ఉన్-నబి పర్వదినం సందర్భంగా మోటారు ఆన్ చేసి సరఫరా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సయ్యద్ ఖాదర్, మకుదుం, ఇక్రమ్, జాఫర్, ఉమర్, యూసఫ్, మజర్, జమీల్, ఫరూఖ్ తదితరులు పాల్గొన్నారు. మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన వెంకటరెడ్డి, ఆగి రెడ్డిలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## పాముకాటుకు విద్యార్థిని మృతి



అక్షర విజేత,చొప్పదండి: చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రామానికి చెందిన గర్వంద రవీందర్ చిన్న కుమార్తె అయినటువంటి గర్వాంద దీప్తిక తండ్రి గర్వాంద రవీందర్, వయస్సు 12 సంవత్సరాలు ప్రస్తుతం కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఏడవ తరగతి చదువు తున్న విద్యార్థినీని, ఉదయం 11:40 ప్రాంతంలో తన తండ్రి నడుపుతున్న కిరణ షాప్ లో ఉన్న చిన్న కూతురు గర్వంద దీపికను ఒక విష సర్పం ఆమె కుడి కాలి మడిమ పై కాటు వేయగా పక్కనే ఉన్న పెద్ద కూతురు దర్శిక చూసి కేకలు వేసుకుంటూ ఎదురింట్లో ఉన్న రవీందర్ తమ్ముడు గర్వంద సంతోష్ కు తెలుపగా వెంటనే సంతోష్ వచ్చి చూసి తన ఆటోలో నగునూరులోని ప్రతిమ హాస్పిటల్ కు తరలించారు పాముకాటుకు చికిత్స పొందుతూ మధ్యాహ్నం 3 :30 గంటల ప్రాంతంలో చికిత్స పొందుతూ మరణించింది అమ్మాయి తండ్రి ఫిర్యాదు మేరకు చొప్పదండిపోలీసులు కేసు నమోదు చేశారు

## కస్తూర్బా గాంధీ పాఠశాలలో నోటు బుక్స్, బిస్కెట్స్ అందించిన మాజీ జెడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి







### ముఖ్యఅతిథిగాజరైన చేవెళ్ల ఎసిపి కిషన్ గౌడ్

అక్షర విజేత చేవెళ్ల: ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా చేవెళ్ల మాజీ జెడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థినులకు నోట్ బుక్స్, బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఏసిపి కిషన్ గౌడ్ హాజరై మాట్లాడుతూ.మన జీవితంలో తల్లిదండ్రుల.తర్వాత ముఖ్యమైన స్థానం ఉపాధ్యాయులదేన్నారు. వారు మనకు చదువుతో పాటు మంచి విలువలు కూడా నేర్పిస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు లేకపోతే జ్ఞానం అనే వెలుగు మన జీవితాల్లో చేరేది కాదన్నారు. వారు చూపే మార్గమే మన విజయానికి పునాది అవుతుందని పేర్కొన్నారు. వారి వల్లే మన భవిష్యత్తు అభివృద్ధి దిశగా సాగుతుందని వివరించారు. అందుకే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటామన్నారు. ఈ రోజు మన ఉపాధ్యాయుల పట్ల కృతజ్ఞతలు చెప్పే ప్రత్యేక రోజని వెల్లడించారు. దేశ ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైనదని సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పారు. అంతేకాదు ఎన్నో గొప్ప రచనలతో, మాటలతో ఆయన దేశంలోని ప్రజలను ప్రభావితం చేశారని గుర్తు కు చేసుకున్నారు.మార్చలేని గతాన్ని గురించి ఆలోచించకుండా చేతిలో ఉన్న భవిష్యత్తుకై శ్రమించమని ఆయన పిలుపునిచ్చారు. చేవెళ్ల మాజీ జెడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ. మన జీవితంలో తల్లిదండ్రుల తర్వాత ముఖ్యమైన స్థానం ఉపాధ్యాయులదే,వారు మనకు చదువుతో పాటు మంచి విలువలు కూడా నేర్పిస్తారన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఇంట్లో తల్లిదండ్రులు తర్వాత. గురువులే ప్రముఖ పాత్రను పోషిస్తారు. మంచి, చెడు చెప్పి. బతుకు బండిని లాగేందుకు అవసరమైన విషయాలను బోధిస్తారు. కొన్నిసార్లు తిట్టి. కొన్ని బుజ్జగించి పాఠాలు నేర్పిస్తారు. ఈ సమాజంలో మన పాత్ర ఏమిటో తెలియజేసి ఓ మంచి మనిషిగా తీర్చిదిద్దుతారని వివరించారు. అదేవిధంగా సమాజంలో మంచి పౌరులని తీర్చిదిద్దే గొప్ప బాధ్యతను ఉపాధ్యాయులు నిర్వహిస్తారు. అందుకే సమాజంలో వారి పట్ల ప్రత్యేకమైన గౌరవం, అభిమానం ఉంటాయని చెప్పారు. తమకు ఓనమాలు నేర్పించిన గురువులను ప్రతి ఒక్కరూ స్మరించుకుంటారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.మంచినీటి సమస్య,ప్లే గ్రౌండ్ లేదని చెప్పారు.త్వరలోనే మంచినీటి సమస్యను, ప్లే గ్రౌండ్ ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటాను హామీ ఇచ్చారు.అలాగే ఇక్కడ చిల్డ్రన్స్ పార్కు ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. వారి వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూకన్నగారి లక్ష్మారెడ్డి(జే ఎల్ ఆర్), నత్తి కృష్ణారెడ్డి(ఎన్ కే ఆర్ ), కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయురాలు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలి..

### ప్రైవేట్, కార్పోరేట్ హాస్పిటలలో జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలు అందించాలి.

### మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జివి, అరుణ్

### రోడ్డు ప్రమాదాలకు గురైన ఇరువురి జర్నలిస్టులను పరామర్శించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ కమిటీ





అక్షరవిజేత, మధిర : తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు తక్షణ మే హెల్త్ కార్డులను మంజూరు చేయాలని,అన్ని ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అర్హులైన జర్నలిస్టులకు ఉచిత సేవలు అందించాలని మధిర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జీవి అరుణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో రోడ్డు ప్రమాదానికి గురై విశ్రాంతి తీసుకుంటున్న ఈనాడు రూరల్ రిపోర్టర్ నీరుకొండ మురళి, మాటూరు పేట గ్రామానికి చెందిన జీ తెలుగు న్యూస్ రిపోర్టర్ బాణాల రామకృష్ణను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ కమిటీ గౌరవ అధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల అందరికీ తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం వెంటనే హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, అన్ని ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలు అందే విధంగా చూడాలని వారు తెలిపారు. నిత్యం సమాజంలోని వార్తల సేకరణకు వెళ్తున్న జర్నలిస్టులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, అదేవిధంగా ఎక్కువ పని ఒత్తిడి వల్ల అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్న సందర్భంలో జర్నలిస్టులకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేనందున ప్రభుత్వమే చొరవ తీసుకొని జర్నలిస్టులకు అండగా ఉండాలని వారి ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసా ఇవ్వాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జివి, సెక్రటరీ అరుణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు, ఉప కోశాధికారి శ్రీధర్, ప్రచార కార్యదర్శి అర్జున్, ఉపాధ్యక్షులు లిక్కి రవీందర్, సహాయక కార్యదర్శిలు మహంకాళి వెంకట శ్రీనివాసరావు, చారుగొండ్ల నరసింహమూర్తి, కార్యవర్గ సభ్యులు ఆ దూరి విజయరాజ్, దోర్నాల వేణు, అయ్యప్ప, బాణాల శంకరాచారి, వేల్పుల పవన్, మోహన్ రావు, పగిడిపల్లి ప్రభాకర్, విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం







### డ్వాక్రా మహిళలు సిండికేట్ అయి వ్యాపారం చేయాలి

### మహిళలు సోలార్ ప్లాంట్ పెట్టుకుని విద్యుత్ శక్తి ఉత్పత్తి చేసి ప్రభుత్వానికి అద్దెకు ఇవ్వాలి

### నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో 20 వేల కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలు తీసుకొని, సున్నా వడ్డీతో లక్షలకోట్లు ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళను ఉద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు సంబంధించిన 200 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని రూరల్ ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మహిళలకు పెద్దపీట వేసిందని అన్నారు. ప్రతి సంక్షేమ పథకాలు మహిళలకే ఇస్తున్నామని, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, ఐకెపి ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు, వంటి సంక్షేమ పథకాలు మహిళకే ఇస్తున్నామని అన్నారు. డ్వాక్రా గ్రూపుల్లో 60 సంవత్సరాలు దాటిన తర్వాత మహిళను తీసేసేవారు. ఇప్పుడు 60 సంవత్సరాలు దాటిన మహిళలకు కూడా రుణాలు ఇస్తున్నామని అన్నారు. కొత్త గ్రూపులో కూడా మహిళలు చేరి రుణాలు తీసుకోవచ్చని అన్నారు. ఇంద్రమ్మ ఇల్లు కట్టుకున్న వారికి డబ్బులు లేకపోతే డ్వాక్రా గ్రూపుల ద్వారా లక్ష రూపాయలు ఇస్తున్నామని, మహిళలు వ్యాపారం చేసుకోవడానికి సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవడానికి డ్వాక్రా గ్రూపులో మహిళలు సిండికేట్ అయి సోలార్ ప్లాట్ ను ఏర్పాటు చేసుకొని విద్యుత్ శక్తిని ఉత్పత్తి చేసి ప్రభుత్వానికి అద్దెకు ఇవ్వాలని అన్నారు. డ్వాక్రా గ్రూపులో మహిళలు సిండికేట్ అయిన తర్వాత బస్సులను కొని, ఆర్టీసీకి అద్దెకు ఇవ్వచ్చని అన్నారు. త్వరలో మహిళా మాటలను ఏర్పాటు చేస్తున్నామని, హైదరాబాదులో హైటెక్ సిటీలో ఉన్న శిల్పారామంలో వద్ద మూడు ఎకరాల భూమిని ఏర్పాటుచేసి తెలంగాణ వంటలను తయారుచేసి అమ్ముకోవచ్చని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న గ్రామాల్లోని మహిళలు మునుముందు ఆలోచించి కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ముప్పగంగారెడ్డి, డిచ్పల్లి, ఇందల్వాయి, జక్రాన్ పల్లి, సిరికొండ, మోపాల్, నిజామాబాద్ రూరల్, ధర్పల్లి మండలాల తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, ఐసిడిఎంఎస్ చైర్మన్ తార చందు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, డిచ్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర, నిజామా బాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, ఇందల్వాయి మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, మోపాల్ మండల అధ్యక్షులు సాయ రెడ్డి, జక్రాన్ పల్లి అధ్యక్షులు చిన్నారెడ్డి, ధర్పల్లి మండల అధ్యక్షులు బాల్రాజ్, నిజామాబాద్ రూరల్ మండల అధ్యక్షులు ఎల్లయ్య, ఖానాపూర్ డివిజన్ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి టూ టౌన్ లో గణనాథుని శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు





### గరిడేపల్లి టూ టౌన్ ఉత్సవ కమిటీ



అక్షర విజేత గరిడేపల్లి : గరిడేపల్లి మండల కేంద్రంలోని మారుతి నగర్ టూ టౌన్ వద్ద నెలకొల్పినటువంటి విగ్నేశ్వరు ని నవరాత్రులు పురస్కరించుకొని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి లడ్డు వేలంపాటని నిర్వహించడం జరిగింది ఆ వేలం పాటలో పలువురు పోటీకి రాగా చామకూరి సుశాంత్ తండ్రి వీరబాబు గరిడేపల్లి వాస్తవ్యులు 20వేల రూపాయలకి కైవసం చేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందు పూజలు అందుకున్న గణేశుని నవరాత్రులు నియమ నిష్ఠలతో పూజలు చేసినా అటువంటి లడ్డును దక్కించుకోవడం నాకు చాలా పుణ్యం అని ఆ లడ్డు దక్కించుకోవడం వలన బాధలు కష్టాలు ఎన్నున్నా కోరుకున్న అవన్నీ నెరవేరుతాయి అని భావించి అలాగే విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని అన్నారు అలాగే స్వామివారి పట్టు వస్త్రాలు గుడు గుంట్ల నిత్య 5016లకు వేలం పాటలో కైవసం చేసుకున్నారు శుక్రవారం ఉదయం 11గంటలకు విగ్నేశ్వరుని శోభ యాత్రకు బయలుదేరగా ఈ శోభాయాత్రలో మహిళ భక్తులు అందరూ కలిసి ఒకే రంగు కల చీరలు కట్టి మహిళలు పనులన్నీ పక్కకు పెట్టి ఈ గణనాధుని శోభాయాత్రకు కలిసికట్టుగా కదిలి అలరించారు యూత్ కోలాటాలతో అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఉచ్చావ కమిటీ సభ్యులు గరిడేపల్లి అక్షర విజేత రిపోర్టర్ పెండెం సుందరయ్య మాజీ వార్డ్ నెంబర్ మేకపోతుల శ్రీనివాస్ పెండెం శ్రీనివాస్ పెండెం సైదులు చామకూరి వీరబాబు పుల్లయ్య చింతల సైదులు హుస్సేను యూత్ నాగరాజు శివ రామస్వామి వీరస్వామి రవి లచ్చి నారాయణ వీరబాబు నాగరాజు శంకర్ రవి రాజశేఖర్ వినయ్ అనీలు భక్తులు పాల్గొన్నారు

# స్తంభాద్రి ఉత్సవ సమితి ఖమ్మం- శోభాయాత్ర ఆహ్వానం








6 9 2025 గాంధీ చౌక్ లో సార్వజనిక గణేష్ నిమజ్జన వీడ్కోలు బహిరంగ సభ.

శోభాయాత్రను

విజయవంతం చేయండి

బాలగంగాధర తిలక్, త్రీ టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్.

**అక్షర విజేత ఖమ్మం త్రీ టౌన్ :-** శనివారం సాయంత్రం మూడున్నర గంటలకు శ్రీ వినాయక విగ్రహాల సామూహిక నిమజ్జన కార్యక్రమం జరుగుతుంది. గాంధీ చౌక్ లో జరిగే వీడ్కోలు బహిరంగ సభ కార్యక్రమానికి స్తంభాద్రి ఉత్సవ సమితి పలువురు ప్రముఖులను ఆహ్వానించింది. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమాన్ని పుర ప్రజలు, గణేష్ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. యర్రం బాలగంగాధర్ తిలక్, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, త్రీ టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్. నాలుగు చోట్ల నిమజ్జన ఘాట్లు ఖమ్మం నగరంలోని వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం ఈ ఏడాది నాలుగు ప్రాంతాలలో ఘాట్లు ఏర్పాటు చేసినట్లు నగర మేయర్ పూనుకొల్లు నీరజ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం రద్దీని దృష్టిలో పెట్టుకుని కాల్వ ఒడ్డు ( బొక్కల గడ్డ) ప్రకాష్ నగర్ బ్రిడ్జి, దంసలాపురం వద్ద మున్నేరు, గొల్లగూడెం చెరువు ఘోట్లను ఏర్పాటు చేశారు.

# గణపతి నిమజ్జనం సందర్భంగా ఉట్టి కార్యక్రమం







**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నాగ వీధి నాగా యూత్ ఆధ్వర్యంలో నవరాత్రులు పూజలు అందుకుంటున్నగణపతి మండపం వద్ద చిన్నపిల్లల చే ఉట్టి కార్యక్రమం కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ ఉట్టిని పసునూటి వెంకన్న లక్ష్మి దంపతుల కుమారుడు విగ్రహ దాత పసునూటి శ్రీకాంత్ అనూష ల చేతుల మీదగా ఉట్టిని పూజించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు వివిధ వేషాదారులతో సంబరంగా ఉట్టి కార్యక్రమాన్ని పూర్తి చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా వినాయక నిమజ్జనం రోజు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు.

# రైతులకు యూరియా అందించలేని దుస్థితిలో రేవంత్ ప్రభుత్వం

రైతులకు యూరియా అందించలేని దుస్థితిలో రేవంత్ ప్రభుత్వం ఉందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర్ 10 సంవత్సరాల కాలంలో రైతులు వ్యవసాయం పండుగలా చేశారని, ముందుగానే 10 లక్షల టన్నుల యూరియా కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశాడని అన్నారు ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో రైతులు యూరియా కోసం రోడ్డున పడుతున్నారని ఆరోపించారు. 20 నెలల పాలనలో ప్రభుత్వం ఏం సాధించిందని ప్రశ్నించారు? రైతుబంధు ఐదు సార్లు ఇవ్వవలసి ఉండగా రెండుసార్లు ఇచ్చారని రైతు బీమా పథకానికి ప్రీమియం చెల్లించకుండా తూట్లు పొడిచారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పల్లె ప్రగతికి 23 వందల కోట్లు కేటాయిస్తే నేడు గ్రామాల్లోని పాలన పడకేసిందన్నారు. పోలీసులు శాంతి భద్రతలను వదిలేసి సివిల్ తగాదాలలో తలదూర్చి రాజకీయం చేయడం దుర్మార్గమైన చిరు అన్నారు. పోలీసులు రాజ్యాంగం ప్రకారం డ్యూటీ చేయాలని, తమ తీరు మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. యూరియాను రైతులకు 5 వందల రూపాయలకు బ్లాక్ మార్కెట్ అమ్ముతుంటే వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు అన్నారు. మంత్రి ఉత్తంకుమార్ నియోజకవర్గంలో రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని, 266 యూరియాను 500 రూపాయలు బ్లాక్లో అమ్ముతుంటే మంత్రి ఉత్తం ఎందుకు స్పందించట్లేదని ఆయన ప్రశ్నించారు? పోలీసులు అమాయకులపై అక్రమ కేసుల బనాయింపుపై ఎస్పీ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని, ఇదే పద్ధతి కొనసాగితే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ చట్టబద్ధంగా అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు అనంతరం ఇటీవల మృతి చెందన కొత్తగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ నకిరకంటి ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సమావేశంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ హుజూర్నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి హుజూర్నగర్ సీనియర్ నాయకులు , మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచి కీతా రామారావు, మాజీ ఎంపీటీసీ కడియం నలిని వెంకట్ రెడ్డి, నట్టే సైదయ్య, పెండెం వీరయ్య చామకూరి అంజి, పోలంపల్లి ఆనందు బండ్ల గోపాల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఆస్పత్రి కార్మికులు ఆందోళన

ఐదు నెలలుగా వేతనాలు లేవ్

వైద్యవిధాన పరిషత్‌లో పస్తులుంటున్న పారిశుధ్య కార్మికులుజి

అప్పులతో కుటుంబాలకు నెట్టుకొస్తున్న వైనం

వేతనాలు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి



**అక్షర విజేత,చేవెళ్ల :** వాళ్లంతా చిన్నపాటి జీతంతో బతుకులీడ్చేవాళ్లు. సామాన్య ప్రజలకు వైద్యమందించే సర్కారు దవాఖానలను శుభ్రపరిచేవారు. వారి రెక్కల కష్టం విలువ నెలకు 18000 ఇవ్వాల్సింది రూ. 10వేలు మాత్రమే ఇస్తున్నారు. ఆ జీతం కూడా ఐదు నెలలుగా ఆపేయడంతో వారంతా అ ప్పులు చేసి కుటుంబాలను పోషిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ఏరియా ఆసుపత్రిలో పనిచేసే పారిశుద్ధ కార్మికులకు వినాయక కాంట్రాక్టర్ ఐదు నెలలుగా జీతాలు చెల్లించలేదని శుక్రవారం ఆస్పత్రి మందు కార్మికులు ఆందోళన నిర్వహించి తమకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఆస్పత్రి సూపరిండెంట్ డా. రాజేంద్రప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఐదు నెలలుగా జీతాలు లేక %ఖు% కుటుంబాలు పస్తులుండే పరిస్థితి ఏర్పడిందని, అప్పులు చేసి కుటుంబాలను పోషిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వినాయక ఏజెన్సీ కాంట్రాక్టు ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రతినెలా వేతనాలు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. ప్రతి నెల అందించే వేతనాలు కాస్త ఆరు నెలలకోసారి వేయడం ప్రారంభించారని, అందులో 3 సంవత్సరాలుగా కార్మికులకు పీఎఫ్, ఇఎస్ ఐ సౌకర్యం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు నెలలుగా జీతాలు రాకపోవడంతో ఆవేదనతో ఆస్పత్రి పరిశుద్ధ కార్మికులు కలిసి కాంట్రాక్టర్ల వచ్చి మాకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వేతనాలు చెల్లించకపోతే విధులు బహిష్కరించి, బిఎమ్మెస్ యూనియన్ తరుపున సమ్మె నిర్వహిస్తామని కార్మికుల హెచ్చరించారు. చాత బారేడు... జీతాలు చారెడు.. దయాలసిస్, దోబి కాంటాక్ట్ లు వేరే ఉన్నప్పటికి ఆ పనులు కూడా మాతోనే చేపిస్తున్నారు. కాని వేతనం టే, అదికూడా ఐదు నెలలకు ఒకసారి ఇస్తున్నారు. ఆసుపత్రిలో పాశుద్ధ కార్మికులు 18 ఉండాలి. కాని 13 మంది తోనే అన్ని పనులు చేపిస్తున్నారు. ఇచ్చే జీతాలు కూడా పిఎఫ్, ఈఎస్ఐ లేకుండా 10 వేలు ఇస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా వినాయక కాంటాక్ట్ కార్మికులను దోచుకుంటుందని కార్మికులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి పారిపరిశుద్ధ కార్మికులు అలవేలి, బాలయ్య, వినోద, మల్లమ్మ, వెంకటయ్య, లక్ష్మి, పర్వతాలు, బాలకృష్ణ, బుజ్జి, పుష్పలత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. డయాలసిస్ కాంటాక్ట్ కార్మికుల వేతనాలు ఎక్కడ? డయాలసిస్ లో రెగ్యులర్ గా ఇద్దరు కార్మికులు ఉండాలి. వారికి పిఎఫ్ పిఎస్ఐ కట్టయి పదిహేను వేలు వేతనం ఉంటుంది. అంటే ఇద్దరు కార్మికులకు ప్రతినెల 30 వేల రూపాయలు ప్రభుత్వం వేతనం ఇస్తున్నప్పటికీ , ఇప్పుడు డయాలసిస్ సిబ్బంది పని కూడా పారిశుద్ధ కార్మికుల చేత చేయిస్తుంటే, డయాలసిస్ కార్మికుల స్థానంలో ప్రభుత్వం ఇస్తున్న ప్రతినెల వేతనాలు ఏమవుతున్నాయి. ఆ ఇద్దరు వేతనాలు దారి మల్లుతున్నాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అన్ని కాంట్రాక్ట్ లకు ఈ పారిశుద్ధ్య కార్మికులతోనే పనిచేయిస్తూ డయాలసిస్ సిబ్బంది ఉండాల్సిన మిగతా సిబ్బంది వేతనాలు అధికారులు మింగేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి కార్మికుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా డా. రాజేంద్రప్రసాద్ ఆసుపత్రి సూపరిండెంట్ పరిశుద్ధ కార్మికులు పెండింగ్ వేతనాలు చెల్లించాలని , దీనిపై బి ఎమ్మెస్ యూనియన్ తరపున సమ్మె చేస్తామని నాకు వినతి పత్రం ఇవ్వటం జరిగింది. వినాయక ఔట్సోర్సింగ్ ఏజెన్సీ కాంట్రాక్ట్ పరిమితి ఈ సంవత్సరం మార్చిలోనే ముగిసింది. కానీ కొత్త కాంట్రాక్టు వచ్చేవరకు వినాయక కాంట్రాక్టే యధావిధిగా కొనసాగింపు ఉంటుంది. నేను వినాయక కాంట్రాక్టర్ తో మాట్లాడె ప్రయత్నం చేశాను. కాని కాంట్రాక్టర్ అందుబాటులోకి రాలేదు. కార్మికుల వేతన సమస్యను జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి కార్మికుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# సిద్ధి వినాయక గణేష్ మండలి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలో గల చంద్రశేఖర్ కాలనీ చౌరస్తాలో గల సిద్ధి వినాయక గణేష్ మండలి లక్ష్మీనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరానికి నుడా చైర్మన్ కేశవేణు ముఖ్యఅతిథిగా విచ్చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. సిద్ధి వినాయక గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన అనంత పద్మనాభ స్వామి అవతారంలో ఏర్పాటు చేసిన ఈ వినాయకుడిని దర్శించుకోవడానికి నగరంతో పాటు చుట్టుపక్క ప్రాంతాల ప్రజలు హాజరుకావడం చాలా సంతోషం అన్నారు. అలాగే వినాయక మండలి సభ్యులు భక్తి కార్యక్రమాలతో పాటు సామాజిక బాధ్యతగా రక్తదాన శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. అదేవిధంగా తల సేమియాతో బాధపడుతున్న చిన్నపిల్లల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషమని అభినందించారు. ఇలాంటి గొప్ప గొప్ప కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయాలని అందుకు ఎల్లవేళలా తనవంతుగా అండదండలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు బరికుంట శ్రీనివాస్, పిల్లి విజయ్ కుమార్. మణి, సునీల్ మిత్ర, వినయ్, బబ్లు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్నఅవార్డుతో జర్నలిస్టు టీ.హరికృష్ణ కు సత్కారం

మాల మాదిగల హక్కుల కోసం కలం వీరుడి పోరాటానికి గుర్తింపు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సికింద్రాబాద్‌లో ఘనంగా నిర్వహించిన టిఎంఆర్ పిఎస్ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశంలో పత్రికారంగంలో నిరంతరం దళిత సమాజం కోసం పోరాడుతున్న కలం వీరుడు టీ. హరికృష్ణను మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు మాదిగ చేతుల మీదుగా దళిత రత్న అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇటుక రాజు మాదిగ మాట్లాడుతూ, “దళిత సమాజం, ముఖ్యంగా మాల%-%మాదిగలు ఎదుర్కొంటున్న అన్యాయం, అణచివేతపై హరికృష్ణ గళమెత్తి, ???ను ఆయుధంగా మార్చుకుని ఎప్పటికప్పుడు సమాజానికి అండగా నిలుస్తున్నారు. ముఖ్యంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, వారి బాగోగుల కోసం అధికారుల దృష్టిని ఆకర్షించడం, పరిష్కారం సాధించే వరకు పోరాడడం ఆయన ప్రత్యేకత” అని ప్రశంసించారు. అలాగే, హరికృష్ణ తన జర్నలిజం ద్వారా దళిత సమాజానికి గొంతుకగా నిలిచి, వారిలో నమ్మకాన్ని పెంపొందించే కృషి చేస్తున్నారని, ఈ అవార్డు ఆయన నిరంతర సేవలకు గౌరవప్రదమైన గుర్తింపుగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన జిల్లా కమిటీ అధ్యక్షులు మల్లని శివ మాదిగకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దళిత రత్న అవార్డు టీ.హరికృష్ణకు లభించడం ద్వారా, సమాజానికి అండగా నిలిచే పత్రికారంగం ప్రాధాన్యత మరింత బలంగా ప్రతిఫలించిందని సమావేశంలో పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.

# వజ్రమ్మ కు నివాళులు అర్పించిన మాజీ మంత్రి కేటీఆర్





**అక్షర విజేత గజ్వేల్:** తెలంగాణ రాష్ట్ర మాజీ ఎఫ్ డీ సి చైర్మన్,గజ్వేల్ నియోజకవర్గం బి అర్ ఎస్ పార్టీ ఇంచార్జ్జి వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వజ్రమ్మ పార్థివ దేహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎంపీ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వజ్రామ్మ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, సిద్దిపేట జిల్లాలోని జగదేవపూర్ మండల పరిధిలోని దౌలపూర్ లోని ప్రతాప్ రెడ్డి స్వగృహానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

# నేడు జిల్లాలో వైన్సులు బంద్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నేడు నగరంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర జరుగనున్న నేపథ్యంలో కమిషనరేట్ పరిధిలో జిల్లాలోని మద్యం షాపులను శనివారం మూసి ఉంచాలని సీపీ సాయిచైతన్య ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఒక ప్రకటనలో కమిషనరేట్ పరిధిలో కల్లు దుకాణాలు, కల్లు డిపోలు, ఐఎంఎల్ షాప్లు, బార్లు, క్లబ్బులు మూసి ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు. పలు ప్రాంతాల్లో గణేష్ నిమజ్జన శోభాయాత్ర జరుగనున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన నిఘా ఉంటుందని, ఎక్కడైనా దొంగచాటుగా మద్యం అమ్మకాలు సాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు. నిజామాబాద్ నగరంతో పాటు ఆయా ప్రాంతాల్లో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ఉన్నందున 6వ తేదీన ఉదయం ఆరు గంటల నుంచి 7వ తేదీ ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలు, బార్లు మూసి ఉంచాలని ఆయన పేర్కొన్నారు. నిమజ్జన శోభాయాత్రలను ప్రశాంతంగా జరుపుకునేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు.

# సీఎం చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న అంజలి




**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గా మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టుకు చెందిన అంజలికి శుక్రవారం జరిగిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో మఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవార్డు మరియు ప్రశంస పత్రం అందజేశారు. ఉషోదయ మండల సమాఖ్య అధ్యక్షురాలిగా చేసిన కాలంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గా పని చేస్తూ విశేష కృషి చేసినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రశంసా పత్రం అందజేశారు. జిల్లా అధికారులు డిఆర్డిఓ రఘువరన్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అడిషనల్ డిఆర్డిఓ, డీఈఓ, ఏపియం దేవరాజ్, చిన్న రాజయ్య ఉషోదయ మండల సమాఖ్య సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు అభినందించారు.

# నాగారం మున్సిపల్ పరిధిలోని పలు అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న ముప్పు శ్రీనివాసరెడ్డి





**అక్షర విజేత,కీసర నాగారం** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపల్ పరిధి లోని పలు కాలనీలలో వినాయకుని మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మరియు నాగారం మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు వివిధ కాలనీల వినాయకుని మండపాల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ జరిగిన అన్నదాన కార్యక్రమంలో అక్కడ ఉన్న సభ్యులు మరియు కాలనీ పెద్దలు భక్తులు అందరూ వచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి అనగాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ముప్పు శ్రీనివాసరెడ్డి పలు కాలనీల మంటపాల దగ్గర జరిగిన పలు కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని అనంతరం మాట్లాడుతూ అ గణనాదు ని సేవలో అందరం నిమగ్నమై భక్తిశ్రద్ధలతో ఇన్ని రోజులు పూజలు చేసినందుకు చాలా సంతోషంగా ఉందని ప్రజలందరినీ ఆ గణనాథుడు కృపతో అందరిని కాపాడాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను అన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు తీసుకున్న బొంపెల్లి భవాని



**అక్షరవిజేత,గాంధారి :** కామారెడ్డి జిల్లా గాంధారి గ్రామంలో బొంపెల్లి భవాని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యయురాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా అవార్డు తీసుకున్నారు గాంధారిలోని సిపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు గాంధారి పేరు వినగానే భారతం లోని కళ్ళకు గంతలు కట్టుకున్న గాంధారే స్పురిస్తుంది అందరికి. కానీ గాంధారి గ్రామం ఉపాధ్యాయురాలు ఈరోజు ఆ గంత

# గురువు శ్యామల్ నాయక్ ను పరామర్శించిన న్యాయ వేదిక బృందం



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లా కేంద్రంలో సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు గురువు పోరిక శ్యామల్ నాయక్ ను పరామర్శించిన సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏష బోయిన సాంబయ్య యాదవ్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ల్యాదేళ్ళ అశోక్ మాదిగ, యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి కోరే రవి యాదవ్, న్యాయ వేదిక జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలాజీ ( బబ్లూ )నాయక్, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పులి వంశీ తదితరులు గురువు ఘంటశాల కళాకారులు న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు పోరిక శ్యామల్ నాయక్ కాలికి ఆపరేషన్ జరిగి ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భం లో వారిని కలిసి పరామర్శించడం జరిగింది. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించడం లో ముందుండే గురువు అనారోగ్యానికి గురికావడం బాధాకరమని, శ్యామల్ నాయక్ త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నామని వారి జీవితం ప్రజల కోసమేనని వారు అన్నారు. విశ్రాంతి తీసుకుంటూ ఉండడం ఎంతోమంది కళాకారులు ఉద్యమ సంఘాలు సామాజిక కార్యకర్తలు బాదపడుచున్నారనీ, వారు త్వరగా కోలుకోవాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలిచి, గెలిచి ప్రజా సేవలో అతని శేష జీవితం కొనసాగాలని కోరుకుంటున్నామని సాంబయ్య యాదవ్ తెలిపారు.

# ప్రీ ప్రైమరీ స్కూల్స్ స్టాల్ చాలా బాగుంది

### తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .. అంగడి కిష్టాపూర్ పాఠశాల ఉపాధ్యాయులను అభినందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






**అక్షర విజేత గజ్వేల్ :** గురు పూజోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని శిల్పారామం ఆడిటోరియంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ గురువులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు హాజరయ్యారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్లను పరిశీలించిన ముఖ్యమంత్రి అయిదవ నెంబర్ లో గల ప్రీ ప్రైమరీ స్కూల్స్ స్టాల్ చాలా బాగుందనీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న అడుగులు ఉజ్వల భవిష్యత్తు కోసమని ప్రభుత్వ పాఠశాలలలో కూడా ప్రీ ప్రైమరీ స్కూల్స్ రాష్ట్రంలో ప్రారంభించామని ఇప్పుడు ఈ స్టాల్ చూసాక చాలా సంతృప్తి ఇచ్చిందని అన్నారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులు ప్రైవేట్ కు వెళ్ళకుండా ఉండడానికి మంచి ఆట వస్తువులు ఆకర్షనీయంగా ఉన్న బోధనోపకరణలు ప్రభుత్వం సప్లై చేసిందని అన్నారు. అంతే కాకుండా ఉపాధ్యాయులకు సూటిగా ప్రశ్నిస్తూ మీకు ఏదైనా కావాలంటే నేను ఇస్తాను కానీ పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను మాత్రం మీరే అందించాలని ఆదేశాలు జారీ చేశారు. వారితోపాటు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా ఐఏఎస్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్, నికోలస్ ఐఎఎస్ సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర ఎఎంఓలు భాస్కర్, నాగరాజు పాఠశాల ప్రధానోపాధ్యా యులు బాలకిషన్, ఉపాధ్యాయులు సంతోషిమాత,చిన్నికృష్ణ,నవీన,సరితలను అభినందించారు.

# దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాల లో ఘనంగా గురుపూజోత్సవం









**అక్షర విజేత ఖమ్మం రూరల్:-** దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు గురుపూజోత్సవం దినోత్సవాన్ని విశేష ఉత్సాహంతో, అద్భుతమైన వేడుకలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ని, వైస్ ప్రిన్సిపాల్ చైతన్య ని, అలాగే కళాశాల అభివృద్ధికి తోడ్పడుతున్న విభాగాధిపతులు ఏవో చిరంజీవి, ప్రియాంక, మానస, రాజ్, నవీన్ లను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ "గురువు అనేది విద్యార్థుల జీవితాన్ని మార్చగల శక్తి" అని పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ ఆలోచనలను స్మరించుకుంటూ, గురువుల యొక్క త్యాగం, కృషి, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో వారి పాత్ర ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే ఉపాధ్యాయులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు అందరూ ఒకే వేదికపై కలసి పాల్గొని వేడుకను మరింత గౌరవప్రదంగా మార్చారు. ఉత్సాహభరితమైన వాతావరణంలో గ్రూప్ దినోత్సవం విజయవంతంగా ముగిసింది.

# జీఎస్టీ సంస్కరణలు స్వాగతిస్తున్నాం

### ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** భారతదేశంలో సామాన్యులకు భారం కలుగకుండా జీఎస్టి రేట్లు తగ్గించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసినట్లు సీతాఫల్మండి డివిజన్ బీజేపీ ప్రెసిడెంట్ ఈవి నరేష్ స్పష్టం చేశారు. సవరణలు చేసిన జీఎస్టీని స్వాగతిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. నిత్యావసరాలు, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయ ఇన్‌పుట్‌లు, వినియోగ వస్తువులు చౌకగా అందుబాటులో ఉంటాయన్నారు. అయితే లగ్జరీ వస్తువుల పై అధిక పన్ను తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బురుగుల శ్యాంసుందర్ గౌడ్, మేకల సారాంపల్లి, కనకట్ల హరి, రాచమల్ల కృష్ణమూర్తి, రవి ప్రసాద్ గౌడ్, ప్రభు గుప్తా, ఆకారం రమేష్, మేకల కీర్తి, మేకల హర్ష, శ్యామన్న, అంబాల రాజేష్, వాణి, అనుష, సంపత్, సురేష్, ప్రభుదాస్,శ్రీనివాస్,నరేష్, రమేష్, మురళి తదితరులు పాల్గొన్నారు తెంచి, రాష్ట్ర స్థాయిలో మన గ్రామానికి ఉత్తమ మైన స్థానాన్ని, పిల్లల కు జ్ఞానాన్ని పెంపోదిస్తూన్నందులకు చిహ్నం ఈ రాష్ట్ర స్థాయి గుర్తింపు. గాంధారి ఊరికి ఈ గుర్తింపు రావాడానికి కృషి చేసిన భవాని కి, గాంధారి గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలియచేశారు

# భావితరాల నిర్మాతలు ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్





**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** క్రీస్తు శేషులు, మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని, ములుగు జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థరెడ్డి అధ్యక్షత వహించగా, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ముఖ్య అతిథిగా, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంపత్ రావు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, "ఉపాధ్యాయులు భావితరాల నిర్మాతలు. వారి చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు, సమాజ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందనీ, మంచి సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలి" అని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి మాట్లాడుతూ, "గిరిజన ప్రాంతమైన ములుగు జిల్లాలో అధిక సంఖ్యలో గిరిజన విద్యార్థులు చదువుతున్నారు. ఇక్కడ సేవలందిస్తున్న ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయము. విద్యార్థుల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలి" అని అన్నారు. అనంతరం ములుగు జిల్లాలో 33 మంది ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎంపికైన వారిని అతిథుల చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి కార్యదర్శ ఈ. సూర్య నారాయణ, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, కాటం మల్లారెడ్డి, గుళ్లపెల్లి సాంబయ్య, మండల విద్యాధికారులు, అవార్డు గ్రహీతలు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మరియు జిల్లా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్‌లో వినాయక మండపాన్ని సందర్శించిన ఎంపీ ఈటెల రాజేందర్







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని మల్కాజ్గిరి ఎంపీ పార్లమెంట్ ఈటెల రాజేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులకు, కాలనీ ప్రజలకు వినాయక నవరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి మాట్లాడుతూ హైడ్రా నోటీసులు ఇచ్చిన తర్వాత మొట్టమొదట ఈ ప్రాంతాన్ని సందర్శించి, పేద ప్రజలకు భరోసా కల్పించిన నాయకుడు ఎంపీ ఈటెల రాజేందర్ అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా ద్వారా ప్రజలను ఇబ్బంది పెట్టాలని ప్రయత్నిస్తే నీ ప్రభుత్వ భరతం పడతాను అని సవాల్ చేసిన వ్యక్తి ఈటెల రాజేందర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు విక్రమ్ రెడ్డి, భానుక నర్మద, మల్లికార్జున్, డివిజన్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్ రాజముత్తుల, వి. రఘు, సాయి, రమేష్, శ్యామ్ సుందర్, హర్జీత్ సింగ్, హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పోచయ్య, రమేష్ గౌడ్, రవి, మల్లేష్ తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్‌లో వినాయక మండప సందర్శన







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్‌లోని రాజ రాజేశ్వరి నగర్ రోడ్ నెం.7 వద్ద శ్రీనివాస్, కాలనీవాసులు ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి గణనాథుడి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తుల కోసం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడి ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, హర్జిత్ సింగ్, సందీప్ సింగ్, శిరీష్, లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధారిలో కొనసాగుతున్న గణేష్ నిమజ్జన రథయాత్ర



**అక్షరవిజేత,గాంధారి :** గాంధారి మండల కేంద్రంలో గణేష్ నిమజ్జనం రథయాత్ర కొనసాగుతుంది గత తొమ్మిది రోజులుగా ఘనంగా పూజలందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరుకునేందుకు కొనసాగుతున్నాడు నిన్న సాయంత్రం ప్రారంభమైన గణేష్ నిమజ్జనం రథయాత్ర ఈరోజు గాంధారి ప్రధాన వీధుల గుండా రథయాత్ర కొనసాగుతుంది గణనాథలు రేపు పెద్దవాగులు నిమజ్జనం చేస్తారు గాంధారిలో సుమారు 70 గణేష్ మండపాలు ఏర్పాటు చేశారు ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై ఆంజనేయులు సిబ్బందితో కలిసి పర్యవేక్షిస్తున్నారు గణేష్ మండపాలను వివిధ పార్టీల రాజకీయ నాయకులు సందర్శించారు గణేష్ రథయాత్ర తిలకించేందుకు గాంధారి మండల ప్రజలే కాకుండా దూర ప్రాంతాల నుంచి కూడా తరలి వస్తారు గాంధారి మండల కేంద్రంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర నిజాంబాద్ కామారెడ్డి హైదరాబాద్ తదితర ప్రాంతాలను తలదన్నేలా గాంధారిలో గణేష్ శోభాయాత్ర కొనసాగుతుంది

## ఘనంగా లంబోదరుడి నిమజ్జన కార్యక్రమం






**అక్షర విజేత నర్సింహులపేట** : వినాయక చవితిని పురస్కరించుకొని, మండల కేంద్రంతోపాటు, మండలంలోని అన్ని గ్రామాలు, తండాలలో నవరాత్రులు భక్తులు ఉదయం సాయంత్రం తమ యొక్క భక్తి ప్రపత్తులతో పూజలు చేసి, సంధ్యాకాలంలో గానా బజానాలతో, భక్తి గీతాలతో , నృత్యాలతో, ఊరువాడను అలరింపజేసి, శుక్రవారం రోజున గణనాధుని నిమజ్జన కార్యక్రమానికి ఉపయోగించే ప్రత్యేక వాహనాలను విద్యుత్ కాంతులతో అలంకరించి,ఏకదంతుణ్ణి, మండల కేంద్రంలోని చౌరస్తా శ్రీ విఘ్నేశ్వర భక్త బృందం, అధ్యక్షుడు కల్లెడ మధు ఆధ్వర్యంలో, శ్రీ వెంకటేశ్వర ఆటో యూనియన్, సభ్యులు, గ్రామంలోని యువతీ యువకులు, నిమజ్జన కార్యక్రమాన్ని ఎంతో వైభవోపేతంగా పురవీధుల వెంబడి, డబ్బు చప్పులతో కోలాటాలతో, నృత్యాలతో, డిజె సౌండ్ సిస్టంతో, యువకుల కేరింతలతో, రంగులు, పులుముకొని ఊరేగింపుగా తీసుకువెళ్లి,అకేరు వాగులోని గంగమ్మ ఒడిలోకి చేరుస్తూ ప్రత్యేక పూజలు చేసి, మరల వచ్చే సంవత్సరం తిరిగిరా గణనాథా అంటూ పాటలు పాడుతూ గంగమ్మ ఒడిలో చేర్చారు, వినాయకుని నిమజ్జన, కార్యక్రమాలు జరిగే ప్రాంతాలైన కౌసల్యదేవిపల్లి, నెల్లికుదురు, ఆకేరు బ్రిడ్జిల దగ్గర తహశీల్దార్ రమేష్ బాబు, తన సిబ్బందితో సాయంత్రం 4:30 గంటల నుండి పహారకాశారు. ఊరేగింపు కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాలోత్ సురేష్ మరియు పోలీస్ సిబ్బంది, బందోబస్తు నిర్వహించి, నిమజ్జన కార్యక్రమం జరిగే ప్రదేశంలో గస్తీ నిర్వహించి నిమజ్జన నిర్వాహకులకు పలు సూచనలు చేశారు, ఊరేగింపు కార్యక్రమంలో కొండ బత్తిని జగదీశ్వర్, అల్వాల శ్రీనివాస్, ఈరగాని ముత్తయ్య, బత్తుల రమేష్, వడ్లకొండ మల్లికార్జున్, కొండబత్తిని రమేష్, చౌడారపు శ్రీనివాస్, దూరు యాకయ్య, మంచాల వేణు, బొల్లం సోమేశ్వర్, సమ్మెట సమ్మయ్య గౌడ్,బొల్లోజు శ్రీనివాస చారి, బొల్లోజు జ్యోతిష్, చలమల్ల గణేష్, బొమ్మగాని సురేష్, అంకం రామకృష్ణ, నకిర కంటి శివప్రసాద్, మహిళా భక్తులు మొదలగువారు పాల్గొన్నారు.

## ఆనందోత్సవాళతో బాలగణేష్ నిమజ్జనం



**అక్షర విజేత చొప్పదండి :** చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో బాల గణేష్ పిల్లలు నిలబెట్టిన నిమజ్జనం లో పాల్గొన్న 12వ వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ సంతోష్ రమేష్ జిల్లా ఐలయ్య ముద్దం గణేష్ గౌడ్ లు ఉత్సాహం గా పాల్గొన్నారు

## నల్ల పోచమ్మ కాలనీలో వైభవంగా గణేష్ నిమజ్జనం




**అక్షరవిజేత, పాపన్నపేట :** శ్రీనల్లపోచమ్మ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు

చేసిన గణేష్ నిమజ్జనం అత్యంత వైభవోపేతంగా జరిగింది. వినాయక నవరాత్రులు అంగరంగ వైభవంగా ముగిశాయి. అర్చకులు పూజారి రవికుమార్ చార్యులు ఆధ్వర్యంలో ఘనంగా విశేష పూజలు నిర్వహించారు. వినాయక చవితి పర్వదినం రోజు ప్రతిష్టించిన వినాయకుడు తొమ్మిది రోజులపాటు ఘనంగా పూజలు అందుకున్నారు. గణపతి హోమం, మహిళలు తొమ్మిది రోజులపాటు నిరంతరాయంగా విశేష పూజలతో, కాలనీ భక్తులతో గణేష్ ఉత్స మండపం భక్తి తన్మయంతో కిటకిటలాడింది. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో, భజనలు, భక్తితో నల్ల పోచమ్మ కాలనీ భక్తి తన్మయంతో ఓలలాడింది. వేద బ్రాహ్మణులు రవికుమార్ నిమజ్జన పూజలు నిర్వహించి, వినాయక ప్రతిమను జరిపి నిమజ్జనోత్సవం కార్యక్రమాలను ప్రారంభించారు. గణేష్ ఉత్సవ మండలి ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాలను నిర్వహించగా, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం గురువారం రాత్రి అంగరంగ వైభవంగా అలంకరించిన ట్రాక్టర్ లో గణేష్ ను ప్రతిష్టించగా, భక్తులు భక్తి తన్మయంతో గణేష్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక విగ్రహ దాత బి బాలరాజ్ గౌడ్(అనిల్ గౌడ్)ను గణేష్ ఉత్సవ మండపం ఆధ్వర్యంలో నిర్వాహకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వినాయక లడ్డు వేలం పాటలు పండుగ వాతావరణం లో జరిగాయి. అత్యధికముగా వేలంపాట పాడినవారు లడ్డుప్రసాదాన్ని దక్కించుకున్నారు. అనంతరం గణేష్ శోభాయాత్ర ర్యాలీ భక్తులు, యువకుల కేరింతల మధ్య భారీ ఊరేగింపుతో సాగింది. నల్ల పోచమ్మ కాలనీ పురవీధులు, అమ్మవారి ఆలయం ముందు నుండి ప్రధాన రహదారి మీదుగా కొంటూర్ చెరువుకు చేరుకుంది. వినాయకునికి కోమటి చెరువులో చివరగా విశేష పూజలు నిర్వహించి, క్రేన్ సాయంతో చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో నల్ల పోచమ్మ కాలనీ కమిటీ గణేష్ ఉత్సవ మండలి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాదాభిషేకం





**అక్షర విజేత, తాండూరు :** తాండూరు పట్టణం లోని పట్టణ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో

మన ప్రియతమ నేత భారత ప్రభుత్వ ప్రధానీ నరేంద్ర మోడీ చిత్రపటానికి తాండూర్ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పాలాభిషేకం చేశారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ.. భారతదేశంలో సామాన్యులకు భారం కలవకుండా జీఎస్టీ రేట్లు తగ్గించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. సందర్భంగా ముఖ్యంగా (పేద, దిగువ) మధ్యతరగతి ప్రజలకు జీఎస్టీ స్లాబ్స్ దించడం అనేది హర్షించదగ్గ విషయం తెలిపారు. ప్రతి భారతీయుడు దసరా దీపావళి పండుగ ముందుగానే వచ్చినట్టుగా ఉంది కావున ప్రతి ఒక్కరు కూడా మన ప్రియతమ భారత నరేంద్ర మోడీ కి రుణపడి ఉన్నాము పంద్రాగస్టు ఎర్రకోటపై ఇచ్చినటువంటి మాట ముందుగానే నిలబెట్టుకున్నందుకు మాటల ప్రభుత్వం కాదు చేపల ప్రభుత్వం అని కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం సామాన్య పేదల బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన ఉంటుందని మరొకసారి నిరూపించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దిశ మెంబర్ అంతరం లలితక్క జిల్లా, బీసీ సంఘం అధ్యక్షుడు బోపి శ్రీహరి, పట్టణ ఉపాధ్యక్షులు దోమ కృష్ణ, ప్రహలా, జాదవ్, అంతారం కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మిట్టి శ్రీనివాస్, మంతటి రాజు, కమిటీ సభ్యులు రామచందర్ భీమేష్, బబ్లు, శివశర్మప్ప, తదితరులు పాల్గొనడం జరిగింది

## రాధాకృష్ణన్ విగ్రహానికి రామచంద్రరావు నివాళులు




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో: :** టీచర్స్ దినోత్సవం సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు ట్యాంక్ బండ్ పై రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురువులను గౌరవించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గురువులు బోధించే విద్య విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత స్థాయికి చేర్చుతోందని ఆయన స్పష్టం చేశారు. ఉపాధ్యాయుడిగా సేవలు అందించిన రాధాకృష్ణ దేశానికి ఉపరాష్ట్రపతిగా సేవలందించారని, అత్యున్నత స్థాయికి చేరుకున్నారని వెల్లడించారు. విద్యార్థులు తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను మరువద్దని సూచించారు. టీచర్స్ డే సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు కార్యకర్తలు రామచంద్రరావు,అభిమానులు తదితరులు రాధాకృష్ణన్ విగ్రహానికి నివాళులర్పించారు.

## ములుగు జిల్లాలో గణేష్ నిమజ్జనానికీ ఏర్పాట్లు పూర్తి




**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** జిల్లా కేంద్రం లోని తోపు కంట లో ములుగు, వెంకటపూర్ మండలాకు సంబంధించిన ..150 గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేసే అవకాశం ఉంది. అదేవిధంగా ముళ్లకట్ట, ఏటూరునాగారం నందు 250 గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేసే అవకాశం ఉంది. ఏటూరునాగారం, మంగపేట, వాజెడ్ మండలాల కు సంబందించిన అన్ని గణేష్ విగ్రహాలు నిమజ్జనం చెయ్యడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చెయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డీపీవో ఓ దేవరాజు, మున్సిపల్ కమిషనర్ సంపత్, ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, ఏటూరునాగారం మండలం స్పెషల్ ఆఫీసర్ రాంపతి, ఏటూరునాగారం, వాజెడ్ ఎంపీడీఓ లు శ్రీనివాస్, శ్రీకాంత్, ఎంపీవో కుమార్, ఏటూరునాగారం పంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఏటూరు నాగారం, వాజెడు పంచాయతీ కార్యదర్శులు, ఎం పి డబ్ల్యూ లు, గజ ఈత గాళ్ళు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ కోదండరాం పుట్టినరోజు వేడుకలు

రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ

ఉద్యమ సకల జన సేనాని

ప్రొఫెసర్ కోదండరాంలిలి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఉద్యమ సకల జన సేనాని ప్రొఫెసర్ కోదండరాం పుట్టినరోజు వేడుకలు సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ జన సమితి జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ జన సమితి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ జన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ పార్టీ కార్యకర్తల సమక్షంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ కిరణ్ కుమార్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చలకొరి గోపి జీగల్సెల్ జిల్లా కార్యదర్శి సతీష్ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్ , విద్యార్థి యువ సమితి పట్టణ కన్వీనర్ బొజ్జ భరత్, నవీను భరత్ కుమార్ మునీష్ ప్రవీణ్ తదుపరులు పాల్గొన్నారు

## వికలాంగులకు ,నడువలేని స్థితిలో ఉన్న వృధ్దులకు ఇండ్ల వద్దనే పింఛంన్లు అందచేయాలి

సిపిఐ పార్టీ ములుగు జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్.



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** సిపిఐ పింఛండ్లను తీసుకోవడానికి వికలాంగులు , నడువలేని స్థితిలో ఉన్న వృధ్దులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని సిపిఐ పార్టీ జిల్లా సహయ కార్యదర్శి జంపాల రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు అధికారులు వారికి ఇండ్ల వద్దనే పింఛంన్లు అందచేయాలని కోరారు. వారిని పింఛండ్ల కేంద్రాల వద్దకు తీసుకురావడానికి కూలీ పనులు చేస్తేనే బ్రతికే కుటుంబ సభ్యులు కూలీ పనులు మానుకొని చాలా ఇబ్బందులు పడుతున్న ధ్రుష్ట్యా.. వారందరికీ అధికారులు ఇంటివద్దనే పింఛండ్లు అందచేయాలని కోరారు.

## బాలాజీ నగర్ లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేసిన బిజెపి నాయకులు

మెడికల్,లైఫ్ ఇన్సూరెన్స్ లపై జిఎస్టి పూర్తిగా ఎత్తివేసిన కేంద్ర ప్రభుత్వం..

జీఎస్టీ స్లాబ్ రేట్లు భారీగా తగ్గింపు..




**అక్షర విజేత,కాప్రా జవహర్ నగర్:** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం , జవహర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని జవహర్ నగర్ పశ్చిమ శాఖ బిజెపి పార్టీ అధ్యక్షులు కమల్ ఆధ్వర్యంలో భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్ రెట్లు భారీగా తగ్గించడంతో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గనున్నాయి. మెడికల్, లైఫ్ ఇన్సూరెన్స్ పై జిఎస్టి పూర్తిగా ఎత్తివేసారు. దీంతో దేశంలోని పేద మధ్యతరగతి ప్రజలకు భారీ లాభం చేకూరనున్న శుభ సందర్భంగా బాలాజీ నగర్ అంబేద్కర్ స్టాచు దగ్గర ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి బిజెపి రాష్ట్ర జిల్లా మరియు స్థానిక నాయకులు పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ పశ్చిమ శాఖ బిజెపి అధ్యక్షులు కమల్ మరియు బిజెపి మరియు వివిధ మోర్చాలలో వివిధ స్థాయిల్లో బాధ్యతలు కలిగిన రాష్ట్ర నాయకులు రంగుల శంకర్ నేత, జిల్లా నాయకులు కుర్ర పుణ్యరాజు, మహేందర్ యాదవ్, మరాటి బాబు, లిఖిత యాదవ్, రెడ్డిశెట్టి మాధవి, సీనియర్ నాయకులు అశోక్ గౌడ్, స్థానిక నాయకులు వేపుల సన్నీ, ముచ్చర్ల యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ రెడ్డి, రవి ముదిరాజ్, కాషాపూర్ అనిల్, ఈశ్వర్ రెడ్డి, రామ్ లాల్, ధర్మేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మీ కళ్లు పసుపు రంగులోకి మారాయా..? అయితే కేవలం కామెర్లు మాత్రమే కాదు, ఇవి కూడా కారణాలు కావచ్చు..!



పచ్చ కామెర్లు ఉన్నవారికి సహజంగానే కళ్లు పసుపు రంగులో మారి కనిపిస్తాయి. అలాగే శరీరం కూడా పసుపు రంగులోకి మారుతుంది. అయితే కళ్లు పసుపు రంగులో ఉన్నంత మాత్రాన కేవలం పచ్చ కామెర్లు వచ్చాయని కాదు. ఇందుకు ఇంకా అనేక కారణాలు కూడా ఉంటాయి. కళ్లు పసుపు రంగులోకి మారేందుకు రక్తంలో ఉండే బైలిరుబిన్ అనే వర్ణం ద్రవ్యం కారణం. కానీ కేవలం ఇదే కాదు, ఇంకా అనేక కారణాల వల్ల ఇలా కళ్లు పసుపు రంగులోకి మారుతుంటాయి. బైలిరుబిన్ అనేది మన శరీరంలో సహజంగా ఉత్పత్తి అవుతుంది. ఎర్ర రక్త కణాలు విచ్ఛిన్నం అవడం వల్ల ఇలా జరుగుతుంది. ఆరోగ్యవంతమైన లివర్ బైలిరుబిన్‌ను ఎప్పటికప్పుడు ప్రాసెస్ చేసి శరీరం నుంచి బయటకు పంపిస్తుంది. అయితే బైలిరుబిన్ నిల్వలు శరీరంలో మరీ అతిగా పేరుకుపోతే అప్పుడు శరీరంతోపాటు కళ్లు కూడా పసుపు రంగులోకి మారి కనిపిస్తాయి. దీన్నే పచ్చ కామెర్లు అంటారు.

### లివర్ సమస్యలు ఉంటే..

బైలిరుబిన్ ను లివర్ సరిగ్గా బయటకు పంపలేకపోతే అప్పుడు ఆ వర్ణ ద్రవ్యం స్థాయిలు శరీరంలో పెరిగిపోతాయి. దీని వల్ల శరీరం, కళ్లు పసుపు రంగులోకి మారుతాయి. లివర్ సమస్యలు ఉన్నవారిలో ఇలా జరుగుతుంది. కనుక కళ్లు పసుపు రంగులోకి మారాయంటే అది పచ్చ కామెర్లు మాత్రమే కాదు, ఇంకా ఏదో కారణం ఉండి ఉంటుందని గుర్తించాలి. వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని ఆ కారణానికి తగినట్లు చికిత్స తీసుకోవాలి. హెపటైటిస్ అనే వ్యాధి పలు రకాలుగా ఉంటుంది. లివర్ వాపులకు గురి కావడం వల్ల ఇది వస్తుంది. హెపటైటిస్ ఎ, బి, సి అనే మూడు రకాల వైరస్ ఇన్‌ఫెక్షన్ల వల్ల లివర్ వాపులకు గురవుతుంది. కనుకనే దీన్ని హెపటైటిస్ అంటారు. ఇది ఒక ఆటో ఇమ్యూన్ వ్యాధి. అంటే శరీర రోగ నిరోధక కణాలు లివర్ కణాలపై దాడి ప్రారంభిస్తాయి. దీంతో లివర్ పనితీరు మందగిస్తుంది. ముఖ్యంగా మద్యం అధికంగా సేవించే వారిలో ఇలా జరుగుతుంది. కనుక కళ్లు పసుపు రంగులోకి మారాయంటే పచ్చ కామెర్లు కారణం కాకపోవచ్చు, మద్యం అతిగా సేవిస్తున్నారేమో గుర్తించాలి. మద్యం తాగడం మానేస్తే లివర్ దానంతట అదే పునరుత్తేజం చెంతుంది. దీంతో కళ్లు తిరిగి సాధారణ రంగులోకి మారుతాయి.

### మద్యం అతిగా సేవించడం వల్ల..

మద్యం అతిగా సేవించడం వల్ల కొందరికి ప్రారంభంలో కళ్లు పసుపు రంగులోకి మారకపోయినా దీర్ఘకాలంలో అది లివర్‌పై ప్రభావం చూపిస్తుంది కనుక దాని కారణంగా లివర్ సిర్రోసిస్ అనే వ్యాధి వస్తుంది. ఈ వ్యాధి ఉన్నవారిలో కూడా కళ్లు పసుపు రంగులోకి మారుతాయి. అలాగే లివర్ క్యాన్సర్ ఉన్నా కూడా కళ్లు ఆ రంగులో కనిపిస్తాయి. పిత్తాశయంలో పైత్య రసంతోపాటు బైలిరుబిన్ కూడా నిల్వ ఉంటుంది. అయితే దీర్ఘకాలంలో పిత్తాశయంలో రాళ్లు తయారయ్యేందుకు కూడా వాటి అధిక నిల్వలు కారణం అవుతాయి. కనుక కళ్లు పసుపు రంగులో ఉన్నాయంటే పిత్తాశయంలో రాళ్లు ఉండడం కూడా ఒక కారణం కావచ్చు. ఈ సమస్య ఉన్నవారికి పిత్తాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి.

### ఎర్ర రక్త కణాలు..

శరీరంలో ఎర్ర రక్త కణాలు మోతాదుకు మించి విచ్ఛిన్నం అయితే అప్పుడు బైలిరుబిన్ రక్తంలో అధికంగా పేరుకుపోతుంది. దీన్ని లివర్ వేగంగా బయటకు పంపించలేదు. దీంతో బైలిరుబిన్ స్థాయిలు అధికంగా పెరిగి అప్పుడు కళ్లు, శరీరం పసుపు రంగులోకి మారుతాయి. ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అయ్యే రేటు కన్నా విచ్ఛిన్నం అయ్యే రేటు మరీ ఎక్కువగా ఉంటే ఆ స్థితిని హెమోలైటిక్ అనీమియా అంటారు. ఈ స్థితిలో కూడా కళ్లు పసుపు రంగులోకి మారుతాయి. కొందరికి మలేరియా జ్వరం కారణంగా ఎర్ర రక్త కణాలు వేగంగా విచ్ఛిన్నం అవుతాయి. కనుక మలేరియా వచ్చిన వారిలోనూ అప్పుడప్పుడు కళ్లు పసుపు రంగులో కనిపిస్తాయి. ఇలా కళ్లు పసుపు రంగులో కనిపించేందుకు అనేక కారణాలు ఉంటాయి. కనుక ఈ సమస్యను కేవలం పచ్చ కామెర్లుగా భావించకూడదు. మీకున్న అనారోగ్య సమస్య లక్షణాలను బట్టి వైద్యులకు చెబితే వారు పరీక్షలు చేసి మీకు కళ్లు అలా ఎందుకు మారాయో నిర్ధారిస్తారు. అప్పుడు కచ్చితమైన చికిత్స తీసుకుని ప్రాణాలను నిలబెట్టుకునే అవకాశం ఉంటుంది.

## ఒక ఉద్యోగి వారంలో ఎన్ని గంటలు పనిచేయగలడు

# నిజంగా 90 గంటలు వర్క్ చేస్తే బతుకుతాడా?





ఓ జాతీయ బ్యాంక్‌లో ఉద్యోగం వస్తే ఎంత బాగుంటుంది. పైగా అందులో వెంటవెంటనే పదోన్నతులు వచ్చేస్తే విన్నవాళ్లకి ఈర్ష్య కలిగేంత అదృష్టంగా తోస్తుంది. కానీ పని ఒత్తిడి వల్ల అదే బ్యాంక్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకుంటే? ఓ యాభై ఏళ్ల క్రితం వరకట్న హత్యల గురించి వార్తలు వినిపిస్తే, ఇప్పుడు పని ఒత్తిడితో ఇలాంటి మరణాల వార్తలు ఎక్కువవుతున్నాయి. సమాజంలో అంతా సవ్యంగా ఉందని ఎలా అనుకోగలం? చదువుతోనో, మహిళలకు ఉద్యోగ స్వేచ్ఛతోనో మనలో పరిపక్వత వచ్చేసిందని ఎలా సంబరపడగలం? అందుకే మరోసారి వృత్తిగత-వ్యక్తిగత జీవితాల మధ్య సమన్వయం గురించి మాట్లాడుకోవాల్సిందే! లేకపోతే సంస్థలు, వ్యాపారవేత్తల విజయం కోసం పాటుపడే బడుగు జీవులకు ఆ లాభాల్లో వాటా ఎలాగూ దక్కదు సరికదా%ౌ% సాయంకాలపు షికార్లు, పిల్లల కబుర్లు, ఇష్టమైన పాటలు, అనుబంధాలు, ఆరోగ్యాలూ అన్నీ చేజారిపోతాయి. నష్టాల పేరుతోనో, వ్యవస్థీకరణ అంటూనో అదే సంస్థ చేయి విదిలించిన రోజు తన భవిష్యత్ గడ్డివాములా చిటికెలో కాలిపోవడం కనిపిస్తుంది. 'మీతో ఆదివారాలు కూడా పనిచేయించుకునే అవకాశం లేకపోవడం దురదృష్టం. అయినా ఇంటికి వెళ్లి ఏం చేస్తారు? ఎంతసేపని పెళ్లాం మొహం చూస్తూ కూర్చుంటారు? నేనైతే వారానికి 90 గంటలు పనిచేస్తాను' దేశంలోనే అతిపెద్ద నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ కంపెనీ చైర్మన్ అన్నమాటలివి. 'మన సంస్థను తప్ప నా కుటుంబాన్ని పట్టించుకోను. మీరు కూడా పట్టించుకోవడానికి వీల్లేదు. మీ కుటుంబం ఏమైపోయినా నాకు అనవసరం!' ఓ జూమ్ మీటింగ్‌లో ఉన్నతాధికారి ఇచ్చిన తాఖీదు ఇది. పైకి చెప్పకపోవచ్చు, చెప్పినా అవి బయటికి రాకపోవచ్చు. కానీ, చాలా సందర్భాల్లో ఇలాంటి అభిప్రాయాలే యువతరంతో పనిచేయిస్తున్నాయి. అనే సంస్థ 21-30 ఏళ్ల వయస్కుల్లో ఒత్తిడిని నమోదు చేసే ప్రయత్నం చేసింది. ఇందుకోసం అయిదువేల మందిని ప్రశ్నించగా వారిలో 64 శాతం మంది ఉద్యోగంలో ఒత్తిడిని ఎదుర్కొంటున్నామని చెప్పుకొన్నారు. విచారించదగ్గ విషయం ఏమిటంటే మగవారితో పోలిస్తే, మహిళలు పని వాతావరణంలో మరింత ఒత్తిడికి లోనుకావడం. ఆఫీసుకు వెళ్లినా కూడా ఇల్లు, పిల్లల బాధ్యత కూడా తనదే అనే తీరు ఇందుకు కారణం కావచ్చు. వ్యక్తిగత జీవితాన్ని మాయం చేసేలా ఈ సమస్య ఎందుకు వస్తున్నది? దాని పర్యవసానాలు, పరిష్కారాలు ఓసారి తెలుసుకోవాల్సిందే!

### సమస్య ఇలా!

ఒకచోట తన పాత్ర, బాధ్యత, ప్రవర్తన%ౌ% మరో వ్యవస్థను ప్రభావితం చేస్తున్నదంటే కచ్చితంగా వృత్తి-కుటుంబాల మధ్య సమన్వయం లోపించినట్టే. కానీ, అసలు సమస్య ఎందుకు వస్తున్నదీ అంటే కొన్ని స్పష్టమైన కారణాలు కనిపిస్తాయి. ఏ పనికి ఎంత సమయం ఇవ్వవచ్చు అనే విశ్లేషణ సంస్థల్లో లేకపోవడం. పై నుంచి వస్తున్న పనిని వచ్చినట్టుగా కొంతమంది ఉద్యోగులతోనే పూర్తి చేయించే ప్రయత్నం. ఉద్యోగిని ఖాళీగా ఉంచకూడదు అనే దృక్పథం. పనిభారం ఎక్కువైనప్పుడు అది ఎంతైనా తట్టుకోవాల్సిందే అనే ఆలోచన. ముందు యంత్రాలు, తర్వాత కంప్యూటర్, తర్వాత కృత్రిమ మేధ ఒక్కో తరంలో ఒక్కో సాంకేతికత పలకరిస్తున్నది. అది వెల్లువలా ముంచెత్తినప్పుడల్లా ఉద్యోగుల మదింపు ఉంటున్నది. వీటికి తోడు కొవిడ్, ఆర్థిక మాంద్యం, యుద్ధం లాంటి సందర్భాల్లోనూ ఉపాధికి కోత ఉంటున్నది. ఈ అనిశ్చితిలో ఉద్యోగాన్ని స్థిరంగా ఉంచుకునేందుకు మరింత శ్రమిస్తున్నారు. కొవిడ్ ముప్పు ఎప్పుడో తొలగిపోయింది. కానీ, అది అలవాటు చేసిన వర్క్ ఫ్రం హోమ్ మాత్రం అలాగే ఉండిపోయింది. పేరుకే ఇంట్లోంచి పని. కానీ అన్నివేళలా అందుబాటులో ఉండాల్సిందే. ఆఖరికి కంపెనీలు తెరుచుకున్నా సరే ఇంటికి వెళ్లాక కూడా పనిచేసే సౌకర్యాన్ని యజమానులు వీలైనంత మేరకు వినియోగించుకుంటున్నారు. ఒకప్పుడు కార్మిక సంఘాలు ఉండేవి. ఉద్యోగుల తరఫున మాట్లాడేవి. సంస్థలో కూడా ఉద్యోగుల మధ్య స్పష్టమైన పని విభజన ఉండేది.

ఇప్పుడు ఈ రెండు కొరవడటంతో ఎవరితో ఏ పనైనా చేయించవచ్చు, అడిగితే ఊరుకునేది లేదు అనే పరిస్థితి కనిపిస్తున్నది. ఎవరు ఎక్కువ పనిచేస్తే వాళ్లే గొప్ప, వ్యక్తిగత జీవితాన్ని ఎంతలా త్యాగం చేస్తే అంత మంచి ఉద్యోగి, ఆఫీసు పూర్తయినా ఆదివారాలైనా అందుబాటులో ఉండేవాడిదే నిబద్ధత అనే తరహా భావనలు పెరిగిపోవడం. సమయానికి వచ్చి, సమయానికి వెళ్లిపోవడాన్ని బద్ధకంగా చూసే దృక్పథం. రోజుకు పది గంటలపాటు అజమాయిషీ చేయడం, పది గంటలపాటు శ్రమించడం రెండూ ఒకటే అనే అపోహలో ఉండే యజమానులు తాము పనిచేస్తున్నాం కాబట్టి ఉద్యోగులు

కూడా పనిచేయాలని కోరుకోవడం. ఎంతవరకు పనిచేయాలి, చేయడం కుదరదని ఎప్పుడు చెప్పాలి, కుటుంబాన్ని తేలికగా తీసుకోకుండా వారికి ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వాలి, ఇంట్లో సమయం గడపడం అంటే కాలక్షేపం కాదు కలిసి ఉండటం లాంటి ఎన్నో అంశాల్లో ఉద్యోగులలో అస్పష్టత, అయోమయం.

### నారాయణ మంత్రం

కొన్ని దశాబ్దాల నుంచి, మరీ ముఖ్యంగా ప్రపంచీకరణ నేపథ్యంలో ఇంటికీ, ఆఫీసుకీ మధ్య సరిహద్దులు చెరిగిపోయిన పరిస్థితుల నుంచీ వర్క్-లైఫ్ బ్యాలెన్స్ గురించి చర్చలు జరుగుతూనే ఉన్నాయి. పనిగంటల ప్రస్తావనా మోగుతున్నది. కానీ, గత ఏడాది ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు నారాయణమూర్తి ఈ పనిగంటల గురించి కొన్ని కఠినమైన అభిప్రాయాలు చెప్పినప్పటి నుంచి వేడి రాజుకుంది. ఓ పాడ్‌కాస్టులో మాట్లాడుతూ మూర్తి 'పేదరికాన్ని తప్పించుకోవాలి అంటే కష్టపడి పనిచేయాల్సిందే అని మా తల్లిదండ్రులు నేర్పారు. ఆ మాటను అనుసరిస్తూ నేను 70 గంటల పనివారాన్ని సూచిస్తాను. ఎన్నో ఏళ్లుగా నేను వారానికి 85-90 గంటలు పనిచేస్తూనే వచ్చాను. పొద్దున 6.20 కల్లా ఆఫీసుకు వెళ్లి, రాత్రి 8:30 తర్వాతే బయటికి వచ్చేవాడిని' అన్నారు. ఈ మాటలు తీవ్రమైన చర్చకు, ట్రోలింగ్‌కి దారితీశాయి. తన కెరీర్‌ను నిర్మించుకునే వ్యక్తికీ, ఇతరుల కోసం చాకిరీ చేసే వ్యక్తికీ మధ్య పనిలో ఉండే ఉత్సాహాన్ని, ఆ పని అందించే ఫలితాలను ఈ సూచన పట్టించుకోలేదన్నది అన్నిటికంటే ముఖ్యమైన విమర్శ. సంస్థల్లో తెలియకుండా పెరుగుతున్న పని ఒత్తిడికీ, యాజమాన్యాల అత్యాశకీ, కరిగిపోతున్న కుటుంబ సమయానికీ ఈ మాటలు ప్రతీక అని చాలామంది భావించారు. కానీ నారాయణమూర్తి మాత్రం తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. తన మాటలకు ఎంతోమంది నుంచి అభినందనలు వెల్లువెత్తాయని మురిసిపోయారు. భర్తకు అండగా నిలిచే సుధామూర్తి ఈ వ్యాఖ్యల విషయంలోనూ భర్తను బలపరిచారు. వారానికి 70 గంటలు పనిచేసే అలవాటు తమ కుటుంబం అంతా ఉందని చెప్పారు. కానీ తమ వ్యాఖ్యల పట్ల మధ్యతరగతి కుటుంబాల్లో, సాధారణ ఉద్యోగులలో తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందని గ్రహించారో అప్పుడు మూర్తి స్వరం మారింది. అది తన వ్యక్తిగత అభిప్రాయం అనీ, ఎన్ని గంటలు పనిచేయాలీ అన్నది ఒకరి పరిస్థితులు, ఇష్టాయిష్టాలను బట్టి ఉంటాయని వాటిని బలవంతంగా ఆపాదించలేమని చెప్పుకొచ్చారు.

### స్పష్టమైన సిద్ధాంతాలు!

పారిశ్రామిక విప్లవం మొదలయ్యాక ఎంత త్వరగా, ఎంత ఎక్కువసేపు పనిచేస్తే అంత వేతనం అన్న తీరు మొదలైంది. 'ఒక మనిషికి ఓ పని అప్పచెప్పి రోజంతా చెయ్యమన్నా చేస్తాడు, పావుగంటలో చేయమన్నా చేస్తాడు. కాబట్టి వీలైనంత తక్కువ సమయంలోనే చేయించుకునే ప్రయత్నం చేయాలి' అనే నమ్మకం బలపడింది. దాంతో పనిగంటలు పెరిగిపోయాయి. వాటిని నియంత్రించేందుకు కార్మిక చట్టాలు వచ్చినా కూడా, వాటి ప్రభావం స్వల్పం. పైగా ఇంటర్నెట్, వర్క్ ఫ్రం హోం లాంటి పరిస్థితుల్లో ఏ పని ఎక్కడి నుంచైనా చేయించుకునే సౌలభ్యం వచ్చింది. ఆఫీసు కాస్తా నేరుగా పడకగదిలోకి దూరిపోయింది. దాంతో వృత్తి-కుటుంబాల మధ్య సమన్వయం గురించి రకరకాల సిద్ధాంతాలు మొదలయ్యాయి. వాటిలో కొన్ని బోర్డర్ థియరీ: కుటుంబం, ఆఫీసు, స్నేహితులు, చుట్టాలు మనిషి ఇలా వేర్వేరు సామాజిక వ్యవస్థలలో ఉంటాడు. వీటిమధ్య కదులుతుంటాడు. వీటిలో ఏ ఒక్క వ్యవస్థ తనను కట్టడి చేసినా, ఇతర వ్యవస్థల్లోకి చొచ్చుకుపోయినా సమస్య తప్పదు. బౌండరీ థియరీ: బోర్డర్ థియరీ పరిమితుల గురించి మాట్లాడితే బౌండరీ థియరీ పాత్రల గురించి చెబుతుంది. ఓ తండ్రిగా, భర్తగా, ఉద్యోగిగా, యజమానిగా, మిత్రుడిగా, బంధువుగా, వినియోగదారుడిగా వేర్వేరు పాత్రలలో ఉండే మనిషి వాటిమధ్య అయోమయానికి గురైతే బంధాలు బీటలువారతాయి. ఉదా? ఉద్యోగిగా వచ్చిన చిరాకును భర్తగా చూపించడం. కాంపెన్సేషన్ థియరీ: ఒక వ్యవస్థలో తనకు సంతృప్తి కలగకపోతే మరో వ్యవస్థలో దానికి పరిహారం పొందే ప్రయత్నం చేస్తామనే సిద్ధాంతమే ఇది. ఇంట్లో సమస్యలు ఉంటే ఆఫీసులో మరింతగా కష్టపడటం, బాస్ సరిగ్గా లేకపోతే బార్‌లో సేదతీరడం ఈ కోవలోకే వస్తాయి. ఇన్‌స్ట్రుమెంటల్ థియరీ: ఒక వ్యవస్థలో సంతోషం కోసం మరో వ్యవస్థలో మరింత తీవ్రంగా పనిచేస్తామని సూచించే సిద్ధాంతం ఇది. ఉదాహరణకు కుటుంబంతో కలిసి సెలవులకు వెళ్లేందుకు కొన్నాళ్లు ఆఫీసులో పడీపడీ పనిచేయవచ్చు. జీతం పెంచుతారనే ఆశతో ఇంటిని పట్టించుకోకపోవచ్చు. ఇవే కాదు స్పిల్ ఓవర్, సెగ్మెంటేషన్, ఫోర్ బర్నర్, ఫెసిలిటేషన్ వ్యక్తిగత-వృత్తిగత సమన్వయాల గురించి చాలా సిద్ధాంతాలే ప్రచారంలో ఉన్నాయి. ఇవన్నీ చెప్పే మాట ఒక్కటే! కారణం ఏదైనా పని, కుటుంబం రెండిటి మధ్య ఉండే విభజన రేఖ చెరిగిపోతే సమస్యలు తప్పవు. కానీ అలా జరిగిందని తెలుసుకునేదెలా? అందుకు పర్యవసానాలేంటి?

### ప్రమాద సూచికలు!

ఉద్యోగపు ఒత్తిడితో ముందు పాడయ్యేది ఆరోగ్యం. రక్తపోటు పెరగడం, కుంగుబాటు, సంతానలేమి, కూర్చుని కూర్చుని మధుమేహం లాంటి సమస్యలు రావడంతో పాటు చిన్నపాటి వైరస్‌ను ఎదుర్కోలేనంతగా రోగ నిరోధక శక్తి తగ్గిపోతుందని తేలింది. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ పరిశోధనలో వారానికి 55 గంటలకు మించి పనిచేసేవారిలో గుండెపోటు వచ్చే అవకాశం 13 శాతం ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు. గాలప్ అనే సంస్థ కనీసం 74 శాతం మంది ఉద్యోగులు ఏదో ఒక సమయంలో తట్టుకోలేని ఒత్తిడిని అనుభవిస్తున్నారనీ, ఓ 23 శాతం అయితే ఏకంగా హాస్పిటల్‌లో చేరుతున్నారని తేల్చింది. ఎక్కువ పనిచేయడం వల్ల ఎక్కువ ఉత్పాదకత పెరగడం అనేది భ్రమే అంటున్నారు. విరామం లేకుండా పనిచేయడం వల్ల 'బ్రెయిన్ ఫాగ్' లాంటి సమస్యలతో ఏకాగ్రత లోపిస్తుంది. నిస్సత్తువ, తలనొప్పి, అయోమయం లాంటి ఇబ్బందులు తలెత్తుతాయి. ఒకప్పుడు దశాబ్దాల తరబడి ఒకే సంస్థలో ఉద్యోగాలు చేసేవారు. కానీ, ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు. దీనికి ముఖ్య కారణం ఒత్తిడి అని పేర్కొంటున్నారు. ఈ విషయమై 'క్రోనోస్' అనే సంస్థ తలపెట్టిన అభిప్రాయ సేకరణలో 46 శాతం మంది మానవవనరుల అధికారులు ఉద్యోగులు మానేయడానికి ఒత్తిడే ముఖ్య కారణంగా పేర్కొన్నారు. ఈ పరిస్థితి దీర్ఘకాలికంగా అటు యాజమాన్యానికీ, ఇటు ఉద్యోగులకు కూడా నష్టమే కలిగిస్తుంది. గాలప్ సంస్థ చేసిన మరో సర్వేలో కేవలం 21 శాతం మందే తాము చేస్తున్న పనిని ఇష్టపడుతున్నట్టుగా చెప్పారు. మూడోవంతు మంది మాత్రమే వృత్తితోపాటు వ్యక్తిగత జీవితాన్ని సమన్వయం చేసుకోగలుగుతున్నట్టు ఒప్పుకొన్నారు. చాలామంది ఎక్కువ పని ఒత్తిడితో జీవితమంటేనే విరక్తి చెందుతున్నారు. ఆర్థిక సమస్యలు ఎదురైనా సరే, ఎంత విలువైన ఉద్యోగాన్నయినా సరే తృణప్రాయంగా వదిలేస్తున్నారు. క్వైట్ క్విటింగ్, గ్రేట్ రెజిగ్నేషన్ లాంటి ట్రెండ్స్ ఇందుకు అద్దం పడుతున్నాయి. పనికి మారుపేరుగా నిలిచే జపాన్‌లాంటి దేశాల్లోనే ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తున్నదంటే పనితో జనం ఎంతగా విసిగిపోయారో అర్థం చేసుకోవచ్చు.

### పరిష్కారాలు ఉన్నాయి!

అనుమానం లేదు. కుటుంబం, ఉద్యోగాల మధ్య వైరుధ్యం స్పష్టంగానే ఉంది. కానీ ఇదేమీ పరిష్కారం లేని సమస్య కాదు. పెద్దల దగ్గర నుంచి వ్యక్తిత్వ వికాస నిపుణుల వరకూ చాలామంది చెబుతున్న సూచనల్లో కొన్ని ముఖ్యమైనవి ఇవీ! ఆఫీసు కూడా కుటుంబంలాంటిదే అని చెప్పడం తేలికే. కానీ ఉద్యోగి తన అసలు కుటుంబానికి కూడా కాస్త సమయం కేటాయించేలా సంస్థలే వెసులుబాటు కల్పించాలి. కచ్చితమైన పనివేళలు, నైపుణ్యానికి తగిన పని, శ్రమకు తగిన గుర్తింపు ఇవేవీ అసాధ్యం కాదు. అవసరం కూడా! సంస్థకు ఏం కావాలి, ఉద్యోగి ఏం చేయాలనుకుంటున్నాడు అనే అంశాల మధ్య సమన్వయం సాధిస్తే పని తేలికైనట్టే! మానవవనరుల విభాగం అంటే కేవలం ఉద్యోగులను నియమించే, తొలగించే, సదుపాయాలు కల్పించే వ్యవస్థగానే ఇప్పటికీ ఉంది. అది యజమానికి అనుగుణంగానే పనిచేస్తుందనే అపప్రథ బలపడుతూనే వస్తున్నది. ఉద్యోగులతో వ్యక్తిగతంగా మాట్లాడటం, వారి ఇబ్బందులను తెలుసుకోవడం లాంటి చర్యలు ఉండాలి. అవసరమైతే ఒక మానసిక నిపుణుడు కూడా అందుబాటులో ఉండాలి. సెలవులను వాడుకోవడం ఓ హక్కు. చేస్తున్న పనికి ప్రతిఫలం. కుటుంబంతో గడిపేందుకు, సేదతీరేందుకు అవకాశం. అందుకే చాలా సంస్థలు సెలవులను పూర్తిగా వాడుకోమంటూ ప్రోత్సహిస్తున్నాయి. షిఫ్ట్ డ్యూటీలలో పనిచేసేవారికి ఈ వర్క్-లైఫ్ సమన్వయం మరింత గడ్డుగా మారుతుంది. వీరికి అమలుచేయాలని సూచిస్తున్నారు. వారంలో నాలుగు రోజులు ఎక్కువ గంటలు పనిచేసి, మిగతా మూడు రోజులు సెలవు తీసుకోవడం ఈ విధానానికి ఓ ఉదాహరణ. ఇంట్లో మొబైల్ ఫోన్ల వాడకం శ్రుతిమించడం వల్ల అందులో ఉండే ఆఫీసు పనుల మీద దృష్టి మళ్లుతుందనీ, అలాకాక కాలక్షేపం కోసం ఫోన్ చూసినా కుటుంబంతో గడిపే సమయం మీద ప్రభావం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. భార్యాభర్తలు ఇద్దరూ ఇంటి పనిని పంచుకోవడం వల్ల ఆఫీసు ఒత్తిడిని మర్చిపోతారనీ, కుటుంబంతో బంధాన్ని పెంచుకుంటారనీ పరిశోధనలు చెబుతున్నాయి.

వృత్తి నైపుణ్యాలను పెంచుకోవడం వల్ల ఉద్యోగ భద్రత పెరుగుతుంది. తక్కువ పనివేళలతో ఎక్కువ ప్రభావాన్ని చూపగలుగుతారు. నచ్చిన సంస్థను ఎంపిక చేసుకోగలుగుతారు. ఆఫీసు రాజకీయాలతో పనిలేకుండా రాణించగలుగుతారు. అలాంటివారి వృత్తి-వ్యక్తిగత జీవితాల మధ్య సమన్వయం ఎక్కువగా ఉన్నట్టు తేలింది.

ఇవి కొన్ని సూచనలు మాత్రమే! సమస్య ఉందీ అని గుర్తించడమే కీలకం. అది స్పష్టమయ్యాక అటు యాజమాన్యాలు, ఇటు ఉద్యోగులు ఏదో ఒక పరిష్కారం కోసం ప్రయత్నించినప్పుడు సవాలక్ష మార్గాలు కనిపిస్తాయి. ఇంట్లో వ్యక్తులు కూడా తమ మధ్యే తిరుగుతూ మధనపడుతున్న ఆ వ్యక్తి బాధను గుర్తించే ప్రయత్నం చేయాలి. 'ఏదో ఆఫీసు గొడవ అయి ఉంటుంది' అని సరిపెట్టుకోకుండా తన బాధను తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఇంటికి వచ్చాక ఆఫీస్ మెయిల్స్ చూసుకోవడం, అవసరమైనప్పుడు వాటికి జవాబు ఇవ్వడం చాలా చిన్నవిషయంగా తోచవచ్చు. కానీ అలాంటి పనులు కూడా వ్యక్తిగత జీవితంలోకి చొరబాటే అంటున్నది వర్జీనియా టెక్ వెలువరించిన ఓ పరిశోధన పత్రం.

### సైన్స్ చెబుతున్న కబుర్లు

రోజూ కాసేపు వ్యాయామం చేయడం వల్ల మరింత ఆత్మవిశ్వాసంగా, చురుగ్గా పని చేయగలమనీ%ౌ% తద్వారా ఉద్యోగపు ప్రభావం వ్యక్తిగత జీవితం మీద ఉండదని ఓ 500 మంది మీద జరిగిన పరిశోధనలో తేలింది. వర్క్-లైఫ్ బ్యాలెన్స్ మనుషుల సమస్య మాత్రమే కాదట. పుట్టిన పిల్లల్నీ, వేటనీ చూసుకోవాల్సిన సింహాలుబీ పెద్ద గుంపు మధ్య ఉండే చీమలకు కూడా ఈ ఇబ్బంది ఉన్నదట. డెస్క్ పక్కన ఓ చిన్న మొక్క పెట్టుకోవడం లేదా పనిచేసేవారికి కనిపించేట్టుగా మొక్కలు ఉంచడం వల్ల పని ఒత్తిడి తగ్గి ఇంటికి దగ్గరగా ఉన్న భావన కలుగుతుందని జపాన్‌లోని హ్యోగో విశ్వవిద్యాలయంలో జరిగిన పరిశోధన చెబుతున్నది. పని ఒత్తిడి ఎక్కువగా ఉండేవారు తమ పిల్లల పోషక అవసరాలను సరిగా తీర్చలేకపోతున్నారని 'టెంపుల్ యూనివర్సిటీ' పరిశోధన నిరూపించింది. 3,700 మంది తల్లిదండ్రులను పరిశీలించాక తేల్చిన విషయమిది.

### నాణ్యత ముఖ్యం

వారానికి 70 లేదా 90 గంటలు పనిచేయాలన్న మాట పెద్ద చర్చకే దారితీసింది. ఈ సందర్భంగా కొందరు వ్యాపారవేత్తలు చెప్పిన అభిప్రాయాలు కూడా ఆసక్తికరంగానే ఉన్నాయి.

1 ఎంతసేపు పని చేశాం అన్నది కాదు ఎంత నాణ్యంగా పనిచేశామన్నదే ముఖ్యం. అయినా ఇంట్లో గడపకుండా, స్నేహితులతో మాట్లాడకుండా, పుస్తకాలు చదవకుండా, ఆలోచించడానికే సమయం ఇవ్వకుండా మనం సరైన నిర్ణయాలను ఎలా తీసుకోగలం? (ఆనంద్ మహీంద్ర %-% మహీంద్ర గ్రూప్ చైర్మన్)

2 మన దేశంలో పని సంస్కృతి మారాలి. పై స్థాయిలో వ్యక్తులు కేవలం కబుర్లతోనే ఆగిపోకూడదు. ఆ మాటకు వస్తే ఎక్కువ గంటలు పనిచేయాలనే సిద్ధాంతం వారితోనే మొదలైతే బాగుంటుంది. (రాహుల్ బజాజ్ బజాజ్ ఆటో మేనేజింగ్ డైరెక్టర్)

3 నేను వారానికి వంద గంటలు పనిచేసిన రోజులు కూడా ఉన్నాయి. దానివల్ల నా ఆరోగ్యం దెబ్బతిన్నది. ఒత్తిడితో ఏడ్చేదాన్ని. కానీ ఎంత ఎక్కువ పనిచేస్తే అంత ఉత్పాదకత అన్న భ్రమలు తొలగిపోయాయి. ఎంత తెలివిగా, సులువుగా పనిచేస్తామో అంత ఉత్పాదకత వస్తుంది. (రాధిక గుప్త %-% ఎడల్‌వెస్ మ్యూచ్యువల్ ఫండ్ సీఈఓ)

4 అతిగా పనిచేయడం విజయానికి కాదు, అనారోగ్యానికి దారితీస్తుంది. వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యం ఇవ్వడం అనేది ఓ ఎంపిక కాదు అవసరం. నా దృష్టిలో తెలివిగా పనిచేయడానికీ బానిసలా పనిచేయడానికీ తేడా ఉంది. (హర్ష్ గోయెంకా %-% ఆర్‌పీజీ గ్రూప్ చైర్మన్) పని ఒత్తిడి ఆధునిక జీవితం కోసం చేసిన త్యాగమో, కష్టపడటం వల్ల ఏర్పడే దుష్ప్రభావమో కాదు. దాన్ని ఓ సామాజిక సమస్యగా అందరూ గుర్తించినప్పుడే వ్యక్తికీ, తను చేసే పనికీ, తను భాగస్వామి అయిన సమాజానికి విలువ, సార్థకత!

---

# అది ఎవరు నిద్రాదేవి




'పండుగ అని కూడా లేదు. ఎప్పుడూ నట్టింట్లో నిద్రపోవడమేనా?' మిట్ట మధ్యాహ్నం సోఫాలో పడుకున్న నిశితతో కోపంగా అన్నాడు మిథేశ్. 'నిద్రాదేవి రమ్మన్నప్పుడు రాదు. వచ్చినప్పుడే పడుకోవాలి' అని కసిరింది నిశిత. 'ఈ మధ్య నీ వ్యవహారం ఏమీ బాలేదు' కరుగ్గా అన్నాడు మిథేశ్. 'నేనేం చేశా?' విసుగ్గా అంది నిశిత. 'సాయంత్రం మీ అమ్మవాళ్ల ఇంటికి వెళ్లి.. అక్కడే దీనిపై మాట్లాడదాం' అంటూ రూమ్‌లోకి వెళ్లి డోర్ వేసుకొన్నాడు మిథేశ్. గంట గడిచింది మిథేశ్ గదిలోంచి వణుకుతూ బయటికి వచ్చిన వంట మనిషి రాము మెట్లు దిగుతూ.. 'అమ్మగారూ.. మన మిథేశ్ బాబును ఎవరో చంపేశారు' అంటూ కేకేశాడు. దీంతో మిగతా ఇద్దరు పనివాళ్లు పరుగెత్తుకొచ్చారు. రాము అరుపులకు వెంటనే నిద్ర మేల్కొన్న నిశిత.. గదిలోకి పరిగెత్తింది. రక్తపు మడుగులో మిథేశ్ పడి ఉన్నాడు. అది చూసి హతాశురాలైంది నిశిత. అరగంటలో క్రైమ్ స్పాట్‌కు రుద్ర అండ్ టీమ్ చేరుకున్నారు. ఏం జరిగిందంటూ అందర్నీ ప్రశ్నించడం మొదలుపెట్టారు. 'ఇంట్లో మొత్తం ఎంతమంది?' నిశితను ప్రశ్నించాడు రుద్ర. 'మిథేశ్, నేను ఇంకో ముగ్గురు పనివాళ్లు' సమాధానం ఇచ్చింది. 'ఇద్దరికి ముగ్గురు పనివాళ్లా?' ఆశ్చర్యపోయాడు హెడ్‌కానిస్టేబుల్ రామస్వామి. 'మా ఇల్లు చాలా పెద్దది సార్. ఇద్దరం ఉద్యోగులమే! ఇంటిని చక్కబెట్టేవాళ్లు, వంట చేసేవాళ్లు.. ఇలా ఉండాలిగా' బదులిచ్చింది నిశిత. 'ముందుగా హత్యను ఎవరు చూశారు?' అడిగాడు రుద్ర. రాము వైపు చేయి చూపించింది నిశిత. 'నీ పేరేంటి?' ప్రశ్నించాడు రుద్ర. 'రాము సార్!' అన్నాడు.. 'ఏం చేస్తావ్?' మళ్లీ ప్రశ్నించాడు రుద్ర. 'వంటవాణ్ని సార్' అన్నాడు. 'హత్య జరిగిన సమయంలో ఏం చేస్తున్నావ్?' అని ప్రశ్నించాడు. 'సార్‌కు బ్రేక్‌ఫాస్ట్ రెడీ చేసి గదిలోకి తీసుకెళ్లా సార్.. ఇంతలో ఆయన రక్తపు మడుగులో ఉండటం చూసి భయపడిపోయా. వెంటనే కిందికి వచ్చి అమ్మగారికి చెప్పా' వణికిపోతూనే చెబుతూ ఒక్కసారిగా స్పృహకోల్పోయాడు రాము. వెంటనే అతణ్ని పక్కకు తీసుకెళ్లిన సిబ్బంది.. కాస్త మజ్జిగ అందించారు. మిథేశ్ సిటీలో ఓ పాపులర్ ఆంత్రప్రెన్యూర్ కావడంతో హత్య విషయం దుమారం రేపింది. మిథేశ్ ఇంటి చుట్టూ మీడియా ప్రతినిధులు గుమిగూడారు. అక్కడ అంతా గందరగోళంగా ఉంది. ఇదే సమయంలో అక్కడే ఉన్న పనివాళ్లు రుద్ర దగ్గరికి వచ్చారు. 'సార్.. మేం ఇంటికి వెళ్తాం' అన్నారు. 'ఎందుకు.. అంత అర్జెంట్??' ప్రశ్నించాడు రుద్ర. ఇద్దరూ మిన్నకుండిపోయారు. ఇంటికి వెళ్తామన్న ఇద్దరు పనివాళ్లు దంపతులు. భర్త సుబ్బయ్య తోటమాలిగా పనిచేస్తే.. భార్య శాంతమ్మ ఇంటిని చక్కబెడుతుంది. 'మేడమ్.. మీ భర్త హత్య జరిగిన సమయం సుమారు ఒంటిగంట. అప్పుడు మీరు ఏం చేస్తున్నారు?' నిశితను అడిగాడు రుద్ర. 'మధ్యాహ్నం నాకు నిద్రపోవడం అలవాటు. దీంతో నేను హాల్‌లో పడుకొన్నాను. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంటికొచ్చిన మిథేశ్.. నాతో ఇదే విషయమై చిన్న గొడవపడ్డాడు. తర్వాత రూమ్‌లోకి వెళ్లి తలుపు వేసుకొన్నాడు. ఇలాంటి గొడవలు మాకు ఎప్పుడూ ఉండేవే. దీంతో నేనూ పడుకొన్నాను. గంట-గంటన్నర తర్వాత రాము పరుగెత్తుకొంటూ వచ్చి నన్ను నిద్రలేపాడు. అయ్యగారు చనిపోయారంటూ బోరుమన్నాడ'ని చెప్తూపోయింది నిశిత. 'మీకు ఎవరైనా శత్రువులు ఉన్నారా?' అని రుద్ర అడిగిన ప్రశ్నకు లేరంటూ తలూపింది నిశిత. 'పనివాళ్లు ఎంతకాలంగా ఇక్కడ పనిచేస్తున్నారు?' అడిగాడు. సుమారు ఐదేండ్లుగా అంటూ బదులిచ్చింది. వాళ్లను కూడా ఇంటరాగేషన్ చేయడానికి రుద్ర వెళ్తుండగా.. 'సార్.. వాళ్ల మీద నాకు ఎలాంటి అనుమానం లేదు. ఎందుకంటే ఒంటిగంట సమయంలో శాంతమ్మ స్టోర్ రూమ్‌లో పాత సామాను సర్దుతున్నది. సుబ్బయ్య మొక్కల పని చూస్తున్నాడు' చెప్పింది నిశిత. 'మరి.. రాము?' సూటిగా ప్రశ్నించాడు రుద్ర. 'వాడు.. వంట వండుతున్నాడు' బదులిచ్చింది. నిశిత చెప్పింది నిజమేనన్నట్టు పనివాళ్లు ఇద్దరు తలూపారు. ఇంతలో రాముకు మెలకువ వచ్చింది. హత్య జరిగిన సమయంలో ఏం చేస్తున్నావంటూ అప్పుడే లేచిన రామును రుద్ర ప్రశ్నించాడు. వంట చేస్తున్నట్టు బదులిచ్చాడు. గదిలో ఎలాంటి క్లూస్ దొరకలేదని ఫోరెన్సిక్ టీమ్ చెప్పింది. 'సార్.. ఇది హై ప్రొఫైల్ కేసు. త్వరగా సాల్వ్ చేయాలి' అంటూ రామస్వామి అంటుండగానే.. 'ఇది హైప్రొఫైల్ కేసు.. నిజమే బాబాయ్.. అయితే, లో ఐక్యూతో నేరస్తులు ఇంత త్వరగా దొరుకుతారని అనుకోలేదు' అంటూ రుద్ర నవ్వాడు. ఏమీ అర్థం కాలేదన్నట్టు రామస్వామి విస్తుపోయాడు. ఇంతలో లేడీ కానిస్టేబుల్ నిశితను తమదైన శైలితో విచారించడంతో అసలు విషయాన్ని మొత్తం చెప్పేసింది. అంతకుముందే రాముకు కూడా ఇదే ట్రీట్‌మెంట్ ఇవ్వడంతో.. నిశిత, తాను కలిసే మిథేశ్‌ను హత్య చేసినట్టు ఒప్పేసుకొన్నాడు. ఇంతకీ, మిథేశ్‌ను నిశిత-రాము కలిసి హత్య చేశారని రుద్ర ఎలా కనిపెట్టినట్టు?

### అది ఎవరు?

మిథేశ్ హత్య జరిగిన సమయం మధ్యాహ్నం ఒంటిగంట. ఆ సమయంలో ఎవరైనా లంచ్ చేస్తారు. అయితే, మిథేశ్‌కు బ్రేక్‌ఫాస్ట్ ఇవ్వడానికి వెళ్లానని రాము అబద్ధం చెప్పి రుద్రకు అనుమానం కలిగించాడు. మరోవైపు, మిథేశ్ హత్య జరిగిన సమయంలో తాను పడుకొన్నానని, రాము వచ్చి పిలిస్తేనే తనకు మెలకువ వచ్చిందన్న నిశిత.. హత్య సమయంలో పనిమనుషులు ఎవరేం చేస్తున్నారో కరెక్ట్‌గా చెప్పింది. అంటే, ఆమె నిద్రపోవడం అబద్ధమని తేలింది. కాగా, భార్య-భర్తలైన పనివాళ్లు సుబ్బయ్యకు, శాంతమ్మకు అనుమానం రాకుండా రాము, నిశిత కలిసే ఈ హత్య చేశారని, రాముతో తనకున్న అక్రమ సంబంధాన్ని కనిపెట్టిన మిథేశ్ ఎక్కడ దాన్ని బయటపెడతాడోనన్న భయంతో నిశిత ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్టు విచారణలో తేలింది.

---

## ఈ రెండు ఇన్ఫెక్షన్లు క్యాన్సర్‌కు ప్రధాన కారణం కావచ్చు



క్యాన్సర్ ఒక ప్రమాదకరమైన, తీవ్రమైన వ్యాధి, ఇది శరీరంలోని ఏ భాగంలోనైనా సంభవించవచ్చు. దీనికి సకాలంలో చికిత్స చేయకపోతే, అది మరణానికి కూడా దారితీయవచ్చు. దీని కారణంగా, రోగులు ప్రాణాలు కూడా కోల్పోవచ్చు. అటువంటి ప్రమాదాలను తగ్గించడానికి, మీరు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి. క్యాన్సర్ మొదటి దశలో ఉన్నప్పుడు, దాని ప్రారంభ పరీక్షల ద్వారా వ్యాధిని గుర్తించవచ్చు. ఈ రోజు మనం క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే అటువంటి ఇన్ఫెక్షన్ల గురించి తెలుసుకుందాం..

### హెపటైటిస్ బి, సి వైరస్లు

హెపటైటిస్ బి, సి వైరస్‌లు కాలేయ క్యాన్సర్‌కు కారణమయ్యే దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్‌లు. ఈ వైరస్‌లు రక్తం, లైంగిక సంబంధం ద్వారా లేదా తల్లి నుండి బిడ్డకు వ్యాపిస్తాయి. హెపటైటిస్ నివారించడానికి మొదటి క్యాన్సర్ వ్యాక్సిన్ 1985 లో ప్రవేశపెట్టారు. హ్యూమన్ పాపిల్లోమావైరస్ ఈ వైరస్ గర్భాశయ క్యాన్సర్‌తో ముడిపడి ఉంది. ఈ బ్యాక్టీరియా కడుపు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది.

### గర్భాశయ సంక్రమణ

గర్భాశయ ఇన్ఫెక్షన్ విషయంలో సరైన చికిత్స చాలా ముఖ్యం. ఇది వేగంగా కోలుకోవడానికి సహాయపడుతుంది. ఇది తీవ్రమైన రూపాన్ని తీసుకోకుండా సమయానికి ఆపడం చాలా ముఖ్యం. గర్భాశయ సంక్రమణకు సకాలంలో చికిత్స చేయకపోతే, మహిళలు సంతానోత్పత్తి సంబంధిత సమస్యలను ఎదుర్కొంటారు. గర్భాశయ ఇన్ఫెక్షన్ కారణంగా క్యాన్సర్ వచ్చే ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. గర్భాశయ ఇన్ఫెక్షన్ కారణంగా గర్భాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది.

### మానవ పాపిల్లోమావైరస్

హ్యూమన్ పాపిల్లోమా వైరస్ అనేది ఒక రకమైన ఇన్ఫెక్షన్, ఇది తరచుగా లైంగిక సంపర్కం ద్వారా వ్యాపిస్తుంది. వైరస్ కణాలలో మార్పులకు కారణమవుతుంది. దీనివల్ల ఈ క్యాన్సర్ కణాలు అదుపు లేకుండా పెరుగుతాయి. ఒక వ్యక్తి శరీరంలో రోగనిరోధక శక్తి బలహీనమైనప్పుడు ఇది జరుగుతుంది. ఆపై శరీరం ఇకపై వైరస్‌తో పోరాడలేకపోతుంది. ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ఆంధ్రజ్యోతి బాధ్యత వహించదు.)

## నష్టాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 74వేల పాయింట్లకు పడిపోయింది. ప్రధాన బెంచ్‌మార్క్ సూచీలన్నీ ప్రారంభంలోనే లాభాలను కోల్పోయాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే.. సెన్సెక్స్ 74,392.54 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 74,401.11 గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యల్పంగా 73,770.59 పాయింట్లకు చేరింది. చివరకు 200.85 పాయింట్ల నష్టంతో 73,828.91 వద్ద ముగిసింది. నిఫ్టీ 73.30 తగ్గి.. 22,397.20 పాయింట్ల వద్ద స్థిరపడింది. దాదాపు 1,463 షేర్లు పెరగ్గా.. 2,348 షేర్లు పతనమైంది. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, హీరో మోటోకార్ప్, ఇండస్ఇండ్ బ్యాంక్, హిందాల్కో ఇండస్ట్రీస్ నష్టపోయాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, సిప్లా, ఎన్‌టీపీసీ లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.5 శాతం తగ్గాయి. రంగాల వారీగా చూస్తే ఆటో, ఐటీ, మెటల్, మీడియా, రియాల్టీ 0.5శాతం నుంచి ఒకశాతం పతనం కాగా.. పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 0.5 శాతం పెరిగాయి.

## యూజర్లకు బీఎస్ఎన్ఎల్ హోలీ ధమాకా ఆఫర్ ఈ ప్లాన్స్ వ్యాలిడిటీని పెంచిన ప్రభుత్వ టెలికాం సంస్థ




ప్రముఖ ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్‌కు 9కోట్లకుపైగా మొబైల్ యూజర్లు ఉన్నారు. వినియోగదారులందరికీ కోసం బీఎస్ఎన్ఎల్ హోలీ ధమాకా ఆఫర్‌ని ప్రకటించింది. ఈ ఆఫర్ కింద భారీగా రీచార్జ్ ప్లాన్ల చెల్లుబాటును పెంచింది. ఇది వినియోగదారులకు ఎంతో ప్రయోజనకరం చేకూరనున్నది. ఈ ఆఫర్‌ను కంపెనీ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్ ద్వారా ప్రకటించింది. మార్చి నెలలో యూజర్ల కోసం మరింత ఆకర్షణీయమైన ఆఫర్‌లను తీసుకురావాలని బీఎస్ఎన్ఎల్ యోచిస్తున్నది. పండుగ సీజన్‌లో వినియోగదారులకు ఉత్తమ సేవలను అందించనున్నది. ఇటీవల బీఎస్ఎన్ఎల్ సరసమైన రీచార్జ్ ప్లాన్ ద్వారా ప్రైవేట్ టెలికాం కంపెనీలకు గట్టి సవాల్ విసురుతున్నది.

**హోలీ ధమాకా ఆఫర్..**

బీఎస్ఎన్ఎల్ హోలీ సందర్భంగా యూజర్లకు రీచార్జ్ ప్లాన్స్ వాలిడిటీని పెంచింది. బీఎస్ఎన్ఎల్ రూ.2399 ప్రీపెయిడ్ ప్లాన్‌కు 30 రోజుల అదనంగా వ్యాలిడిటీని పెంచింది. గతంలో ఈ ప్లాన్ చెల్లుబాటు 395 రోజులు ఉండగా.. ప్రస్తుతం 425 రోజులకు పెంచింది. ఈ ప్లాన్‌లో భారత్ అంతటా అపరిమిత కాలింగ్ సౌకర్యం అందించనున్నది. అలాగే, ఢిల్లీ, ముంబయిలోని ఎంటీఎన్ఎల్ నెట్‌వర్క్‌లో కూడా ఉచిత కాలింగ్ అందుబాటులో ఉంటుంది. ఈ ప్లాన్‌లో వినియోగదారులు ప్రతిరోజూ 2జీబీ హై స్పీడ్ డేటా, వంద ఉచిత ఎస్ఎంఎస్‌లను పొందవచ్చు. ఇది మొత్తం ప్లాన్ వ్యవధిలో మొత్తం 850 జీబీ డేటా అందుతుంది. దాంతో పాటు బీఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్ బీటీవీ ఉచిత సబ్‌స్క్రిప్షన్‌తో కొన్ని ఓటీటీ యాప్‌ల యాక్సెస్ సైతం లభించనున్నది. బీఎస్ఎన్ఎల్ సరసమైన ప్లాన్లను అందించడమే కాకుండా దాని నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలను కూడా బలోపేతం చేస్తోంది. 2025 ప్రథమార్థంలో భారతదేశం అంతటా ఒక లక్ష కొత్త 4జీ మొబైల్ టవర్లను ఏర్పాటు చేయాలని కంపెనీ యోచిస్తోంది. గత సంవత్సరం బీఎస్ఎన్ఎల్ దేశవ్యాప్తంగా 65వేల కంటే ఎక్కువ 4జీ మొబైల్ టవర్లను ఏర్పాటు చేసింది. మిగతా టవర్లు రాబోయే నెలల్లో అందుబాటులోకి రానున్నాయి. దాంతో వినియోగదారులకు మెరుగైన నెట్‌వర్క్ కనెక్టివిటీని అందించనున్నాయి. బీఎస్ఎన్ఎల్ ఈ కొత్త ప్లాన్స్, నెట్‌వర్క్ విస్తరణ ప్రస్తుత కస్టమర్లకు ప్రయోజనకరంగా ఉండడంతో పోటీ యుగంలో ప్రైవేట్ టెలికాం కంపెనీలకు పెద్ద ఇబ్బందికరంగా మారాయి. ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ సేవలను మెరుగుపరిచేందుకు వినియోగదారులకు తక్కువ ధరకే.. అధిక నాణ్యత గల టెలికాం సేవలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొంది.

## సిప్‌లకు తగ్గుతున్న ఆదరణ

**ఫిబ్రవరిలో 26వేల కోట్లకే పరిమితం..**




ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌ల్లోకి పెట్టుబడులు గత నెల ఫిబ్రవరిలో తగ్గుముఖం పట్టాయి. గతంతో పోల్చితే 26 శాతం పడిపోయి రూ.29,303 కోట్లకే పరిమితమయ్యాయి. అంతకుముందు నెల జనవరిలో రూ.39,688 కోట్లుగా, డిసెంబర్‌లో రూ.41,156 కోట్లుగా ఉండటం గమనార్హం. స్టాక్ మార్కెట్ ఒడుదొడుకుల నడుమ స్మాల్, మిడ్‌క్యాప్ స్కీముల్లో పెట్టుబడులు క్రమేణా క్షీణిస్తున్నట్టు మార్కెట్ నిపుణులు చెప్తున్నారు. ఫిబ్రవరిలో స్మాల్‌క్యాప్‌లోకి ఇన్వెస్ట్‌మెంట్లు రూ.3,406 కోట్లుగా, మిడ్‌క్యాప్‌లోకి రూ.3,722 కోట్లుగా ఉన్నాయి. జనవరిలో ఇవి వరుసగా రూ.2,866 కోట్లు, రూ.3,063 కోట్లుగా ఉన్నాయి. ఇక సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్)లోకి గత నెల వచ్చిన పెట్టుబడుల విలువ రూ.25,999 కోట్లుగా ఉన్నది. అయితే ఇది మూడు నెలల కనిష్ఠం. జనవరిలో రూ.26,400 కోట్లు, డిసెంబర్‌లో రూ.26,459 కోట్లుగా ఉన్నాయి. కాగా, థీమ్యాటిక్ ఫండ్స్‌లోకి రూ.5,711 కోట్లు, ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్‌ల్లోకి రూ.5,104 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఈక్విటీలు కాకుండా గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్)ల్లోకి ఫిబ్రవరిలో రూ.1,980 కోట్ల పెట్టుబడులు రాగా, జనవరిలో ఇవి రూ.3,751 కోట్లుగా ఉండటం గమనార్హం. డెట్ మ్యూచువల్ ఫండ్స్ నుంచి మాత్రం ఫిబ్రవరిలో రూ.6,525 కోట్లు తరలిపోయాయి.

## కోరమాండల్ చేతికి ఎన్ఏసీఎల్

Coromandel

ప్రముఖ ఎరువుల తయారీ సంస్థ కోరమాండల్ ఇంటర్నేషనల్.. హైదరాబాద్‌కు చెందిన ఎన్ఏసీఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను హస్తగతం చేసుకోబోతున్నది. రూ.820 కోట్లతో 53 శాతం వాటాను కొనుగోలు చేసిన సంస్థ..మరో 26 శాతం అదనపు వాటాను ఓపెన్ ఆఫర్ ద్వారా కొనుగోలు చేయడానికి సిద్ధమైంది. ఈ విషయాన్ని సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. 53.13 శాతం వాటాకు సమానమైన 10,68,96,146 ఈక్విటీ షేర్లను కొనుగోలు చేయడానికి కంపెనీ బోర్డు అనుమతినిచ్చింది. ఇందుకు సంబంధించి కోరమాండల్ ఇంటర్నేషనల్, ఎన్ఏసీఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, కే లక్ష్మి రాజు(ప్రమోటర్), బ్రైట్ టౌన్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వయిజర్ ప్రైవేట్ లిమిటెడ్‌లు వాటా కొనుగోలు ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ కొనుగోలు ఒప్పందం వచ్చే కొన్ని నెలల్లో ముగియనున్నదని కోరమాండల్ వర్గాలు వెల్లడించాయి.

# మళ్లీ అమ్మకానికి ఎల్ఐసీ వాటా

**మళ్లీ అమ్మకానికి ఎల్ఐసీ వాటా**
**3 శాతం వరకు విక్రయించే యోచనలో కేంద్రం**
**రెండేండ్లలో 10 శాతం సేల్ లక్ష్యం**




ప్రభుత్వ రంగ జీవిత బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ)లో మరింత వాటాలను అమ్మేందుకు మోదీ సర్కారు సిద్ధమవుతున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో మార్కెట్ పరిస్థితులనుబట్టి 2 నుంచి 3 శాతం వాటాలను విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు సమాచారం. అంటే స్టాక్ మార్కెట్లు నష్టాల్లో నడిస్తే తక్కువగా, లాభాల్లో పరుగులు పెడితే ఎక్కువగా ఎల్ఐసీ నుంచి ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణలు ఉంటాయన్నమాట.

**2027కల్లా 10 శాతం..**

రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఒకేసారి పెద్దమొత్తంలో కాకుండా కొద్దికొద్దిగానైనా ఎక్కువసార్లు వాటాలను అమ్మకానికి పెట్టి వీలున్నంత గరిష్ఠంగా సొమ్ము చేసుకోవాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తున్నది. ఇక 2027 మే 16కల్లా ఎల్ఐసీలో 10 శాతం వాటాను ఎట్టి పరిస్థితుల్లోనైనా అమ్మేయాలని కేంద్రం భావిస్తున్నది. స్టాక్ మార్కెట్ రెగ్యులేటర్ సెబీ మినిమం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ నిబంధనల్ని అందుకోవాలంటే ఇది తప్పనిసరి. 2022 మే నెలలో ఎల్ఐసీలో 3.5 శాతం వాటాను ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) ద్వారా కేంద్రం అమ్మేసిన విషయం తెలిసిందే. తద్వారా రూ.21,000 కోట్లను ఖజానాకు తరలించగా, దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ఎల్ఐసీ అడుగు పెట్టింది. అయితే మినిమం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ రూల్స్‌ను కంపెనీ పాటించలేపోతున్నది. ఈ నేపథ్యంలోనే మూడేండ్ల గడువు లభించింది. ఇది 2027 మే 16తో ముగియనున్నది. ఈలోపు ఎల్ఐసీలో 10 శాతం ప్రభుత్వ వాటాలను అమ్మాలని చూస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ ఏప్రిల్‌తో మొదలయ్యే ఏడాదిలో 3 శాతం మేర వాటాలను విక్రయించాలని చూస్తున్నారు.

**మరికొన్నింటిలో..**

వచ్చే మూడేండ్లకుపైగా కాలంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రణాళికలో భాగంగా ఎల్ఐసీతోపాటు పలు ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లోనూ వాటాలను అమ్మేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఆయా కంపెనీల జాబితాను కూడా సిద్ధంగా ఉంచినట్టు చెప్తున్నారు. ఈ క్రమంలోనే ఇందుకోసం మర్చంట్ బ్యాంకర్లు, లీగల్ అడ్వైజర్ల సహాయార్థం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ శాఖ (దీపం) దరఖాస్తులను ఆహ్వానించింది.

**నష్టాల్లో ఎల్ఐసీ షేర్లు**

గడిచిన ఏడాదికిపైగా కాలంలో ఎల్ఐసీ షేర్ విలువ 23.29 శాతం క్షీణించడం గమనార్హం. గత ఆరు నెలల్నే తీసుకుంటే 26.66 శాతం పతనం కనిపిస్తున్నది. ఈ నెల రోజుల్లోనే 3.37 శాతం పడిపోయింది. దీంతో ఎల్ఐసీ షేర్లలో పెట్టుబడులు పెట్టిన మదుపరులకు నష్టాలే మిగులుతున్నట్టవుతున్నది. నిజానికి దేశంలోనే అతిపెద్ద సంస్థాగత మదుపరి ఎల్ఐసీ. వందలాది కంపెనీల్లో ఎల్ఐసీకి వాటాలున్నాయి. అయితే స్టాక్ మార్కెట్లు గతకొద్ది నెలలుగా నేలచూపుల్నే చూస్తుండటంతో ఈ వాటాలు కాస్తా ఆవిరైపోతున్నాయి. భారీ ఎత్తునే నష్టాలను మూటగట్టుకోవాల్సి వస్తున్నది. దాంతో స్టాక్ మార్కెట్ల వల్ల అటు బయటి కంపెనీల్లో పెట్టుబడులు, ఇటు సొంతంగా షేర్లు దిగజారిపోతుండటం.. ఎల్ఐసీ పాలసీదారులనూ కలవరపెడుతున్నదిప్పుడు.

# అమెరికాతో అంటకాగొద్దు

**కేంద్ర ప్రభుత్వ వైఖరి దేశానికి నష్టమే**
**ట్రంప్ ఒత్తిళ్లకు మోదీ తలొగ్గడం దురదృష్టకరం**
**అగ్రరాజ్యం స్వార్థ ప్రయోజనాలను గుర్తించాలి**
**ప్రముఖ రాజకీయ-ఆర్థిక విశ్లేషకులు డీ పాపారావు**



ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఇప్పుడు అమెరికా భయం పట్టుకుంది. ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలకు దిగుతుండటమే ఇందుకు కారణం. ఇరుగుపొరుగు దేశాలకు ఇప్పటికే సుంకాల సెగను తగిలించిన ట్రంప్.. వచ్చే నెల నుంచి భారత్‌కూ అది తప్పదని ప్రకటించేశారు. ఇక మన పొరుగు దేశం చైనాతో అమెరికా ఎప్పుడూ కాలు దువ్వుతూనే ఉంటుంది. ఇందుకు అనేక సమీకరణాలున్నాయి. ఈ విషయంలో ట్రంప్ రెండాకులు ఎక్కువే చదువుకున్నారు. అందుకే తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడైనా లేక మలిసారి అధ్యక్షుడిగా ఎన్నికై వచ్చినా చైనాపై గుడ్లురిమే చూస్తున్నారు. కానీ ఇక్కడ నొక్కిమరీ చెప్పుకోవాల్సిందేమిటంటే.. అమెరికా, ముఖ్యంగా ట్రంప్ నాకు ప్రాణమిత్రుడంటూ ప్రధాని నరేంద్ర మోదీ తిరుగుతున్నా.. భారత్‌పై సుంకాల సమరానికి తెర లేవడమే. ఇదే అంశంపై ప్రముఖ రాజకీయ-ఆర్థిక విశ్లేషకులు డీ పాపారావు 'నమస్తే తెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

**ఇదీ సంగతి..**

అన్ని దేశాలను చూసినట్టుగానే ట్రంప్ భారత్‌నూ చూస్తున్నారు. కానీ ఇది అర్థం కాని మన పాలకులు ట్రంప్ సేవలో తరించిపోతున్నారు. ఆయన అడుగులకు మడుగులొత్తుతూ వంగివంగి దండాలు పెట్టడమే కాదు.. సాష్టాంగపడిపోతుండటం నిజంగా దురదృష్టకరం. అమెరికా-భారత్ రాజకీయాల్లో భావసారుప్యత కలిగిన రిపబ్లికన్ పార్టీ, బీజేపీలకు పెద్దలుగా ఉన్న ట్రంప్, మోదీలు.. అంతర్జాతీయ వేదికలపై చెట్టాపట్టాలేసుకుని తిరిగినా భారత్‌ను ఓ అవసరంగా అగ్రరాజ్యం చూస్తున్నదే తప్ప మరొకటి కాదు. ప్రధానంగా అన్నింటా తమ ఆధిపత్యానికి అడ్డుగా వస్తున్న చైనాను దెబ్బతీయాలంటే ప్రత్యామ్నాయం భారతేనని అమెరికాకు బాగా తెలుసు. అయితే చైనాతో మనకున్న (బీజేపీ భావజాలం) విభేదాల దృష్ట్యా అమెరికాను గుడ్డిగా అనుసరిస్తుండటమే కేంద్ర ప్రభుత్వం చేస్తున్న తప్పు అని చెప్పక తప్పదు. చైనాపై అమెరికాకున్న కసి తీరితే.. అప్పుడు భారతే టార్గెట్ అన్నది మరువద్దు. నిజానికి ట్రంప్ తమ దేశ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారుగానీ భారత్‌కు ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా చేస్తున్న మేలేమీ లేదు. మొదట్నుంచీ ట్రంప్ వైఖరి 'మీ ఇంటికొస్తే ఏం ఇస్తారు.. మా ఇంటికొస్తే ఏం తెస్తారు' అన్నట్టుగానే ఉంటున్నది. తాను చెప్పదల్చుకున్నది ట్రంప్ సూటిగా చెప్తున్నా.. చైనాపై అమెరికా సుంకాలు పెంచితే ఏర్పడే వాణిజ్య యుద్ధం మనకు కలిసొస్తుందేమోనన్న భ్రమలో భారత్ ఉండటం చాలా విచారకరమే. ట్రంప్ టారిఫ్‌లతో భారతీయ ఫార్మా రంగానికి ఎదురుదెబ్బే. ఇక్కడి నుంచి ఎగుమతి అవుతున్న జనరిక్ ఔషధాలతో అమెరికన్ల వైద్య ఖర్చులు గణనీయంగా తగ్గిపోతున్నాయి. అయినప్పటికీ మా దేశంలోకి వచ్చే ఫార్మా దిగుమతులపై సుంకాలు పెంచుతామని ట్రంప్ చెప్పడం.. దానికి బెంబేలెత్తిపోయి అమెరికా నుంచి దిగుమతి అవుతున్న వస్తూత్పత్తులపై సుంకాలను తగ్గించడం, మరికొన్నింటినీ పరిశీలిస్తుండటం మోదీ సర్కారు అపరిపక్వతకు నిదర్శనం. పైగా ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి అవసరం లేకున్నా, నష్టమని తెలిసినా.. అమెరికా నుంచి రక్షణ, చమురు దిగుమతుల్ని చేసుకోవాలనుకోవడం భారత ఆర్థిక వ్యవస్థకే ముప్పు. రష్యా, అరబ్ దేశాలతో పోల్చితే అమెరికాలోని శిలాజ ఇంధనం ఖరీదెక్కువ. అయితే 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు పెంచుకోవాలని అమెరికా-భారత్ భావిస్తున్న నేపథ్యంలో మనపై ఈ భారం తప్పేట్టు లేదు. మన దగ్గర్నుంచి ఏం కొంటామన్నది చెప్పని ట్రంప్ సర్కారు.. మా దగ్గర్నుంచి మాత్రం ఇంత కొనాలని భారత్‌ను ఆదేశిస్తుండటం అమెరికా ఆధిపత్య ధోరణికి నిలువుటద్దమే.

**అన్నింటా వైఫల్యం**

వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) అమలు, పాత పెద్ద నోట్ల రద్దు నిర్ణయం, కరోనాను ఎదుర్కోవడం, ద్రవ్యోల్బణం అదుపు, నిరుద్యోగం ఇలా చెప్పుకుంటూపోతే గడిచిన దాదాపు పదకొండేండ్లలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అన్నింటా విఫలమైందనే చెప్పవచ్చు. చివరకు 'మేక్ ఇన్ ఇండియా' అంటూ తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రకటించిన పీఎల్ఐ స్కీమ్ కూడా దాదాపు ఉత్తదే అని తేలిపోయింది. ఇప్పుడు ట్రంప్ టారిఫ్‌లను పెంచితే భారత్‌లో తయారై అమెరికాకు ఎగుమతి అవుతున్నవన్నీ ఒక్కసారిగా పిరమైపోతాయి. ముఖ్యంగా దేశంలో తయారవుతున్న స్మార్ట్‌ఫోన్లకు అమెరికాలో ధరలు పెరిగి గిరాకీ తగ్గిపోతుంది. ఇదే జరిగితే ఇక్కడున్న యాపిల్ (ఐఫోన్) తదితర సంస్థలన్నీ వెనక్కిపోవడం ఖాయమే. అల్యూమినియం, ఉక్కు మరికొన్నింటిపైనా సుంకాల భారం తప్పడం లేదు. కాబట్టి స్పష్టంగా చెప్పాలంటే ట్రంప్ టారిఫ్‌లతో భారత్‌కే ఎక్కువ నష్టం. అమెరికా నిర్ణయాలకు చైనా గట్టిగా స్పందిస్తుండటంతో దానికొచ్చే నష్టమేమీ లేదు. ఎటొచ్చి అటు అమెరికాకు, ఇటు చైనాకు దగ్గర కాలేక రెంటికీ చెడ్డ రేవడిలా మిగిలేది భారతే. ఈ ట్రేడ్ వార్‌తో చైనా నుంచి పరిశ్రమలు భారత్‌కు వచ్చినా.. అవే సుంకాలు ఇక్కడా ఉన్నందున కార్పొరేట్లు ఆఖరుకు అమెరికాకే వెళ్లిపోయే వీలున్నది. అయితే వాణిజ్యం విషయంలో కలిసి నడుద్దామంటూ ముందుకొచ్చిన చైనాతో భారత్ జట్టు కడితే లాభదాయకమనే చెప్పవచ్చు. సుంకాల సెగను తప్పించేందుకు ఆగమేఘాలపై అమెరికాకు వెళ్లిన మన వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌తో ఒనగూరిందేమీ లేదు మరి. మొత్తానికి ట్రంప్ దృతరాష్ట్ర కౌగిలి నుంచి మోదీ బయటపడితేనే భారత్‌కు భవిష్యత్తు. దేశ ప్రయోజనాలను ఫణంగా పట్టైనా, పార్టీ ప్రయోజనాలను చూసుకుంటే మాత్రం అంతకన్నా ఘోర తప్పిదం మరొకటి ఉండదు.

**జీటీఆర్ఐదీ ఇదే మాట..**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులకు మోదీ సర్కారు అనవసరంగా భయపడిపోతున్నదని అంతర్జాతీయ ఆర్థిక విశ్లేషణ సంస్థ గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనీషియేటివ్ (జీటీఆర్ఐ) అభిప్రాయపడుతున్నది. ట్రంప్ టారిఫ్‌లకు బెంబేలెత్తిపోయి చర్చలు జరుపాల్సిన పనిలేదని జీటీఆర్ఐ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాత్సవ అంటున్నారు. చైనా, కెనడా, యూరోపియన్ యూనియన్ దేశాలు స్పందిస్తున్నట్టుగానే ట్రంప్ సుంకాల విషయంలో భారత్ వైఖరి ఉండాలని సూచించారు. అమెరికా మోటర్‌సైకిళ్లు తదితరాలపై సుంకాలను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో జీటీఆర్ఐ వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి. అమెరికా ప్రయోజనాలు ఎక్కువగా ఉండేలా ట్రంప్ చేస్తున్న ఒత్తిళ్లకు భారత ప్రభుత్వం తలొగ్గితే నష్టమేనంటున్న ఆయన.. తప్పుడు గణాంకాలు, సమాచారంతో ట్రంప్ సర్కారు లేనిపోని విమర్శలకు దిగుతున్నదని మండిపడ్డారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం అమెరికా డిమాండ్లను ప్రాధాన్యతాంశంగా పరిగణిస్తుండటం ఇప్పుడు పెద్ద ఎత్తున విమర్శలకు తావిస్తున్నది.

# ఇండస్ఇండ్ లెక్కల్లో 2,100 కోట్లు తేడా




**డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో బయటపడ్డ వైనం**
**ఒక్కరోజే 27 శాతానికిపైగా పడిపోయిన బ్యాంక్ షేర్ విలువ**

దేశంలోని టాప్-5 ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో ఒకటైన ఇండస్ఇండ్ బ్యాంక్ లెక్కల్లో ఏకంగా రూ.2,100 కోట్ల తేడా బయటపడింది. గత ఏడాది డిసెంబర్ నాటికున్న బ్యాంక్ నికర విలువలో ఇది దాదాపు 2.35 శాతానికి సమానం కావడం గమనార్హం. కాగా, డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో ఈ వ్యత్యాసాన్ని బ్యాంక్ గుర్తించింది. నిరుడు సెప్టెంబర్, అక్టోబర్ అకౌంటింగ్‌లో తప్పుల్ని కనుగొన్నామని, గత వారమే ఈ విషయాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)కు ప్రాథమికంగా తెలియపర్చామని బ్యాంక్ సీఈవో, ఎండీ సుమంత్ కత్‌పాలియా తాజాగా తెలిపారు. అయితే బ్యాంక్ లాభాలు, మూలధనం దృష్ట్యా సదరు రూ.2,100 కోట్లను సర్దుబాటు చేసుకునే సామర్థ్యం తమకున్నదని చెప్పినా.. స్టాక్ మార్కెట్లలో మదుపరుల భయాలను అడ్డుకోలేకపోయారు. మంగళవారం ట్రేడింగ్‌లో అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)ల్లో 27 శాతానికిపైగా ఇండస్ఇండ్ బ్యాంక్ షేర్ విలువ దిగజారింది. బీఎస్ఈలో 27.17 శాతం కోల్పోయి రూ.655.95 వద్ద ముగియగా, ఒకానొక దశలో 52 వారాల కనిష్ఠాన్ని తాకుతూ రూ.649కి పతనమైంది. ఎన్ఎస్ఈలోనూ 27.06 శాతం నష్టపోయి రూ.656.80 వద్ద నిలిచింది. నిజానికి సోమవారమే ఈ సమాచారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలియపర్చగా.. లెక్కల్లో అసలు తేడా ఎంతన్నది వచ్చే నెల్లోగానీ తెలియకుండా ఉన్నది. ఓ బయటి ఏజెన్సీతో బ్యాంక్ విచారణ జరిపిస్తున్నది. ఆ నివేదిక వస్తేగానీ అకౌంటింగ్‌లో కచ్చితమైన వ్యత్యాసం వెలుగుచూడదు.

**అసలేం జరిగింది..**

గడిచిన ఫారెక్స్ లావాదేవీలకు సంబంధించి హెడ్జింగ్ ఖర్చుల్ని బ్యాంక్ తక్కువగా అంచనా వేసినట్టు ఓ అంతర్గత సమీక్షలో తేలింది. దీనివల్ల రూ.2,100 కోట్ల వరకు లెక్కల్లో వ్యత్యాసం వచ్చింది. దీన్ని చక్కదిద్దేంత మూలధనం ఉందని చెప్పినా ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున అమ్మకాలకు తెగబడ్డారు. బ్యాంకులో పాలనాపరమైన లోపాలున్నాయన్న ఆందోళనలు మదుపరుల్లో నెలకొన్నాయి. గత వారం బ్యాంక్ సీఈవో, ఎండీ కత్‌పాలియా పదవీకాలాన్ని మూడేండ్లకు పెంచుతూ ఇండస్ఇండ్ బ్యాంక్ బోర్డు ప్రతిపాదించినా, ఆర్బీఐ మాత్రం ఏడాదికే అనుమతిచ్చింది. దీంతో సోమవారం బ్యాంక్ షేర్ 4 శాతం వరకు నష్టపోయింది. ఈ క్రమంలో మంగళవారం ఏడాది కనిష్ఠానికి క్షీణించింది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com